# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక 09, | పేజీలు -12 | శుక్రవారం - 07 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



2లో

## నేటి తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా

- ఈ నెల 12కు తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది
- కేబినెట్ ఆమోదం తర్వాత అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లు
- ఇద్దరికి మించి సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని ప్రస్తుతం అమ ల్లో ఉన్న నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం
- తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించాలి

# జూబ్లీహిల్స్‌లో ప్రజా పాలన
# విజయోత్సవాల ఊపు!

## అభివృద్ధే ఆయుధం, జనబలమే నినాదం

- ★ లక్ష మందికి పైగా లబ్ధిదారులు: సంక్షేమమే ప్రధాన బలం
- ★ ఉచిత బస్సు ప్రయాణంతో రూ.120 కోట్లు ఆదా
- ★ సన్న బియ్యం.. కొత్త కార్డుల పంపిణీ
- ★ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై భారీ ఖర్చు




జూబ్లీహిల్స్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో అధికార ప్రజా ప్రభుత్వం అభివృద్ధి ఎజెండాను బలంగా ముందుకు తెచ్చింది. తమ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు లక్ష మందిని దాటడంతో, ఈ ఉప ఎన్నికను 'ప్రజా పాలన విజయోత్సవం'గా మార్చాలని అధికార పార్టీ ప్రణాళిక సిద్ధం చేసింది. నియోజకవర్గంలో మొత్తం 3.98 లక్షల మంది ఓటర్లు ఉండగా, అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమకు అత్యంత నమ్మకమైన ఓటు బ్యాంకుగా మారతాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

లక్ష మందికి పైగా లబ్ధిదారులు: సంక్షేమమే ప్రధాన బలం మిగతా.. 2లో

## ఇలా వైరల్ అవుతాననుకోలేదు

రాహుల్ గాంధీ ప్రెస్‌మీట్‌పై బ్రెజిల్ మోడల్


2లో

"అది నా పాత ఫొటో. 18-20 ఏళ్ల వయసులో తీసుకున్నది

హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లు

## ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు
# చీకటి ఒప్పందం ఉంది

- కేటీఆర్ అరెస్ట్‌ను రాహుల్ గాంధీ ఒప్పుకోట్లేదు
- చాలా సార్లు రేవంత్ రెడ్డి డిపాజిట్లు కోల్పోయాడు
- మా ర్యాలీ ని పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- కేంద్రం దృష్టికి ఎలెక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం
- మజ్లిస్ పార్టీ ఆఫీస్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక జరిగింది
- ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి మర్చిపోయిండు




హైదరాబాద్: ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చీకటి ఒప్పందం ఉంది..అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ..కేటీఆర్ అరెస్ట్‌ను రాహుల్ గాంధీ ఒప్పుకోట్లేదు. చాలా సార్లు రేవంత్ రెడ్డి డిపాజిట్లు కోల్పోయాడు. మా ర్యాలీ ని పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మిగతా.. 2లో

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై ఇమ్రాన్ ఖాన్ తీవ్ర విమర్శలు

మునీర్‌ను అత్యంత క్రూరమైన నియంత, మానసిక రోగిగా అభివర్ణన


2లో

అధికార దాహంతో మునీర్ ఎంతకైనా తెగిస్తారని ఆరోపణ

షెహబాజ్ షరీఫ్ కీలుబొమ్మ ప్రభుత్వంతో చర్చలు జరపబోమని వెల్లడి

## భారత్-పాక్ శాంతి నావల్లే.. 8 విమానాల కూల్చివేత..
# ట్రంప్ నోట మళ్లీ అదే పాట


2లో

భారత్-పాకిస్థాన్ మధ్య శాంతి నెలకొల్పింది తానేనని ట్రంప్ వ్యాఖ్య

వాణిజ్య ఒప్పందాలు రద్దు చేస్తానని బెదిరించడంతోనే ఇది సాధ్యమైందన్న ట్రంప్

కూల్చేసిన ఫైటర్ జెట్ల సంఖ్యను 7 నుంచి 8కి పెంచిన అమెరికా అధ్యక్షుడు

## ప్రజా దర్బార్.. క్యూలైన్లలో
# భారీ స్థాయిలో ప్రజలు..

## నారా లోకేష్ వార్నింగ్.. ఎవరికి?

ప్రజలతో కనెక్ట్ అవ్వని నాయకులు తమ ఎమ్మెల్యే, మంత్రి పదవులను కోల్పోయే ప్రమాదం ఉంది

ప్రతి నియోజకవర్గంలో వారానికొకసారి ప్రజా దర్బార్లు నిర్వహించాలి

ప్రతి ఒక్కరి పురోగతిని తాను స్వయంగా పర్యవేక్షిస్తా




అమరావతి: రాజకీయ నేతలు చాలామటుకు జనాల్లో తిరిగేందుకు పెద్దగా సమయం కేటాయించరు. అయితే మంత్రి నారా లోకేష్ దీనికి మినహాయింపుగా కనిపిస్తారు. ప్రజల పట్ల నారా లోకేష్ వినయం ప్రదర్శిస్తారు. మిగతా.. 2లో


2లో

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక

# గుగూల్ క్రెడిట్ ను
# చంద్రబాబు చోరీ చేసారు

## మీరు ఎవరిని డిసైడ్ చేస్తే వారే ఇక.. జగన్ కీలక నిర్ణయం..!!

- ➤ ఫీజు బకాయిలు.. మెడికల్ కాలేజీల విషయంలో పోరాటానికి సిద్ధం కావాలి
- ➤ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం దిశగా వ్యూహాలు అమలు
- ➤ అనుబంధ సంఘాల నేతలకు కీలక బాధ్యతలు



అమరావతి: మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం దిశగా వ్యూహాలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగా అనుబంధ సంఘాల నేతలకు కీలక బాధ్యతలను అప్పగిస్తున్నారు. ఇక నుంచి తాను కార్యకర్తలతో మమేకవ్వాలని జగన్ నిర్ణయించారు. ఇందు కోసం త్వరలోనే సమావేశాలు ఉంటాయని వెల్లడించారు. అదే సమయంలో చంద్రబాబు పాలన పైన జగన్ ధ్వజమెత్తారు. ఫీజు బకాయిలు.. మెడికల్ కాలేజీల విషయంలో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గుగూల్ క్రెడిట్ ను చంద్రబాబు చోరీ చేసారని జగన్ ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులతో జగన్ సమావేశం అయ్యారు. ఈ భేటీలో కీలక దిశా నిర్దేశం చేసారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ వాయిస్ గా మారి నిర్మాణాత్మక పాత్ర పోషించాలని సూచించారు. మీరు ఎవరిని డిసైడ్ చేస్తే వారే మిగతా.. 2లో

## గ్రామ సచివాలయాల పేరు మార్పు
# విజన్ యూనిట్స్‌గా పిలుస్తాం

- సమర్థంగా ప్రజలకు సేవలు అందించే కేంద్రాలుగా వాటిని రూపొందిస్తాం
- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలి
- దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం



అమరావతి: గ్రామా సచివాలయాల పేరు మారుస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక నుంచి వాటిని విజన్ యూనిట్స్‌గా పిలుస్తాం అని సీఎం తెలిపారు. సమర్థంగా ప్రజలకు సేవలు అందించే కేంద్రాలుగా వాటిని రూపొందిస్తాం..అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆయన అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మిగతా.. 2లో


2లో

## ధైర్యముంటే.. అరెస్టు చేయండి

ఫార్ములా-ఈ కేసు ఛార్జిషీట్‌లో విషయం లేదు

- అందుకే గవర్నర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతిచ్చినా కాంగ్రెస్ పక్కన పెట్టింది
- హైదరాబాద్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలి
- ముఖ్యమంత్రికి కేటీఆర్ సవాల్

# ఒక తరం భవితను నాశనం చేశారు

## బిహార్‌లోని అన్నివైపుల నుంచి ఒకే ఒక మాట వినిపిస్తున్నది

- ‘బిహార్‌లో 15 ఏళ్ల ఆటవిక పాలనలో.. ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు?..
- జీరో. కోసి నదిపై ఎన్ని వంతెనలు నిర్మించారు?..
- జీరో. ఎన్ని పర్యాటక సర్క్యూట్‌లు అభివృద్ధి చేశారు?..
- జీరో. యువతకు ఎన్ని క్రీడా సముదాయాలు నిర్మించారు?..
- జీరో. ఎన్ని వైద్య కళాశాలలు వచ్చాయి?..
- జీరో.. ఐఐటీ, ఐఐఎం కూడా జీరో’.. ఒక తరం భవిష్యత్తును ఆర్జేడీ నేతలు బుగ్గిపాలు చేశారు



పట్నా: ‘బిహార్‌లో 15 ఏళ్ల ఆటవిక పాలనలో.. ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు?.. జీరో. కోసి నదిపై ఎన్ని వంతెనలు నిర్మించారు?.. జీరో. ఎన్ని పర్యాటక సర్క్యూట్‌లు అభివృద్ధి చేశారు?.. జీరో. యువతకు ఎన్ని క్రీడా సముదాయాలు నిర్మించారు?.. జీరో. ఎన్ని వైద్య కళాశాలలు వచ్చాయి?.. మిగతా.. 2లో

# ప్రజా దర్బార్.. క్యూలైన్లలో భారీ స్థాయిలో ప్రజలు.. నారా లోకేష్ వార్నింగ్.. ఎవరికి?

మొదటి పేజి తరువాయి

ఇటీవల, లోకేష్ మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. అక్కడ భారీ సంఖ్యలో జనం తమ ఫిర్యాదులతో వచ్చారు. క్యూలైన్లలో చాలా కాలం పాటు వేచి వుండి మరీ ఆయనను కలిశారు. అందరినీ కలిసేందుకు దాదాపు నాలుగు గంటలు పట్టింది. పెద్ద సంఖ్యలో జనం ఉన్నారని గొప్పలు చెప్పుకునే చాలా మంది రాజకీయ నాయకుల మాదిరిగా కాకుండా, లోకేష్ వేరే విధానాన్ని ఎంచుకున్నారు. ప్రజా సమస్యలు ఇలా ఎందుకు పేరుకుపోయాయని ఆయన ప్రశ్నించారు. ఫిర్యాదుల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించనందుకు స్థానిక నాయకులను నారా లోకేష్ మందలించారు. జనసమూహం పరిమాణంపై కాదు, ప్రజల చేతుల్లో ఉన్న ఫిర్యాదు పత్రాలపై దృష్టి పెట్టారు. ఆయన మాటలు పౌరులను తన కోసం వేచి ఉన్న అనుచరులుగా కాకుండా పరిష్కారాల కోసం వేచి ఉన్న వ్యక్తులుగా చూసే స్థిరపడిన మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయి. “మీరు ఫిర్యాదుల కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తే, ఈ రోజు చాలా మంది వచ్చేవారు కాదు” అని లోకేష్ తన బృందానికి చెప్పినట్లు తెలుస్తోంది. ప్రజలతో కనెక్ట్ అవ్వని నాయకులు తమ ఎమ్మెల్యే, మంత్రి పదవులను కోల్పోయే ప్రమాదం ఉందని కూడా ఆయన హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో వారానికొకసారి ప్రజా దర్బార్లు నిర్వహించాలని నారా లోకేష్ అన్ని టీడీపీ నాయకులను ఆదేశించారు. ప్రతి ఒక్కరి పురోగతిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని చెప్పారు.

# ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చీకటి ఒప్పందం ఉంది

మొదటి పేజి తరువాయి

కేంద్రం దృష్టికి ఎలెక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక గాంధీ భవన్‌లో జరగలేదు. మజ్లీస్ పార్టీ ఆఫీస్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక జరిగింది. ముస్లింల మీద ప్రేమ ఉంటే, అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకు ఇవ్వలేదు. ఏ పదవి లేకుండా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇచ్చారు. ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి మర్చిపోయిండు. రేవంత్ రెడ్డి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రేవంత్ రెడ్డి అన్ని పార్టీలు తిరిగిండు. మజ్లీస్ పార్టీ ఒకటే మిగిలింది. భవిష్యత్తులో %దీతీం%తో కలిసి పనిచేసే ప్రసక్తే లేదు..అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ బీసీలకు ఇచ్చింది 32 శాతమే 10 శాతం ముస్లింలకు ఇచ్చారు. 56 శాతం బీసీలు ఉంటే 32శాతం ఎందుకు ఇస్తున్నారు. అసదుద్దీన్ ఓవైసీ నేను స్పెషల్ ఫ్లైట్ దేశం మొత్తం తిరుగుతాం అన్నడు. కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ లో ఉన్నాడు. రేవంత్ రెడ్డి పరిస్థితి కూడా అంతే. ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ మూడు పార్టీలు కుటుంబ పార్టీలు. మజ్లీస్ మెప్పుకోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడు. ఉప ఎన్నికల్లో ఎవరి మధ్య పోటీ అనేది ప్రజలు నిర్ణయిస్తారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కారణం. కాంగ్రెస్ యాంటీ హిందువు పార్టీ. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ఎవరు కోరుకోలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలవలేదు. ఉప ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుంది..అని కిషన్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు.

# గుగూల్ క్రెడిట్ ను చంద్రబాబు చోరీ చేసారు

మొదటి పేజి తరువాయి

మీరు ఎవరిని డిసైడ్ చేస్తే వారే అధికారంలోకి వస్తారని వ్యాఖ్యానించారు. గుగూల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేసారని ఆరోపించారు. మెడికల్ కాలేజీల విషయంలో చెడు చేస్తున్నారని విమర్శించారు. మనకు ఇతర రాష్ట్రాల్లోనే పోటీ కాదని.. పోటీ ప్రపంచతోనే అని చెప్పుకొచ్చారు. అత్యుత్తమ యూనివర్సిటీ కి చెందిన కోర్సులు అందుబాటులోకి తెచ్చామన్నారు. డిగ్రీల్లో కొత్త కోర్సులు తీసుకొని వచ్చామని చెప్పారు. చంద్రబాబు పాలనలో ఫీజు రీయంబర్స్ మెంట్ రూ 4,200 కోట్లు పెండింగ్ లో ఉందని వివరించారు. వసతి దీవెన కింద రూ 2,200 కోట్లు పెండింగ్ ఉందని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలను ఇవ్వగలిగామని జగన్ చెప్పారు. వార్డు, గ్రామ సచివాలయాల్లో 1.2 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 52 వేల మందిని ఆర్టీసీ లో రెగ్యులరైజ్ చేసామని... ఆరోగ్య రంగంలో భారీగా ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. కాగా, ఇప్పుడు ఉద్యోగాల్లో కోత విధిస్తున్నారని విమర్శించారు. ఇక.. గుగూల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేసారని జగన్ విమర్శించారు. సింగపూర్ నుంచి కేబుల్ తీసుకు వచ్చేలా అంకురార్పణ చేసింది వైసీపీ ప్రభుత్వంలో అని చెప్పారు. అదానీ - గుగూల్ తో 2022 లో నోయిడా డేటా సెంటర్ అగ్రిమెంట్ ఉందని గుర్తు చేసారు. వైసీపీ హయాంలోనే అన్ని ఏర్పాట్లు జరిగాయని.. ఈ కారణంగానే గుగూల్ వస్తుందన్నారు. మూల పేట నుంచి కట్టుకుంటూ వెళ్లామని వివరించారు. భోగాపురం విమానాశ్రయానికి అన్ని అనుమతులు తీసుకొచ్చి శరవేగంగా నిర్మాణాలు చేసామని చెప్పారు. మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణ సరి కాదన్నారు. ప్రయివేటీకరణకు వ్యతిరేక గా ర్యాలీలు 11వ తేదీ నుంచి 12వ తేదీకి మార్పు జరిగిందని వెల్లడించారు. డిసెంబర్ లో ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆందోళనలు ఉంటాయని జగన్ స్పష్టం చేసారు.

# గ్రామ సచివాలయాల పేరు మార్పు విజన్ యూనిట్స్‌గా పిలుస్తాం

మొదటి పేజి తరువాయి



ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు... వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరైన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డేటా ఆధారిత పాలనపై సదస్సును ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం.. ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిందే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందాం. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగాం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది..అని సీఎం మాట్లాడారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నాం. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరులను వినియోగించగలుగుతున్నాం. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాం. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచిస్తున్నాం. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించాం. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలి. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకోవటంతో పాటు వేగంగా సేవలు అందించేందుకు వెసులుబాటు కల్పిస్తున్నాం. డేటా ద్వారా రియల్ టైమ్ అనలిటిక్స్ కూడా చేసి తద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ప్రిడిక్టివ్ అనలిటిక్స్ కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోంది. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నాం. నిధుల వ్యయం సమర్థంగా జరగాలి..అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికత అందరికీ అందుబాటులోకి ఉన్నాయి. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న, గతంలో ఒక్క చదువుకోవటానికి కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేది. ఈ పరిస్థితి అంతా మారిపోయింది. కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్థంగా వినియోగించాలి. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలి. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో వల్ల చాలా ప్రాణాలు పోయాయి. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట ప్రమాదం జరిగింది. ఇక సంఘటన జరిగాక తర్వాత ఆయా శాఖలు ఇప్పుడు దిద్దుకోవడం కాదు. ఓ.ఎస్.పీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేకపోతున్నాం. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. గత పాలకుల హయాంలో వ్యవస్థ లో తీవ్రమైన అవకతవకలు జరిగాయి. వాట్సప్ గవర్నెన్స్ సరిచేసేటట్టు మళ్లీ మనమే క్లైమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలి. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలి..అని సీఎం చంద్రబాబు సూచించారు.

## జూబ్లీహిల్స్‌లో ప్రజా పాలన
# విజయోత్సవాల ఊపు!

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి నినాదంతో ప్రజా ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముందంజలో ఉంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 3.98 లక్షల మంది ఓటర్లున్నారు. నియోజకవర్గంలోని దాదాపు లక్ష కుటుంబాలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందుతున్నారు. ఆరు గ్యారంటీలతో పాటు సన్న బియ్యం పథకాలు, ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ ఇక్కడ అధికార పార్టీకి నమ్మకమైన ఓటు బ్యాంకుగా మారాయి. నియోజకవర్గంలో 200 యూనిట్లలోపు ఉచిత గృహ విద్యుత్‌తో 25,925 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. రూ.500లకు గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల్లో 19,658 కుటుంబాలు ఉన్నాయి. ప్రజా ప్రభుత్వం అమలు చేసిన అత్యంత విజయవంతమైన పథకాల్లో ఒకటైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి పథకం) జూబ్లీహిల్స్‌లో గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నట్లు తెలుస్తోంది. 2023 డిసెంబర్ 9 నుంచి ఇప్పటివరకు హైదరాబాద్‌లో కోటి మందికిపైగా మహిళలు జీరో టికెట్‌పై ప్రయాణించారు. దీని ద్వారా దాదాపు రూ.2,410 కోట్లు ఆదా అయినట్లు అంచనా. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా దాదాపు రూ.120 కోట్లు ఆదా చేసుకున్నారు. ఈ ఆర్థిక ఉపశమనం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మహిళా ఓటర్ల మద్దతు కూడగట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని అధికార కాంగ్రెస్ భావిస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అర్హులైన పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేసింది. మొత్తం 14,197 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 8,123 మంది పేర్లను నమోదు చేసింది. అంతేకాకుండా.. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధిదారులను ఆకర్షించింది. జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా ప్రతి రోజు ఉదయం రూ.5 కే బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ విజయవంతంగా అమలవుతోంది. సిటీలో ప్రతి రోజు 25 వేల మంది పేదలు, బస్తీ వాసులు, రోజువారీ కూలీలు మరియు చిన్న ఉద్యోగులు ఈ పథకంతో డబ్బు ఆదా చేసుకుంటున్నారు. ప్రజా ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.5.51 కోట్లతో చేపట్టిన రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి పనులు నిర్మాణంలో ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలకు క్రమం తప్పకుండా నల్లా నీటిని సరఫరా చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. నల్లా నీటి సరఫరాతో పాటు సీవరేజీ అభివృద్ధి పనులకు రూ.6.43 కోట్లతో ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్, కేబీఆర్ ఎంట్రన్స్ జంక్షన్, రోడ్ నెంబర్ 45 జంక్షన్, ఫిల్మ్ నగర్, మహారాజా అగ్రసేన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్లలో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించడానికి రూ.826 కోట్ల ఖర్చుతో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది.కొత్తగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, 11 కేవీ ఫీడర్‌లు మరియు 13 కిలోమీటర్ల మేరకు ఎల్టీ లైన్ ఆధునీకరణ పనులకు రూ.11 కోట్లు ఖర్చు చేస్తున్నారు. భవిష్యత్తు కోసం ఈ నియోజకవర్గంలో రూ.162 కోట్లతో అండర్ గ్రౌండ్ విద్యుత్తు లైన్ వేయాలని జీహెచ్ఎంసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మొత్తం మీద, ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు, భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమకు విజయాన్ని ఖాయం చేస్తుందని అధికార పార్టీ నమ్మకంతో ఉంది.

# ధైర్యముంటే.. అరెస్టు చేయండి

హైదరాబాద్ - న్యూస్‌టుడే, ఫిలింనగర్: ఫార్ములా-ఈ కేసులో గవర్నర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇచ్చినా, ఛార్జిషీట్‌లో విషయం లేకపోవడం వల్లే దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టేసిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తనపై చేసిన ఆరోపణల విషయంలో.. దమ్ముంటే ఈ ప్రభుత్వం అరెస్ట్ చేయాలని సవాల్ విసిరారు. తాను లై డిటెక్టర్ టెస్టుకు కూడా సిద్ధమేనని.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. ఇద్దరిపైనా ఏసీబీ కేసులు ఉన్నాయని.. లై డిటెక్టర్‌తో ఎవరు నిజాయతీపరుడో తేలిపోతుందన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ ప్రగతి నివేదికను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “హైదరాబాద్ అభివృద్ధికి గత పదేళ్ల పాలనలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఏం చేసిందో, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పేందుకు సీఎం బహిరంగ చర్చకు రావాలి. కమాండ్ కంట్రోల్ కేంద్రమా.. గాంధీ భవనా.. అసెంబ్లీనా... ఎక్కడైనా చర్చకు మేము సిద్ధమే. జూబ్లీహిల్స్‌లో ఓడిపోతామనే భయం, కోపంతో సీఎం ఏదేదో మాట్లాడుతున్నారు. రేవంత్‌రెడ్డికి ఆయన భాషలో అర్థమయ్యేటట్లు చెప్పే సత్తా మాకు ఉంది. ఆయన మమ్మల్ని తిట్టినా.. మేం మాత్రం గౌరవంగానే మాట్లాడుతాం.

రెండేళ్లలో ఒక్క రోడ్డయినా నిర్మించారా?

హైదరాబాద్‌లో 42 ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించాం. మా హయాంలో ప్రారంభించిన వాటికే కాంగ్రెస్ రిబ్బన్ కట్ చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ రెండేళ్లలో ఒక్క రోడ్డు అయినా నిర్మించిందా? కనీసం రోడ్లపై గుంతలైనా పూడ్చిందా? హైదరాబాద్‌లో శానిటేషన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నది భారత రాష్ట్ర సమితి హయాంలోనే. కేసీఆర్ కూడా సీఎంగా ఒక ఏరియాను ఎంచుకుని అక్కడ శానిటేషన్ పనులు పర్యవేక్షించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు సాధించాం. పదేళ్లలో కేసీఆర్ హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మారిస్తే.. ఇప్పుడు దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మురికికూపంగా మార్చింది. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్క హైదరాబాద్‌లోనే లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించింది. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఒక్క ఇల్లు కట్టకపోగా.. వేల ఇళ్లను హైడ్రా పేరుతో కూలగొట్టింది. మేము రాష్ట్ర వ్యాప్తంగా 16వేల నర్సరీలను ఏర్పాటు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఒక్క నర్సరీ కూడా పెట్టకపోగా.. ఉన్న చెట్లను నరికేశారు. రూ.10వేల కోట్లకు కక్కుర్తిపడి హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని దెబ్బతీశారు. రేవంత్‌రెడ్డి, మోదీ మధ్య ఫెవికాల్ బంధం ఉంది. సీబీఐ, ఈడీ వంటి సంస్థలను రాహుల్ గాంధీ విమర్శిస్తే.. అవే సంస్థలను రేవంత్ నమ్ముతున్నారు. మైనార్టీలను అవమానించినందుకు రేవంత్‌రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి. లేదంటే కాంగ్రెస్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారు. ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలి’ అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో
# డేటా ఆధారిత పాలనపై సదస్సు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు హాజరయ్యారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని ఆయన అన్నారు. అందుకు అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలని వ్యాఖ్యానించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. అంతా కలిసికట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను సాంకేతిక వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగినట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని అన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరులను వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. నెలలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

# మైనార్టీలను మభ్యపెట్టే కుట్ర

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, మతపెద్దలు (పాస్టర్లు) బుధవారం సీఎం నివాసానికి వచ్చి, ప్రార్థనలు జరిపి రేవంత్‌రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్.. ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణేష్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం కోసం పనిచేస్తామని క్రైస్తవ మతపెద్దలు ప్రకటించారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్టు సంఘాల ప్రతినిధులు తెలిపారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలవుతున్నా ఇప్పటివరకు భాజపా ఎందుకు స్పందించలేదు.. ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. భాజపా, భారత రాష్ట్ర సమితిల మధ్య రాజకీయ ఒప్పందం కారణంగానే ఇలా చేస్తున్నారన్నారు. ‘దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని ఈడీ కార్యాలయానికి పిలిచి విచారణ చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను విచారణకు పిలవడం లేదు. భారత రాష్ట్ర సమితి భాజపాలో విలీనమయ్యే పరిస్థితి ఉంది. గతంలో కవితనే ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఈ రెండు పార్టీలు కలిసేందుకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రయోగశాలగా చూస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీని కేసీఆర్ భాజపాకు తాకట్టు పెట్టారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆత్మహత్య చేసుకొని భాజపాకు అవయవదానం చేసింది. కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ప్రజలు గుర్తించాలి. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క దళితుడే మంత్రిగా ఉండేవారు. మా మంత్రివర్గంలో నలుగురికి పదవులిచ్చాం. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చాం. జూబ్లీహిల్స్‌లో మోదీ, కేసీఆర్ ఒకవైపు.. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మరోవైపు నిలబడ్డారు” అని సీఎం పేర్కొన్నారు.

# బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

పాకిస్థాన్ : పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ పాక్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా అస్థిరమైన వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ ‘ఎక్స్’ వేదికగా ఈ ఆరోపణలు చేశారు. మునీర్ పాలనలో అణచివేత గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని దుయ్యబట్టారు. మే 9, నవంబర్ 26 మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని ఇమ్రాన్ ఖాన్ విమర్శించారు. పోలీసులు, భద్రతా సిబ్బంది తమ పార్టీ (పీటీఐ) కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు. “నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేం. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదు” అని ఆయన పేర్కొన్నారు. తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. “బానిసత్వంలో బతకడం కన్నా మరణమే మేలు. అసిమ్ మునీర్ నాపై, నా భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదు” అని ఆవేదన వ్యక్తం చేశారు. “ఆయన ఎన్ని చేసినా సరే, నేను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నాను” అని తేల్చి చెప్పారు.

షెహబాజ్‌తో చర్చలు లేవు

ప్రస్తుత ప్రభుత్వంతో సయోధ్యకు వెళ్లే ప్రసక్తే లేదని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని కీలుబొమ్మ ప్రభుత్వంతో గానీ, సైనిక నాయకత్వంతో గానీ తమ పార్టీ చర్చలు జరపదని అన్నారు. “సమాధానం చెప్పే ముందు అనుమతి తీసుకునే ప్రధాని ఉన్న కీలుబొమ్మ ప్రభుత్వంతో మాట్లాడటం వృథా” అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో చర్చలకు ప్రయత్నించిన ప్రతిసారీ అణచివేత మరింత పెరిగిందని, అందువల్ల చర్చలు అర్థరహితమని ఆయన పేర్కొన్నారు.

## భారత్-పాక్ శాంతి నావల్లే.. 8 విమానాల కూల్చివేత..
# ట్రంప్ నోట మళ్లీ అదే పాట

అమెరికా : భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, తనవల్లే ఇరు దేశాల మధ్య శాంతి నెలకొందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలను రద్దు చేస్తానని బెదిరించడంతోనే అణుశక్తి దేశాలైన భారత్, పాక్‌లు వెనక్కి తగ్గాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ ఘర్షణలో కూల్చేసిన ఫైటర్ జెట్ల సంఖ్య ఏడు కాదని, ఎనిమిది అని కొత్త లెక్క చెప్పారు. బుధవారం మయామిలో జరిగిన అమెరికా బిజినెస్ ఫోరంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్షుడయ్యాక ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది ఘర్షణలను ఆపేశానని, అందులో భారత్-పాక్ వివాదం కూడా ఒకటని ట్రంప్ చెప్పుకొచ్చారు. “నేను భారత్, పాకిస్థాన్‌లతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాను. అదే సమయంలో వారు యుద్ధానికి సిద్ధమవుతున్నారని ఓ పత్రికలో చదివాను. ఏడు విమానాలు కూల్చివేశారని, ఎనిమిదోది తీవ్రంగా దెబ్బతిందని తెలిసింది. అంటే దాదాపు 8 విమానాలు కూలిపోయాయి. ఇది యుద్ధమే అని గ్రహించాను. మీరు శాంతికి అంగీకరించకపోతే మీతో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోనని ఇరు దేశాలకు స్పష్టం చేశాను” అని ట్రంప్ వివరించారు. తమ దేశాల వివాదానికి, వాణిజ్యానికి సంబంధం లేదని తొలుత ఇరు దేశాలు వాదించాయని ట్రంప్ తెలిపారు. “మీవి అణ్వస్త్ర దేశాలు. ఒకరితో ఒకరు యుద్ధం చేసుకుంటే మీతో నేను వ్యాపారం చేయను అని కరాఖండిగా చెప్పాను. ఆ మరుసటి రోజే ఇరు దేశాలు శాంతికి అంగీకరించాయని నాకు ఫోన్ వచ్చింది. అప్పుడు నేను ‘థాంక్యూ, ఇప్పుడు వ్యాపారం చేద్దాం’ అన్నాను. ఇదంతా సుంకాల వల్లే సాధ్యమైంది” అని ట్రంప్ చెప్పగానే సభికులు హర్షధ్వానాలు చేశారు. అయితే, ట్రంప్ వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా ఎలాంటి మధ్యవర్తిత్వం వహించలేదని స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది పౌరులను చంపినందుకు ప్రతీకారంగా భారత్ ‘ఆపరేషన్ సిందూర్’ చేపట్టిందని గుర్తుచేసింది. మే 7న పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేశామని, నాలుగు రోజుల పాటు జరిగిన దాడుల తర్వాత పాకిస్థాన్ కమాండర్లే కాల్పుల విరమణ కోసం భారత అధికారులను వేడుకున్నారని తెలిపింది. మే 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని వెల్లడించింది. గతంలో కూడా ట్రంప్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. మే నెలలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ఆయన పదేపదే చెబుతున్నారు. నివేదికల ప్రకారం, ఇప్పటివరకు ట్రంప్ ఈ విషయాన్ని సుమారు 60 సార్లు ప్రస్తావించగా, ప్రతిసారీ భారత్ ఆయన వాదనను తోసిపుచ్చుతూ వస్తోంది.

# ఇలా వైరల్ అవుతాననుకోలేదు
## రాహుల్ గాంధీ ప్రెస్‌మీట్‌పై బ్రెజిల్ మోడల్

ఢిల్లీ: హరియాణాలో భారీఎత్తున ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బ్రెజిల్‌కు చెందిన ఓ మోడల్ ఫొటోను ప్రదర్శించడం చర్చనీయాంశమైంది. ఆ మోడల్ ఫొటోతో నకిలీ ఓట్లు సృష్టించారంటూ రాహుల్ ఆరోపించారు. దీంతో ఆమె ఫొటో నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఆ ఫొటోలో ఉన్న మోడల్ పేరు లారిసా నెరీ. ఈ వార్తలపై ఆమె తాజాగా స్పందించారు. అది తన పాత ఫొటో అని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రెస్‌మీట్ తర్వాత నుంచి ఆ మోడల్ ఎవరా అని నెటిజన్లు తెగ సెర్చ్ చేశారు. ఈ క్రమంలోనే లారిసా తన ఇన్‌స్టా పేజీలో దీనిపై స్పందించారు. ఓట్ల చోరీ వార్తల్లో తన పేరు రావడం చూసి చాలా షాకయ్యానని తెలిపారు. చాలామంది తనకు ఫోన్లు చేస్తున్నారని, ఇంటర్వ్యూలు అడుగుతున్నారని తెలిపారు. ఇలా వైరల్ అవుతానని అనుకోలేదన్నారు.

“అది నా పాత ఫొటో. 18-20 ఏళ్ల వయసులో తీసుకున్నది అనుకుంటా. స్టాక్ ఇమేజ్ ప్లాట్‌ఫామ్ నుంచి ఆ ఫొటోను కొనుగోలు చేసి ఉంటారనుకుంటా. నన్ను భారతీయురాలిగా పేర్కొంటూ స్కామ్‌లో భాగం చేశారు. ఇదేం పిచ్చితనం. ఎలాంటి ప్రపంచంలో మనం జీవిస్తున్నాం. భారత రాజకీయాలతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను బ్రెజిల్‌కు చెందిన డిజిటల్ ఇన్‌ఫ్లూయెన్సర్‌ను. ఇలాంటి వదంతులు రావడం చూసి నమ్మలేకపోయా. ఆ తర్వాత నుంచి నాకు చాలామంది ఫోన్లు చేస్తున్నారు. ఇంటర్వ్యూలు కావాలంటున్నారు. వారికి సమాధానం చెప్పలేకపోతున్నా” అని లారిసా వివరణ ఇచ్చారు. ఈ వీడియోను ఫ్యాక్ట్‌చెకర్ మహమ్మద్ జుబేర్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. గత ఏడాది హరియాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, అందువల్లే భాజపా అధికారంలోకి వచ్చిందని రాహుల్‌గాంధీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బ్రెజిల్ మోడల్ ఫొటోను ప్రదర్శించారు. ఆమె ఫొటోతో 22 నకిలీ ఓట్లు సృష్టించినా ఈసీఐ ఎందుకు కనిపెట్టలేకపోయిందని ప్రశ్నించారు.

# మేం ‘డ్రగ్స్ వద్దు బ్రో’ అంటుంటే.. వైసీపీ ‘కావాలి బ్రో’ అంటోంది

అమరావతి: ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “కూటమి ప్రభుత్వం ‘డ్రగ్స్ వద్దు బ్రో’ అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం ‘డ్రగ్స్ కావాలి బ్రో’ అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు” అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే ‘ఈగల్’ వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. “ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?” అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

# నేటి తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా

హైదరాబాద్: నేడు(నవంబర్ 7, శుక్రవారం) జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12కు తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది. 12వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. 12న జరిగే కేబినెట్‌లో గిగ్ వర్కర్స్ బిల్లును ప్రభుత్వం ఆమోదించనుంది. కేబినెట్ ఆమోదం తర్వాత అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లు చేయనుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం గత నెల (అక్టోబర్ 23 గురువారం)న గురువారం రాష్ట్ర సచివాలయంలో సుదీర్ఘంగా సమావేశమై పలు అంశాలపై చర్చించిన సంగతి తెలిసిందే. ఇద్దరికి మించి సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని ప్రస్తుతం అమ ల్లో ఉన్న నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందు కోసం తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించాలని నిర్ణయించింది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు లేనందున ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ కోసం గవర్నర్‌కు ఫైల్ పంపాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ఎల్బీనగర్, సనత్‌నగర్, అల్వాల్ టిమ్స్ ఆస్పత్రులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

# ఒక తరం భవితను నాశనం చేశారు

జీరో.. ఐఐటీ, ఐఐఎం కూడా జీరో’.. ఒక తరం భవిష్యత్తును ఆర్జేడీ నేతలు బుగ్గిపాలు చేశారు’.. అని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అరారియా(బీహార్)లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పేర్కొన్నారు. ఇప్పుడు బిహార్‌లోని అన్నివైపుల నుంచి ఒకే ఒక మాట వినిపిస్తున్నదని అది ‘మరోమారు ఎన్డీఏ సర్కార్’ అని అన్నారు. మొదటి దశ పోలింగ్‌లో బీహార్ ఓటర్లు అభివృద్ధి కోసం ఓటు వేస్తారని, చొరబాటుదారులను గుర్తించి, వెనుకను పంపుతారన్నారు. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి.. చొరబాటుదారులను అక్రమంగా భారత పౌరులుగా మార్చడానికి ప్రయత్నిస్తోందని ప్రధాని ఆరోపించారు. ఆర్జెడీ జంగిల్ రాజ్.. బిహార్‌పై దాడి చేసిందని, జంగిల్ రాజ్ అంటే. పిస్టల్, క్రూరత్వం, అవినీతి దుర్మార్గపు పాలన అని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందుతారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ పసి హుస్సేన్ చెప్పారు



హైదరాబాద్ నవంబర్ 6 :(లోకల్ గైడ్ ప్రతినిధి) గురువారం నాడు సోమాజిగూడ లో ఆయన మాట్లాడుతూ బీసీ వర్గం నేత నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతున్నారని ఆయన చెప్పారు మన ప్రజలకు చేసిందంటుఏమీ లేదని ఆయన విమర్శించారు కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆయన చెప్పారు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసంక్షేమం కోసం నవీన్ యాదవ్ కృషి చేస్తారని ఆయనే చెప్పారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు తమకు మోడీ కేసీఆర్ తోటి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు హిందూ ముస్లింలు అందరూ సమానమేనని తన నిజమైన సెక్యులర్ వాదినని స్పష్టం చేశారు



హైదరాబాద్ నవంబర్ 6 :( లోకల్ గైడ్ ప్రతినిధి) మెట్రో రైలు ట్రిపుల్ ఆర్ మూసి నదులు ఎప్పుడు ఇస్తారు అనేది కేంద్ర కిషన్ రెడ్డి నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అడగాలని ఆ నీళ్లు తెప్పించడానికి సవాల్ చేయాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు గుజరాత్ సబర్మతి నది ఢిల్లీ యమునా నదీప్ ప్రక్షాళన నిధులు ఇవ్వచ్చు గాని ఇక్కడ మూసినది ప్రక్షాళన చేస్తా నిధులు ఎందుకు ఇవ్వరో చెప్పాలని కిషన్ రెడ్డిని ప్రశ్నించారు ఉత్తరప్రదేశ్ కు ఒక నీతి తెలంగాణకు మరో నీతి అని ధ్వజమెత్తారు బిజెపి బీఆర్ఎస్ విలీనం కావడం తథ్యమని ఆ రెండు పార్టీలు ఫెవికాల్ బంధమని సంచల వ్యాఖ్యలు చేశారు కంటోన్మెంట్ అభివృద్ధి కోసం ఐదు కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అందు సంబంధించిన జీవోలు ఎమ్మెల్యే గణేష్ వద్ద ఉన్నాయని ఈ విషయంలో రాజీనామా కేటీఆర్ సిద్ధం కావాలన్నారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా షేక్పేట యూసుఫ్ గూడా చెక్పోస్ట్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లలో ముఖ్యమంత్రి మాట్లాడు ఈసారి ఏగ్రీవంగా నరేంద్ర మోడీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు కాలేశ్వరం ప్రాజెక్టు టిఆర్ఎస్ కు ఏటీఎం గా మారిందని చెప్పారు జుడిషియల్ కమిషన్ కూడా అవినీతి జరిగిందని అందుకే కేంద్రం దర్యాప్తు సంస్థ సిబిఐ విచారణ పంపేమని మూడు నెలలైనా ఎలాంటి చర్యలు చేపట్టలేదని అందులో ఏ మంత్రం ఉందని మీ మధ్య ఒప్పందం ఉందని చెప్పారు రాహుల్ గాంధీ పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కేసులు పెట్టారు కదా కెసిఆర్ ను ఎందుకు వదిలారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు మొదటి నుంచి బిజెపి మోడీకి మద్దతు ఇచ్చినందుకే అరెస్ట్ చేయడం లేదు కదా అని వ్యాఖ్యానించారు పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ డిపాజిట్ కోల్పోయింది గదా అని వ్యాఖ్యానించారు కోల్పోయిందని బిజెపి ఎనిమిది లోకసభ స్థానాలు గెలిచిందని అందుకే కేసిఆర్ సవాల్ ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు గతంలో గంజాయి డ్రగ్స్ సంబంధించిన చర్చకు రావాలని సవాల్ స్వీకరించి ఎందుకు తాము చేసిన ప్రకటన కట్టుబడి ఉన్నానని వెంటనే రాజీనామాకు సిద్ధం కావాలని కేసిఆర్ కేసీఆర్ను డిమాండ్ చేశారు కొడంగల్ లో తనకు ముస్లిం పూర్తి మద్దతు ప్రకటించింది నిజమైన స్టెప్ వాదినాన్ని తానేనని చెప్పుకొచ్చారు ఈ వర్గాలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చినందుకే కాంగ్రెస్ పార్టీ గుర్తు చేశారు దేశం పేరు తెచ్చిన సిద్ధిరాజు పెద్దగా చూసుకో పోలేదని డిఎస్పి ఉద్యోగం ఇచ్చామని అదే విధంగా బాక్సింగ్ బాక్సింగ్ ఛాంపియన్ నిఖిల్ కరీంకు మూడు కోట్లు నాగది ఇవ్వడం గాక డిఎస్పీగా ఉద్యోగం ఇచ్చామని అన్నారు ఇండియన్ క్రికెటర్ కెప్టెన్గా దేశానికి పేరు తెచ్చిన అభివృద్ధికి మంత్రి చేశామని చెప్పారు ఒప్పందం ఉందని ఈ నియోజకవర్గ మూడుసార్లు బీఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారని ఈ ఒక్కసారి కాంగ్రెస్కు అవకాశం ఇచ్చి నవీన్ యాదవ్ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ మీటింగ్ లో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు కొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కౌసర్ అహ్మద్ కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత తీరడం సరికాదు తెలంగాణ సినిమా వేదిక ప్రతినిధులు



హైదరాబాద్ నవంబర్ 6 :(లోకల్ గైడ్ ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చిత్రపురి కాలనీ అవినీతిపై విచారణ చేస్తామని ప్రకటించారని ఇప్పుడు ఆ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారితోనే సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చట్టపట్టలేసుకొని తిరుగుతున్నారని తెలంగాణ సినిమా వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ రాజు లారా మోహన్ బైరాగి విమర్శించారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరోపణ ఎదుర్కొంటున్న వారితోనే తనతో తిప్పుకోవడం చిత్రపురి అవినీతిని ప్రోత్సహించడమేనని పేర్కొన్నారు అసలు సీఎం రేవంత్ రెడ్డి సినీ కార్మికుల పక్షాన చిత్రపురి అవనితిపరుల పక్షాన తేల్చాలని అన్నారు వేదిక ప్రధాన కార్యదర్శి ఏవి రావు కార్యదర్శి బాలు నాయక్ సహాయ కార్యదర్శి గోవిందరాజు రమణారెడ్డి సురేష్ తదితరులు ప్రసంగించారు

## నవంబర్ 23 న సరూర్ నగర్ స్టేడియం లో జరిగే మాలల రణభేరి మహాసభ ను జయప్రదం చేయండి



హైదరాబాద్ నవంబర్ 6: (లోకల్ గైడ్ ప్రతినిధి) వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల సవరణ కోసం నవంబర్ 23 న సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్ లో జరిగే మాలల రణభేరి మహాసభ మన బిడ్డల భవిషత్తు కోసం అని దీనికి మాలలందరూ తరలివచ్చి రణబేరి మోగించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య పిలుపు ఇచ్చారు ప్రేమ్ నగర్ లో సీనియర్ మాల మహానాడు నాయకులు భగవాన్ దాస్ అధ్యక్షతన బస్తీ ముఖ్యుల సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ మాల మహానాడు ఉద్యమ ఆవిర్భావానికి పుట్టినిల్లుగా చింతలబస్తీ, వీర్ నగర్, ప్రేమ్ నగర్ లు ఉన్నాయని మాల మహానాడు ను గుండెల్లో పెట్టుకున్నారని మీరంతా 23 న జరిగే సభ విజయవంతానికి కంకణ బద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాలలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన అన్యాయం పై సీనియర్ మాల మహానాడు సీనియర్ నాయకులు భగవాన్ దాస్ గారు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, సిటీ జెనరల్ సెక్రటరీ జై కుమార్ స్థానిక నేతలు మాట్లాడారు, అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు

# ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు

- ఒక పాఠశాలలో తరగతి గదిలో క్రిస్టియన్ మత బోధనలు, మత ఆచారాలు నేర్పిస్తున్నారు
- మరొక పాఠశాలకు ప్రభుత్వ అనుమతి ఒక పేరు, తల్లిదండ్రుల దగ్గర ఉపయోగించేది ఒక పేరు
- ఇంకో పాఠశాలలో అనుమతి లేని వాహనాలలో విద్యార్థులను తరలించడం
- మండలంలోని ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాల విద్యా హక్కు చట్టం నియమ నిబంధనలను పాటించకపోవడం
- ఇన్ని జరుగుతున్న మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాలల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వెనుక మర్మం ఏంటి....?



వరంగల్ ( లోకల్ గైడ్ ) : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న, కనీసం విద్యాహక్కు చట్టం నియమ నిబంధనలను కూడా తుంగలో తొక్కి వ్యవహరిస్తున్న మండల జిల్లా విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాలల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం తల్లిదండ్రులు విస్మయానికి గురవుతున్నారు. మండలంలోని పుష్కోస్ హై స్కూల్లో క్రిస్టియన్ మత గురువుతో క్రిస్టియన్ మతానికి సంబంధించిన బోధనలు నిర్వహిస్తూ తల్లిదండ్రులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడి మండల విద్యాశాఖ అధికారి విచారణ చేసి నిర్ధారించినప్పటికీ ఆ పాఠశాల యాజమాన్యంపై, మత బోధనలు బోధిస్తున్న మత గురువు పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దేనికి నిదర్శనం. ఇదే మండలంలోని మరొక్క పాఠశాలకు రెండు పేర్లు ఉండడం గమనార్హం. ప్రభుత్వ అనుమతి పొందిన పేరు అరబిందో హైస్కూల్ కానీ ఆ పాఠశాల యాజమాన్యం మాత్రం కార్పొరేట్ పాఠశాల అయినా శ్రీ చైతన్య పేరును అక్రమంగా, విద్య హక్కు నీయమ నిబంధనలకు విరుద్ధంగా వాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల ఐడి కార్డులు, డైరీలు పై శ్రీ చైతన్య స్కూల్ పేరు ముద్రించి శ్రీ చైతన్య స్కూల్ పేరుతో చలామణి అవుతున్నారు. ఆఖరికి పాఠశాలలో ఏదైనా ప్రోగ్రాం జరిగిన ప్రెస్ నోట్ కూడా శ్రీ చైతన్య హై స్కూల్ పేరుతో విడుదల చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న మండల విద్యాశాఖ అధికారి దృష్టికి వెళ్లిన మండల జిల్లా విద్యాశాఖ అధికారులు ఆ స్కూల్ పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇదే మండలంలోని మరొక పాఠశాలకు వివిధ గ్రామాల నుండి విద్యార్థులను అనుమతి లేని వాహనాలలో తరలిస్తున్నప్పటికీ ఏ అధికారులు పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కనీసం మౌలిక సదుపాయాల విషయంలో కూడా ఏ పాఠశాలలో కూడా శుభ్రమైన తాగునీరు లేకపోవడం వందల సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు ఉన్న పాఠశాలలో కూడా ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడం కొన్ని పాఠశాలలకు నిబంధనల ప్రకారం ఆటస్థలం లేకుండానే పాఠశాల నిర్వహిస్తున్నారు.ప్రవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లల కోసం ప్రారంభ తరగతుల్లో 25% సీట్లను రిజర్వ్ చేయాలి. ఉచిత విద్యను అందించాలి. పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో తప్పనిసరిగా ప్రదర్శించాలి. పిల్లలపై ఎటువంటి శారీరక శిక్ష లేదా మానసిక వేధింపులు ఉండకూడదు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారు.ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి: ప్రాథమిక స్థాయిలో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి (1:30) గా ఉండాలి. ఉన్నత ప్రాథమిక స్థాయిలో (1:35) గా ఉండాలి.ఇలాంటి నియమ నిబంధనలను ఏ ప్రైవేట్ పాఠశాలలు పాటించడం లేదు . మండలంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఇంత ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మండల జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆ పాఠశాలల యాజమాన్యాల వెనుక ఉన్న రాజకీయ నాయకుల అండదండలా....? లేక పాఠశాల యాజమాన్యాల ధన బలమా..? ప్రభుత్వాలు మారిన కొత్త చట్టాలు వచ్చినా మాకేం కాదు అనే విధంగా వ్యవహరించడం వెనుక మార్మాం ఏంటి..? ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతా అధికారులు గానీ ప్రభుత్వ పెద్దలు పట్టించుకోని మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న ఇలాంటి అక్రమ కార్యక్రమాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్ధతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న



జూబ్లీహిల్స్: లోకల్ గైడ్ ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో వెంగళ్రావు నగర్ డివిజన్ కళ్యాణ్ నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్ధతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు .ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, మరియు వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో డ్రగ్, గన్ కల్చర్ కు మూలం కేటీఆరే: మంత్రి తుమ్మల



ఖమ్మం: లోకల్ గైడ్ :రాష్ట్రంలో డ్రగ్, గన్ కల్చర్?కు మూలం కేటీఆరే అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్ధానాలు, మీరు పెట్టిన లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇవాళ జూబ్లీహిల్స్ సెగ్మెంట్?లో క్యాంపెయిన్ నిర్వహించిన తుమ్మల ఈ సందర్భంగా ఓ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ కేటీఆర్ చేస్తున్న ప్రచారానికి ఈ సందర్భంగా తుమ్మల కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ వారిచ్చిన వాగ్ధానాలు అసలు నెరవేర్చలేదని దుయ్యబట్టారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నా గడిచిన 20 నెలలుగా రేవంత్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు గుర్తుపెట్టుకోవాలన్నారు. పదేళ్ల పాలన చూసిన ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్?కు బుద్ధి చెప్పారని అలాంటి వారికి కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తుమ్మల ఖండించారు. పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు పెట్టుబడుల కోసం ఇక్కడికి వస్తున్నారని చెప్పారు

## మంత్రి జూపల్లి కృష్ణ రావు ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా "కొల్లాపూర్ నియోజకవర్గ వలస ప్రజల ఆత్మీయ సమ్మేళనం" జరిగింది.



హైదరాబాద్ నవంబర్ 6 :(లోకల్ గైడ్ ప్రతినిధి) తెలంగాణనవీన్ యాదవ్ మాట్లాడుతూ.. ఆ రోజుల్లో పొట్ట చేత పట్టుకొని పట్నం వచ్చిన కొల్లాపూర్ ప్రజలకు అడ్డ మీద పూలు, పండ్లు, చేపల వ్యాపారం చేసుకునే అవకాశాలు కల్పించడంలో మా కుటుంబం ప్రత్యేక పాత్ర పోషించడం గర్వకారణం ఉంది. ఆ సమయంలో ప్రభుత్వాలు పర్మిషన్ ఇవ్వకపోయినా, మా నాన్న చిన్న శ్రీశైలం యాదవ్ ముందుకు వచ్చి వలస ప్రజలకు ఇళ్ల స్థలాలు, వ్యాపారానికి అవసరమైన సదుపాయాలు అందించి, వారిని స్థిరపడేలా చేశారు. అదే మా కుటుంబం యొక్క సేవా తత్వం, అదే కాంగ్రెస్ ఆత్మ అని అన్నారు..అలాగే జూపల్లి కృష్ణ రావు ఎప్పుడూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుంటారు. ఆయన నాయకత్వంలో జూబ్లీహిల్స్లో ఉన్న కొల్లాపూర్ ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా చెప్పగలుగుతున్నారు. మన అందరి ఏకమై ప్రయత్నంతో ఈ సారి జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం. మీరు ఇచ్చిన ప్రేమ,



ఆశీర్వాదం నాకు మరింత శక్తిని ఇస్తోంది అని అన్నారు..నవీన్ యాదవ్ మాటలు విన్న కొల్లాపూర్ వలస ప్రజలు హర్షాతిరేకంతో చప్పట్లు కొడుతూ, "జయహో నవీన్ యాదవ్! జయహో కాంగ్రెస్!" అని నినాదాలు చేశారు..జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ.. కొల్లాపూర్ ప్రజలు కష్టపడి పనిచేసే వారు.. నమ్మకస్తులు.. నవీన్ యాదవ్ లాంటి యువ నాయకుడు మీతో ఉంటే జూబ్లీహిల్స్ లో మీ గొంతు బలంగా వినిపిస్తుంది.. మనందరం కలసి పనిచేసి కాంగ్రెస్ విజయం సాధిద్దాం అని అన్నారు..

## వెట్ ల్యాండ్ పరిరక్షణతో పర్యావరణానికి మేలు.... అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి

వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



ఖమ్మం,: లోకల్ గైడ్ :వెట్ ల్యాండ్ పరిరక్షణతో పర్యావరణానికి మేలు జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు.వెట్ ల్యాండ్ కమిటీ బాధ్యతలు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కమిటీ సభ్యులకు జిల్లా అటవీ శాఖ అధికారి వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చిత్తడి భూముల (వెట్ ల్యాండ్) సంరక్షణ కోసం 2017 సంవత్సరంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టిందని అన్నారు. వెట్ ల్యాండ్ గుర్తింపు, సంరక్షణ కోసం జిల్లా వెట్ ల్యాండ్ కమిటీని కలెక్టర్ ఛైర్మన్ గా ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రాథమికంగా నోటిఫై చేసేందుకు రాష్ట్రంలో 11 వేల 468 వెట్ ల్యాండ్ లను గుర్తించడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 467 వెట్ ల్యాండ్ లు 8 వేల 911 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్నట్లు తేలిందని అదనపు కలెక్టర్ తెలిపారు. చెరువులు, రిజర్వాయర్, కాల్వల ఫీడర్ చానెల్స్, మత్స్య శాఖ పరిధిలో ఉన్న ప్రణాళిక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిధిలో ఉన్న సమాచారం పరిగణలోకి తీసుకుంటూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలలు ధృవీకరించాలని అన్నారు.చిత్తడి నేలలు గుర్తించడం ద్వారా భూమి యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో మారదని, రైతులు, భూ యాజమాన్యులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. చిత్తడి నేలల్లో కొన్ని పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. చెన్నై మహానగరంలో ఇటీవల వచ్చిన భారీ వరదలకు చిత్తడి నేలలు సంరక్షించక పోవడం ప్రధాన కారణమని తేలిందని అన్నారు. చిత్తడి నేలల భూ స్వభావం మార్పు చేయరాదని, పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దని, నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించవద్దని, శుద్ధి చేయని వ్యర్ధాలను విడిచి పెట్టడానికి వీలు లేదని అన్నారు. రాష్ట్రం నుంచి మనకు వచ్చిన సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో చిత్తడి నేలల్లో పర్యటించి స్థానిక పరిస్థితులపై నివేదిక సిద్దం చేసి జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలను 6 నెలల లోపు నోటిఫై చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చిత్తడి నేలల్లో అనేక రకాల మొక్కలు, పక్షులు, జంతువులు ఆవాసాలను ఏర్పర్చుకుంటాయని అన్నారు. తడి భూములలోకి కాల్వ సహజ ప్రవాహంలో మానవ జోక్యాన్ని గుర్తించాలని, తడి భూములను రక్షించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.చింతకాని మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసి ముందస్తుగా చిత్తడి నేలలు గుర్తించి అక్కడ పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. నీటి వనరుల్లో ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ సమీపంలో తడి భూములను గుర్తించాలని అన్నారు. రాబోయే మంగళవారం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ డి. పుల్లయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి టి. వెంకట్రాం, డిప్యూటీ సిఇఓ కె. నాగపద్మజ, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, మధిర, వైరా మునిసిపల్ కమిషనర్లు ఏ. సంపత్ కుమార్, యు. గురులింగం, ఖమ్మం నగరపాలక సంస్థ హార్టికల్చర్ అధికారిణి బి.. రాధిక, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుషుమ్న క్రియాయోగంతో ప్రశాంతచిత్తం సాధ్యం

గురుమాత ఆత్మానందమయీ



,హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో పూజ్య గురుమాత ఆత్మానందమయీ వారి సాన్నిధ్యంలో సుషుమ్న క్రియాయోగ ధ్యాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా పరమగురువు భోగ సిద్ధార్, మహావతార్ బాబాజీ, గురుమాత ఆత్మా నందమయీ జయంతుల సందర్భంలో ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వైభవంతో సాగింది. వేలాది మంది భక్తులు, సాధకులు పాల్గొని ఆత్మీయ అనుభూతిని పొందారు. గురుమాత మాట్లాడుతూ..మనసు ప్రశాంతంగా ఉంటే జీవితం సంపూర్ణమవుతుంది. ధ్యానం మన ఆలోచనలను శుద్ధి చేస్తుంది, సత్ప్రవృత్తిని పెంచుతుంది, ఆత్మజ్ఞానాన్ని కలిగిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రాశాంతి రెడ్డి, శాంతా బయోటెక్ వ్యవస్థాపకుడు డాక్టర్ కె.ఐ. వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గురుమాత ఆశీర్వచనాలు పొందారు. అతిథులు సుషుమ్న క్రియాయోగం వంటి ఆధ్యాత్మిక సాధనలు మానవ జీవితానికి శాంతి, సంతోషం, ఆరోగ్యం, ఆత్మవికాసం అందిస్తాయని పేర్కొన్నారు. వేదికపై



దేవాలయ నిర్మాణ శైలిలో అలంకరించిన మంటపం, పుష్పాలతో తీర్చిదిద్దిన శ్రీయంత్రం, సుగమమైన సంగీతం ధ్యాన వాతావరణాన్ని సృష్టించాయి. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం వ్యాప్తి చెందాలని, మానసిక ఆరోగ్యం, సమతాభావం నెలకొనాలని గురుమాత ఆకాంక్షించారు.

లోకల్ గైడ్ తెలంగాణ

శుక్రవారం -07-నవంబర్,- 2025

## రాఘవేంద్ర కాలనీ ప్లాట్లపై తప్పుడు పిర్యాదులు

### -నిజమైన యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీ సర్వే నెంబర్ 77లో ఉన్న 2000 గజాల స్థలాన్ని 1974 జనవరి 5 న గ్రామపంచాయ తీ ఆమోదించిన లేఅవుట్ ప్రకారం పలువురు యజమానులు కొనుగోలు చేశారు. సేల్ డీడ్స్, యు. ఎల్.సీ, ఈ.సీ, ఎల్ఆర్ఎస్, ట్యాక్స్, కరెంట్ బిల్లులు వంటి పత్రాలు ఉన్నప్పటికీ, కాలనీ సీ–బ్లాక్ అసోసియేషన్ సభ్యులు హైడ్రా అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి ప్లాట్ల చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ చేయించారని యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ 27న హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌ను కలసి అన్ని పత్రాలు సమర్పించామని, ఆయన నిజమైన యజమానుల హక్కులు కాపాడుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారులు చట్టపరంగా దర్యాప్తు చేసి అసోసియేషన్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ ప్లాట్లపై హైడ్రా అధికారులు అక్రమ చర్యలు తీసుకోవడంతో కోర్టును ఆశ్రయించగా కోర్టు స్టే విధించినట్లు బాధితులు తెలిపారు. మేము ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించలేదు, చట్టబద్ధంగా కొనుగోలు చేశాం. మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం అని యజమానులు స్పష్టం చేశారు.

## ,జగద్గిరిగుట్టలో బహిరంగ హత్య

### -ముగ్గురు నిందితులు అరెస్ట్-బాలానగర్ డిసిపి ఎన్.కోటిరెడ్డి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జగద్గిరిగుట్ట బస్ స్టాప్ వద్ద బహిరంగంగా ఆటో డ్రైవర్ రోషన్‌కుమార్‌సింగ్ (22)ను హత్య చేసిన కేసును సైబరాబాద్ పోలీసులు వేగంగా ఛేదించారు. నవంబర్ 5న సాయంత్రం జరిగిన ఈ ఘటనలో నిందితులు తాను గుండ్ల బాలషౌరెడ్డి అలియాస్ బాద్‌షా (21), సయ్యద్ మహమూద్ (28), రేవో ఆదిత్య అలియాస్ ఆదిల్ (26)లను పోలీసులు అరెస్ట్ చేశారు. పాత శత్రుత్వం కారణంగా బాద్‌షా అమెజాన్ ద్వారా కత్తి తెచ్చి సహచరుల తో కలిసి రోషన్‌ను బస్ స్టాప్ వద్దకు పిలిచి దారుణంగా కత్తితో పొడిచాడు. తీవ్ర గాయాలతో రోషన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు నిందితుల వద్ద నుంచి కత్తి, రక్తపు మరకల బట్టలు, బైక్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులంద రికీ క్రిమినల్ చరిత్ర ఉందని పోలీసులు తెలిపారు. ప్రజలు ఇలాంటి ఘటనలలో వీడియోలు తీయకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పి.శోభన్ కుమార్, ఏసిపి నరేష్ రెడ్డి, సిఐ బి.వెంకటేశం, శివకుమార్ ఎస్ఓటీ బృందంతో కలిసి సి సి ఫుటేజీ, టెక్నికల్ ట్రాకింగ్ ఆధారంగా నిందితులను కేవలం కొద్ది గంటలలోనే అరెస్ట్ చేసారు.

## సెమీకండక్టర్ హబ్ దిశగా భారతదేశ

### -ఐఐటీ భువనేశ్వర్ ప్రొఫెసర్ పి.విజయ శంకర్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్, 5జీ నుంచి 6జీ కమ్యూనికేషన్‌లో అనుసంధానిత ఇంటెలిజెన్స్ అంశంపై రెండు రోజుల కార్యశాల ప్రారంభమైంది.ప్రారంభోత్సవానికి ముఖ్య



అతిథిగా హాజరైన ఐఐటీ భువనేశ్వర్ ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. విజయ శంకర్ మాట్లాడుతూ..భారతదేశం ప్రపంచ సెమీకండక్టర్ హబ్‌గా ఎదుగుతోందన్నారు. 28 నుంచి 22 నానోమీటర్ నోడ్‌లలో కొత్త సౌకర్యాలు నెలకొంటున్నాయనీ, 2028 నాటికి స్వదేశీ చిప్‌లు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు మన మొబైల్, ల్యాప్‌టాప్‌లకు శక్తినివ్వనున్నాయన్నారు.టాటా ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీల భాగస్వామ్యంతో భారత్ గ్లోబల్ సప్లయ్ చైన్‌లో కీలక స్థానం సంపాదిస్తుందని పేర్కొన్నారు. సెమీకండక్టర్ టెక్నాలజీ ఏఐ, వైద్య, రక్షణ, ఉపగ్రహ రంగాల అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. గీతం ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ కె.మంజు నాథాచారి, ఈఈసీఈ హెచ్‌ఓడి ప్రొఫెసర్ టి. మాధవి, కన్వీనర్ డాక్టర్ సీహెచ్.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఐఐటీలు, ఇస్రో, డీఆర్‌డీవో నిపుణులు నైపుణ్యోపన్యాసాలు ఇవ్వనున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా

## మద్యం దుకాణాల మూసివేతకు

### -ఉత్తర్వులు జారీచేసిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి ప్రజా శాంతి భద్రత దృష్ట్యా ఉత్తర్వులు జారీ చేశారు. ఉప ఎన్నికల నేపథ్యంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వైన్ షాపులు, దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు (స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్బులు సహా) మూసివేయాలని ఆదేశించారు. ఈ దుకాణాలు 2025 నవంబర్ 9న సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు, ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుండి లెక్కింపు పూర్తయ్యే వరకు, అలాగే రీ–పోల్ జరిగితే ఆ రోజు కూడా మూసివేయాలని పేర్కొన్నారు. ఈ ఆదేశాలు 1968 తెలంగాణ ఎక్సైజ్ చట్టం సెక్షన్ 20, 1951 ప్రజా ప్రతినిధుల చట్టం సెక్షన్ 135–సి ప్రకారం జారీ చేసినవని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా

## -నిరసన సభలు, పెద్ద ఎత్తున సమావేశాలకు నిషేధం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మోహంతి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం, నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 12 సాయంత్రం 6 గంటల వరకు, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని పోలింగ్ ప్రాంతాలలో ఐదుగురికిపైగా వ్యక్తులు ఒకచోట చేరడాన్ని నిషేధించారు. అదే విధంగా, ఈ కాలంలో ఎలాంటి ప్రజా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. అయితే, ఐదుగురు లేదా అంతకంటే తక్కువ మంది గృహాల వారీగా ప్రచారం చేయడం మాత్రం అనుమతించారని స్పష్టం చేశారు. ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారు చట్టపరమైన చర్యలకు లోనవుతారని కమిషనర్ హెచ్చరించారు.

# తడిచిన మొక్కజొన్నలు,

# వడ్లను,పత్తిని, ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



తహనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):సిసిఐ కొనుగోలు విధానాలను సడలించాలి,రైతులు ఆరుగాలం కష్టపడి వాననక ఎండనక పండించిన పంట ప్రభుత్వ ధరకు అమ్ముకోవడానికి వరంగల్ ఏనుమాముల మార్కెట్కు తీసుకొస్తే నానా రకాలుగా ఇబ్బందులు పేడుతున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజు వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ మార్కెట్ కు వచ్చిన సందర్భంగా రైతులు పంట అమ్మకం విషయంలో పడుతున్న ఇబ్బందులు, మార్కెట్లో తీసుకొచ్చిన భద్రత అనేకమైన మార్కెట్ సమస్యల గురించి



మెమోరండాన్ని అందించడం జరిగింది అన్నారు.సంఘ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్లో పత్తి ధరలు అడిగి తెలుసుకోవడం కాంటాలను చెక్ చేయడం జరిగింది.ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఈరోజు వరకు పాలకవర్గం లేకపోవడం ఇన్చార్జి కార్యదర్శిలతో మార్కెట్ను నడిపించడం చూస్తే రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ రకంగా వ్యవహరిస్తున్నాయో దీన్నిబట్టి చూస్తేనే అర్థమవుతుంది అన్నారు.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సిసిఐ) రైతుల నుండి పత్తి ని నేరుగా మద్దతు ధర ( ఎం ఎస్ పి) కి కొనుగోలు చేయడం, రైతులు పత్తి పంట సిసిఐ కి అమ్ముకొనుటకు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) మద్దతు ధర కింటాకు 8110 పత్తిని కొనుగోలు చేయుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది అన్నారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుందో రాదో అని బిక్కుబిక్కుమంటూ చూస్తూ ఉంటారు ఈ సంవత్సరం రైతులకు పంట చేతికి రావడమే కష్టంగా ఉంది కొద్ది గొప్ప చేతికొచ్చిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పంటను అమ్ముకోవాలని ఆలోచనలో రైతులు ఉన్నారు ఇందులో భాగంగానే సిసిఐ కి అమ్ముకోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు పెడుతున్న ధర కంటే సి సి ఐ పెడుతున్న ధర ఎక్కువగా ఉండడం మూలంగా పండించిన కొద్ది గొప్ప పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకోవడానికి మార్కెట్ కు పంటను తీసుకొస్తే అనేకమైన నిబంధనలు విధించడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన రైతులు ఎం ఎస్ పి ధరకు పంటను అమ్ముకోకుండా ప్రైవేటు వ్యాపారస్తులకు 1000 రూపాయల నుండి 3000 రూపాయలు వరకు క్వింటాల్ తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.

### రైతులు నష్టపోకుండా ఉండాలంటే ఈ క్రింది డిమాండ్లను అమలు చేయాలి

1) తేమశాతాన్ని 12 శాతం నుండి 18 శాతానికి పెంచాలి. 2) రైతు పంట అమ్ముకునే విషయంలో స్లాట్ బుకింగ్ ను తొలగించాలి ఎలాంటి నిబంధనలు లేకుండా పంట అమ్ముకునే విధంగా చూడాలి. 3) ఎకరాకు 7 కింటన్ల పత్తి మాత్రమే కొంటామనే నిబంధనలను ఎత్తివేస్తూ పాత పద్ధతినీ అమలు చేయాలి. 4) రైతులు పంట అమ్మిన 24 గంటల్లో రైతు అకౌంట్లో రూపాయలను జమ చేయాలి.5) ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో రైతుల పంటలు తడవకుండా సెడ్లను నిర్మించాలి, డ్రైనేజీని ఏర్పాటు చేయాలి 6) తడిచిన పత్తిని, మక్కలను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలి అన్నారు.పైన తెలిపిన డిమాండ్లను తక్షణమే నెరవేర్చి రైతులు స్వేచ్ఛగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు అమ్ముకొనే విధంగా చూడాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ కలెక్టర్ ని కోరడం జరుగింది అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య ఉపాధ్యక్షులు ఊరటి అంశాలరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బి రవీందర్, సోమిడ్డి సాంబయ్య, కోశాధికారి సిర్ల రవీందర్, ఓదెల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు. 9963224483

## బహుజనులపోరు ప్రభుత్వ పాలకులపై కాదు

### -కేవలం బిసిల జీవన మనుగడకోసమే..

### -42శాతం రిజర్వేషన్లు సాధించేదాకా పోరాటం ఆగదు..

### -బిసి జేఏసీ చైర్మన్ దాసరి ఉష ఉద్ఘాటన..



పెద్దపల్లి, నవంబర్06: (లోకల్ గైడ్)రాజకీయాల్లో బహుజనులకు 42శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతామని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దాసరి ఉష స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ గురువారం మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం ఎదుట బీసీ మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, బీసీలందరూ తమ శక్తిని చాటే సమయం వచ్చిందని, ఐక్యతను చాటి ఢిల్లీ వరకు రిజర్వేషన్ల నినాదాన్ని బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు. 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను ఉష ఉద్ఘాటించారు. బిసిల హక్కులను కాలరాసేందుకు, ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజనాల పేరిట ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కొందరు ప్రయతినిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రభుత్వాలపై ఉద్యమం కాదని, బహుజనుల జీవన మనుగడ కోసం ఆరాటమని స్పష్టం చేశారు. జిల్లాలో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా అన్ని వర్గాలతో కలిపి కమిటీని నియమించినట్లు ఆమె తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా నల్లవెల్లి శంకర్, జిల్లా మహిళా కన్వీనరుగా సిరవేన స్వప్న, జిల్లా కన్వీనర్లుగా సలేంద్ర కొమరయ్య యాదవ్, బోల్లం భూమేష్, గుడ్ల సమ్మయ్య, మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్ నియమితులయ్యారు. మౌనదీక్షలో వివిధ సంఘాల నాయకులు నల్లవెల్లి శంకర్, శిలారపు పర్వతాలు యాదవ్, సలేంద్ర కొమురయ్య, సిలవేరు స్వప్న, మంద భాస్కర్ యాదవ్, శివంగారి సతీష్, కావేటి రాజగోపాల్, బొంకూరి సురేందర్ సన్నీ, ఆక్కపాక తిరుపతి, కంకటి శ్రీనివాస్, భూమేష్, మిట్టపల్లి శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్, జ్యోతి, బిజెపి నేత సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నేత నల్లా జన్మదిన వేడుకలు




పెద్దపల్లి, నవంబర్06:బిలి( లోకల్ గైడ్)భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు నల్లా మనోహరరెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు అలువోజు రవితేజ, చొప్పరి మహేష్ మాట్లాడుతూ, చాలాకాలంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు అతిచేరువగా సేవా కార్యక్రమాలు చేపడుతూ వారి హృదయాల్లో చోటు సంపాదించు కున్నాడన్నారు. దేశంకోసం ధర్మంకోసం నిజాయతిగా పనిచేస్తూ ఎంతోమంది అభిమానులను నల్లా చూరగొన్నారని కితాబునిచ్చారు. భవిశ్యత్తులో రాజకీయాలపరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలోని స్ఫూర్తి మానసిక పాఠశాలలో విద్యార్థులకు నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లా ఫౌండేషన్ సభ్యులు వేల్పుల చంద్రకుమార్, ఎస్కె బషీర్, అర్మాన్, శ్రీను, చారి, రాకేష్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నుంచి బరిలోకి సిద్ధం..రవీందర్ యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, యువ నాయకుడు రవీందర్ యాదవ్ రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవు తున్నారు. కేటీఆర్ మార్గదర్శకత్వంలో విస్తృత సేవా, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. కేసీఆర్ పిలుపుతో రాజకీయాలలోకి అడుగుపెట్టిన ఆయనకు అన్ని డివిజన్‌లలో బలమైన మద్దతు దారులు ఉన్నారు.విద్యార్థి దశ నుంచే గులాబీ జెండాతో ఉన్న రవీందర్ యాదవ్‌కి కేటీఆర్, హరీష్ రావు, వైఎస్ జగన్‌లతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. తెలంగాణ సోషియో కల్చరల్ సంస్థ ద్వారా పేదల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో విశ్వాసం సంపాదించారు. పార్టీ క్యాడర్ కూడా ఈ సారి రవీందర్ యాదవ్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతోంది

## అంగన్వాడీకి నిధులు

## మంజూరు చేసి తక్షణమే భవనం నిర్మించాలి



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల పరిధిలో ఉన్న కొయ్యూరు పంచాయతీ, రామంజపురం గ్రామంలో గోండ్వా నా సంక్షేమ పరిషత్ బృందం గ్రామ ఆదివాసులతో కలిసి పనికిరాని క్రీడా మైదానంను పరిశీలించారు. ఆ ప్రదేశంలో



ఉన్న రామంజపురం అంగన్వాడి సెంటర్ పక్క భవనంను నిర్మించాలని, జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఆ సెంటర్లో ఇప్పటి వరకు అంగనవాడీ టీచర్ లేకుండా ఒక ఆయాతో పూరి గుడిసెలో సెంటర్ ను నడిపిస్తున్నారని, కొయ్యూరు గ్రామంలో కూడా స్థలం ఉన్నప్పటికీ అధికారులు ఆ స్థలమును పరిశీలించకుండా ఒక ఇంటిలో అద్దె భవనంలో ఏర్పాటు చేసారని, అక్కడ అంగన్వాడి టీచర్ లేకపోవడం వలన పిల్లల బాగోగులను ఎవరు పట్టించుకోవడంలేదని, పిల్లలకు పౌష్టిక ఆహారం, బాలింతలకు పౌష్టిక ఆహారం ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే ఈ రెండు గ్రామాలలో అర్హులైన ఆదివాసులతో అంగన్వాడి టీచర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి నాయకులు. పూణేం వరప్రసాద్, ఇర్పా ప్రకాష్, ఎలగల విజయలక్ష్మి, ఎలగల పుష్ప, కనితి రాజు, కనితి రవి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్

## అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం

### -బీసీ సంఘాల ఏకతా ప్రచారం..బేరి రామచందర్ యాదవ్






హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం బీసీ సంఘాలు ఏకమై ప్రచారం చేపట్టాయి. ఎర్రగడ్డ డివిజన్‌లోని నేతాజీనగర్‌లో శేరిలింగంపల్లికి చెందిన బి సి రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ నేతృత్వంలో బీసీ సంఘాల నేతలు ఇంటింటికి తిరిగి, ఓటర్లను ప్రసన్నం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా బేరి మాట్లాడుతూ..నవీన్ యాదవ్ యువకుడు, విద్యావంతుడు, సేవా తత్పరుడు, జూబ్లీహిల్స్ ప్రజలకు సుపరిచితుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భేరి రామచందర్ యాదవ్ తో పాటు బీసీ ఆర్కే.సాయన్న ముదిరాజ్, బండి రామకృష్ణ గౌడ్, డబ్బుకోట్టు హరిబాబు యాదవ్, పాములేటి యాదవ్, మధు యాదవ్, సినిమా ఆర్టిస్ట్ లక్ష్మినారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విజనరీ ఎడ్యుకేషన్ లీడర్ ఆఫ్ ది ఇయర్

### -అవార్డు అందుకున్న డాక్టర్ రాజు సంగని



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్, ఓక్‌లీ ఇంటర్నేషనల్ స్కూల్స్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ రాజు సంగనికి ఇటీవల "విజనరీ ఎడ్యుకేషన్ లీడర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు లభించింది. అలాగే అమెరికా మేరీలాండ్ స్టేట్ యూనివర్సిటీ నుండి గణితశాస్త్రంలో డాక్టరేట్ పీహెచ్డీ పట్టా కూడా అందుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంలో చేసిన కృషి, గణిత బోధనలో తీసుకొచ్చిన వినూత్న మార్పులకు గుర్తింపుగా ఈ గౌరవాలు లభించాయి. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ డాక్టర్ రాజు సంగనికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ రాజు సంగని విజయాలు ఆయన విద్యా అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు, దూరదృష్టికి నిదర్శనం అని అన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాల తరలింపును ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి

## గిరిజన విద్యార్థులకు అన్యాయం చేస్తే సహించంమాజీ జడ్ పీ టీ సీ పాల్వంచ దుర్గా



మణుగూరు : లోకల్ గైడ్ :మణుగూరు జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం కృష్ణసాగర్ అడవి ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనకకు తీసుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి, రాష్ట్ర సాంకేతిక విద్యా కమిషనర్ కి,ముఖ్య మంత్రి కార్యాలయానికి, విద్యాశాఖ మంత్రి, గవర్నర్ కు వినతి పత్రాలు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా దుర్గ విలేకరులతో మాట్లాడారు. కళాశా లలో తరలిస్తే విద్యార్థులకు దూరాభారం అవుతుందని, గ్రామీణ విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడం కోసం ఏర్పాటుచేసిన కళాశాలతో విద్యార్థులకు సింగరేణి, బి టిపిఎ స్, వంటి సంస్థల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇండస్ట్రియల్ ఎక్స్పోజర్ లాంటి అవకా శాలు సమృద్ధిగా లభిస్తున్నాయన్నారు. కానీ కాలేజీని అడవి ప్రాంతానికి తరలిం చడం విద్యార్థుల భవిష్యత్తును అంధకా రంలోకి నెట్టుతుందన్నారు. సరైన రవా ణా,ఇంటర్నెట్, మొబైల్ సిగ్నల్,వైద్య స దుపాయాలు అందుబాటులో లేక పోవ డం విద్యార్థిని లకు రాత్రి వేళలో భద్రతా సమస్యలు తలెత్తుతయన్నారు. మరో వైపు పరిశ్రమల దూరం వలన ప్రాక్టికల్ శిక్షణకు విద్యార్థులు ఇబ్బందులు ఎదు ర్కొంటరన్నారు. బీటిపిఎస్ పరిశ్రమ నుం డి రూ. 1.30 కోట్ల సిఎస్ఆర్ అభివృద్ధి నిధులతో ప్రారంభమైన కళాశాలను మరో మండలానికి తరలించి స్థానిక విద్యార్థు లకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబో ని హెచ్చరించారు. ఈ చర్య న్యాయ బద్ధం కాదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యాశాఖ కళాశాల తరలింపు నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మణుగూరు లోనే కళా శాలను యధావిధిగా కొనసాగించేం దు కు చర్యలు తీసుకోవాలని, గిరిజన విద్యా ర్థుల భవిష్యత్తును కాపాడాలని అధి కారులకు విజ్ఞప్తి చేశారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ మాట్లాడుతూ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని నిరసన తెలియజేయడం జరిగింది తెలంగాణలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్‌షిప్‌లు దాదాపు 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం తన ఎన్నికా ప్రణాళికల్లో (మానిఫెస్టో) స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ, ఈ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో పూర్తి అశ్రద్ధ చూపుతోంది. ఈ ఆలస్యం వల్ల విద్యార్థులు భారీ మొత్తాల్లో ఫీజు రుణాల్లో చిక్కుకుని, చదువు ఆపివేసే పరిస్థితికి దిగబడ్డారు. ఇది ప్రభుత్వం ఇచ్చిన హామీలను మోసం చేయడమే కాక, విద్యార్థుల భవిష్యత్తును బెదిరించే చర్య! అని అన్నారు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ పై అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయడం లేదని అన్నారు. విద్యార్థుల పైన ఎందుకు ఇంత కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు అదే విదంగా ఒక వైపు ప్రైవేట్ కాలేజీ లు స్కాలర్షిప్ల కోసం బంద్ నిర్వాహిస్తుంటే మరోపక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలపై విజిలెన్స్ దాడులు నిర్వాహిస్తు ప్రైవేట్ కళాశాల యజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేయిస్తు వేదిస్తున్నా పరిస్తితి ఉంది . విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్లు అడిగితే ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం డబ్బులు కడితేనే మేము సర్టిఫికెట్లు ఇస్తాం అని విద్యార్థులను చాలా ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలాను అడ్డుకుంటామని అన్నారు భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ అభిమన్యు గిరిధర్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ ముందు ప్రైవేట్ కాలేజీ మేనేజ్మెంట్స్ నిరసన

## హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మాజీ కుడా చైర్మన్, ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కాలేజీల వ్యవస్థాపక అధ్యక్షుడు సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం కలెక్టర్ స్నేహ శబరిష్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. గత కొద్దిరోజులుగా ఉన్నత విద్యా సంస్థలు బంద్ చేసిన ప్రభుత్వానికి చలనం లేదని, బకాయిలు దసరా, దీపావళి పండుగ ల ముందే విడుదల చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోలేదని అన్నారు. వైయస్ తీసుకొచ్చిన స్కాలర్షిప్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తుంగలోకి తొక్కుతుందోని తెలిపారు. ప్రభుత్వం 50 శాతం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు చెల్లించాకే చర్చలకు వస్తామని స్పష్టం చేశారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండ ప్రభుత్వం చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమం లో కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ అండ్ పీజీ కాలేజీల అసోసియేషన్ ట్రెజరర్ వేణుమాధవ్, సంజీవ్ రెడ్డి, నారాయణ రెడ్డి, కృష్ణమోహన్, హరేందర్ రెడ్డి, శ్రీనివాస్, డిగ్రీ అండ్ పీజీ కాలేజీల యజమానులు, టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# పరిశ్రమలలో అగ్నిప్రమాదాల నివారణకు

## -పాశమైలారం పారిశ్రామిక వాడలో మాక్ డ్రిల్




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పాశమైలారం పారిశ్రామిక వాడలోని అపియోరియా ఫార్మా యూనిట్-వి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితులలో రక్షణ చర్యలపై అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించారు. జిల్లా పోలీసు, రెవెన్యూ శాఖలు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సమన్వయం తో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు సంభవించి నప్పుడు తక్షణ చర్యలు, సిబ్బంది సురక్షితంగా బయటపడే మార్గాలు, రక్షణ బృందాల సమన్వయం కీలకం. ప్రతి ఉద్యోగి సేఫ్టీ నియమాలను కచ్చితంగా పాటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఫైర్, ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు, పఠాన్ చేరు డీఎస్పీ ప్రభాకర్, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్స్ పెక్టర్ విజయ్ కృష్ణ, లాలునాయక్, పరిశ్రమల శాఖ అధికారులు, సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా వందేమాతరం 150వ ఉత్సవాలు

## భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:వందేమాతరం గేయం స్వరపరిచి 150 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 150వ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 1 అక్టోబర్ 2025 న ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రిమండల సమావేశంలో దేశవ్యాప్తంగా నవంబర్ 7 నుండి వందేమాతరం 150 వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగానే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వందేమాతరం 150వ వార్షికోత్సవ వాళ్లను ఘనంగా నిర్వహిస్తాం. ఈ కార్యక్రమం ఒక పార్టీ కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతగా స్వాతంత్ర ఉద్యమంలో అందరిని ఏకం చేసిన వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. 1875 వందేమాతరం గేయాన్ని బంకించంద్ర చటర్జీ స్వరపరచగా, 1896లో కోల్ కతాలో రవీంద్రనా థ్ ఠాగూర్ తొలిసారిగా వందేమాతరం పఠించారు. 1905లో బెంగాల్ రాష్ట్ర విభజన సమయానికి ఈ గీతాన్ని శాస్త్రీయ సంగీతం దేశ్ మల్హార్ కోసం స్వరపరిచారు. క్రమంగా పరేడ్ సాంగ్ గా ప్రాచుర్యం చెందింది. భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ఊపందుకొని జాతీయవాదం ఐక్యత బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వందేమాతరం ఉత్తేజపరిచే గీతంగా మారింది. 1950లో బాబు రాజేంద్రప్రసాద్ వందేమాతరం జాతీయ గీతం హోదా ఇచ్చారు. ఒక వర్గం వారు ఈ గీతాన్ని వ్యతిరేకించడంతో కాంగ్రెస్ తో పాటు మరికొన్ని పార్టీలు వారిని మచ్చిక చేసుకునేందుకు వందేమాతరం పై బహిరంగంగా మాట్లాడినందుకు ఇష్టపడడం లేదు. ఇటీవల వందేమాతరం గీతాన్ని అన్ని పాఠశాలలో తప్పనిసరిగా ఆలాపన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయగా, దీనిని రద్దు చేయాలని ఏఐ ఎంఐఎం నాయకులు అక్బరుద్దీన్ ఓవైసీ 2017 లో డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఇది పాఠశాలలో తప్పనిసరి కాదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. జాతీయ ఉద్యమంలో అందరినీ ఏకం చేసిన వందేమాతరం గీతంపై కొందరు వివక్షత చూపడం మరికొందరు విస్మరించడం బాధాకరం. వందేమాతరం గీతం జాతీయ ఉద్యమంలో ప్రాముఖ్యత ప్రాధాన్యత గురించి నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 150 వార్షికోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరుగుతుంది. నవంబర్ 7న జిల్లాలోని 150 ప్రదేశాల్లో సామూహికంగా వందేమాతరం గీతాలపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలైన నాగర్ కర్నూల్ అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి పట్టణాలలో 150 మంది కార్యకర్తలు వచ్చే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. నవంబర్ 8 నుండి 15వ తేదీ మధ్యలో ఒకరోజు జిల్లా కేంద్రంలో వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వందేమాతరం చారిత్రక సాహిత్య అంశాలపై సెమినార్లను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అందరిని భాగస్వాములను చేయడం జరుగుతుంది. ప్రాథమిక పాఠశాల నుండి పీజీ కళాశాల వరకు, బీఈడీ మెడికల్ ఇతర సాంకేతిక కళాశాలలో సైతం ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రణాళికను రూపొందిస్తున్నాం. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, చంద్రకళ, ప్రమోద్, భీమేష్, జగదీష్ సూరి, నాయకులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు అండ.

## - పరిహారం చెక్కులను అందించిన ఎమ్మెల్యే బిఎంఆర్.



లోకల్ గైడ్/ తాండూర్: చేవెళ్ల మండలం మీర్జాపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాండూరు మండలం గౌతాపూర్ కు చెందిన ముస్కాన్ బేగం, పట్టణంలోని వాల్మీకి నగర్ కు చెందిన కిష్టాపురం వెంకటమ్మ, బృందావన్ కాలనీకి చెందిన తబాస్సుం జహాన్, ఓల్డ్ తాండూరుకు చెందిన దస్తగిరి బాబా (బస్సు డ్రైవర్) మృతి చెందడంతో ఆ నాలుగు కుటుంబాలను వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి,ఒక్కొక్కరికి ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ.7 లక్షలు, నలుగురికి గాను రూ.28 లక్షల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బస్సు ప్రమాదంలో తాండూరు ప్రాంతానికి చెందిన 13 మంది మృతి చెందడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు అధైర్య పడొద్దు. బాదిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసానిచ్చారు. కాగా చేవెళ్ల దుర్ఘటన అందరి హృదయపూర్వక కలిచివేసిందని అన్నారు. ఈ నేపథ్యంలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత, డిప్యూటీ ఆర్ఎం సరస్వతి, రెవిన్యూ, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానపు రోడ్డునూ బాగు చేయండి.

## - కురువ ఒగ్గు కథ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింలు.

## - పార్టీలకు అతీతంగా రోడ్డుపై బైఠాయించి నిరసన.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ సంగారెడ్డి అధ్వానపు రోడ్డునూ తక్షణమే బాగు చేయాలని కురువ, ఒగ్గు కథ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహులు డిమాండ్ చేశారు.బుధవారం పెద్దేముల్ మండల పరిధిలోని బుద్ధారం వాగు సమీపంలో గుంతల మయంగా తయారైన రహదారీ పై బైఠాయించి పార్టీలకు అతీతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని పేర్కొన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరగకముందే రహదారినీ బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక,రమేష్,మతీన్, భూపాల్,తన్ను తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి.

## - గాయపడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలి.

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్.

## - బస్సు ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ యాదగిరికి ఘన నివాళులు.




లోకల్ గైడ్/ తాండూర్: గత మూడు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం మిర్జాగూడ బస్సు ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ దస్తగిరి కుటుంబానికి రూ. 25 లక్షల పరిహారం తక్షణమే చెల్లించాలని, ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలైన క్షతగాత్రులకు మెరుగైన వైద్యంతో పాటు రూ.10 లక్షల పరిహారం వెంటనే అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు తాండూర్ హైయర్ బస్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మృతుడు యాదగిరి చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ...డ్రైవర్, కండక్టర్ పైన అధిక పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తాండూర్ టు హైదరాబాద్ వరకు తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన యాదగిరి కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ హైయర్ బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అనంతరెడ్డి, కార్యదర్శి ముక్కీమ్, డ్రైవర్స్..శేఖర్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.జె.పి లో అండర్ 17 అథ్లెటిక్ పోటీలు ప్రారంభం





లక్షెట్టి పేట: లోకల్ గైడ్:లక్షెట్టిపేట, నవంబర్ 6: పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం అండర్ 17 విభాగంలో అథ్లెటిక్ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆర్ సి ఓ షేరు శ్రీధర్, కమిషనర్ విజయకుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల ద్వారా కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే క్రీడల్లో చురుకుగా పాల్గొన్నట్లయితే వారికి మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చన్నారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల ఆర్ సి ఓ షేరు శ్రీధర్ మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం తమ పాఠశాల కళాశాలలో జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరుస్తారని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి శైలజ మాట్లాడుతూ..... గురుకుల పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తారు అని అన్నారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవడంతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అనంతరం అథ్లెటిక్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ అథ్లెటిక్ పోటీలలో జిల్లాలోని 12 గురుకుల పాఠశాలలు చెందిన దాదాపు 400 మంది విద్య క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మంగ, ఏటీపీ తిరుమల్, డి డబ్ల్యు వాణి ఆయా పాఠశాల కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన: టౌన్ ఏసీపీ: రమణమూర్తి




ఖమ్మం: లోకల్ గైడ్ :ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి హజరైన ఏసీపీ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు.ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని సూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు.చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యనుఅభ్యసించాలని,అత్యుత్సాహానికిపోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మమత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గోన్నారు.

## వికారాబాద్ ఈషా హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందించాలి

తెలంగాణ శాసన మండలి

ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



లోకల్ గైడ్, తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :తాండూరు మండలం చంద్రవంచ వద్ద ఆటో ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన జగదీష్ ను వికారాబాద్ ఇషా ఆస్పత్రిలో పరామర్శించిన తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.జగదీష్ ఆరోగ్య పరిస్థితిని తండ్రి నరసింహులు, తల్లి యశోద, సోదరుడు ప్రశాంతనుఅడిగి తెలుసుకొన్నారు.మెరుగైన వైద్యం అందించాలని వికారాబాద్ లో ఈషా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి విశ్వతేజ రెడ్డి, డాక్టర్ సుస్మిత రెడ్డి లను సూచించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు.వికారాబాద్ సీనియర్ నాయకుడు రత్నారెడ్డి ,వెంకట్ రెడ్డి,పన్నాల సాయిరెడ్డి,అశోక్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## హనుమకొండలో వందేమాతరం 150 సంవత్సరాల వేడుక

ప్రెస్ మీట్ లో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండలో వందేమాతరం 150 సంవత్సరాల వేడుక నిర్వహణ పై గురువారం రోజు బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 150 కేంద్రాల్లో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు జరుగుతున్నాయని, తెలంగాణలో ఐదు కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరుగుతుండగా, వాటిలో ఒకటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ లో ఉన్నాయని తెలిపారు. నేడు శుక్రవారం ఉదయం కాళోజీ కళాక్షేత్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. అనంతరం అక్కడ సమష్టిగా వందేమాతరం జాతీయ గేయాన్ని పూర్తిగా ఆలపిస్తామని, ఇది మన జాతీయ గేయానికి గౌరవం తెలియజేసే మహత్తరమైన సందర్భం కావడంతో ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కోరారు. మాజీ జిల్లా అధ్యక్షులు రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ వందేమాతరం మన జాతీయ గేయం. దానిని సంపూర్ణంగా ఆలపించాలని, మైనార్టీ తృప్తి కోసం కాంగ్రెస్ పార్టీ దానిని కొంత వరకు మాత్రమే పాడేలా చేసిందన్నారు. వందేమాతరం ప్రతి పదం, ప్రతి పాదం మన భూమాత గౌరవాన్ని, మన సంస్కృతిని, మన ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని, వందేమాతరాన్ని రచించిన మహానుభావుడు బంకిమ్ చంద్ర చట్టర్జీని మనమందరం స్మరించాలని, ప్రతి భారతీయుడు వందేమాతరంపై గర్వపడాలి, దానిని గుండె నిండుగా పాడాలి అని పేర్కొన్నారు.ఈ ప్రెస్ మీట్‌లో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యేగా పోటీ చేసిన డాక్టర్ కాళీ ప్రసాద్, మాజీ జిల్లా అధ్యక్షులు దొంతి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంద్ర మధు, జిల్లా కార్యదర్శి కూతూరు రాజు ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు దళిత బంధు నిధులు విడుదల చేయాలి .గాదె నరసింహ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) రాష్ట్ర ప్రభుత్వం 1300 మంది దళిత బంధు లబ్ధిదారులకు మూడు లక్షల చొప్పున నల్లగొండ నియోజకవర్గం లో నిధులు మంజూరయ్యాయి నల్గొండ నియోజకవర్గంలోని దళిత బంధువు లబ్ధిదారులకు 3 లక్షల చొప్పున బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేసి నిధులు మంజూరు చేశారు అట్టి నిధులను ఇవ్వకుండా ప్రభుత్వం నియంత్రిస్తుంది ఈరోజు నల్గొండ పట్టణంలోని అంబేద్కర్ భవనములో దళిత బంధు లబ్ధిదారుల నల్లగొండ టౌన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం దళిత బంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతామన్నారు నవంబర్ 10 తర్వాత మంత్రి క్యాంప్ కార్యాలయం ముందు నిరవధికంగా కూర్చొని దళిత బందు సాధించుకునే వరకు పోరాడదాం అని పిలుపునిచ్చారు నల్గొండ మండలం తిప్పర్తి మండలం కనగల్ మండలం మాడుగులపల్లి మండలంలోని లబ్ధిదారులు 1300 మంది కదిలి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం ప్రతి వార్డు,గ్రామంలో దళిత బంద్ లబ్ధిదారులు సమావేశమై ఈ జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ గారు మంత్రిగారు స్పందించి నిధులు విడుదల చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు కత్తుల యాదయ్య తీగల ఎల్లేష్ కత్తుల రవికుమార్ కత్తుల జానయ్య తీగల కృష్ణ శ్రీశైలం ఈదుల వెంకటేశం ఎన్నమల్ల సైదులు బొంగరాల నాగయ్య బొట్టు రమేష్ కుమార్, పెరమళ్ళ జనార్ధన్ వేముల హరి తక్కిళ్ళ హరి శంకర్ మంద యాదయ్య ఎం ఈశ్వరయ్య మంద శివయ్య పులి శివకుమార్ మాతంగి ప్రభాకర్ కె చైత్ర కుమార్ పాల్గొన్నారు .

## మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని పరామర్శించిన జడ్చర్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.



జడ్చర్ల నవంబర్ 6 లోకల్ గైడ్.:ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రైస్వర్గస్తులైనారు.వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతునికి ప్రార్థించిన మాజీ మంత్రి డాక్టర్. సి. లక్ష్మారెడ్డి.అనంతరం హరీష్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సత్య నారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.



జడ్చర్ల నవంబర్ 6 లోకల్ గైడ్.జడ్చర్ల మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన శంకర్ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమం లో పాల్గొని శంకర్ కుటుంబ సభ్యులను శుభాకాంక్షలు తెలియజేసిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు.కార్యకర్తలు బూరుగు పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో హన్మకొండ జిల్లా బ్యానర్లు

**- బ్యానర్ల లో స్థానిక మంత్రి ఫోటో లేదు. కానీ జిల్లా కలెక్టర్ ఫోటో ముద్రించారు**

**- కొనుగోలు కేంద్రంలో మూడు బ్యానర్లో రెండు బ్యానర్లు హన్మకొండ జిల్లావి, మరొకటి వరంగల్ జిల్లావి-ఐకెపి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం మరో జిల్లా బ్యానర్లు - బ్యానర్లను చూసి ముక్కున వేలేసుకున్న రైతులు**




వరంగల్ ( లోకల్ గైడ్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐకెపి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అనడానికి నిలువెత్తు నిదర్శనం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రమే నిదర్శనం. ఈ కట్ర్యాల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన బ్యానర్ హన్మకొండ జిల్లా పేరుతో ముద్రించడం, స్థానిక మంత్రి కొండ సురేఖ ఫోటో లేకపోవడం కానీ జిల్లా కలెక్టర్ ఫోటో ముద్రించడం చూసి రైతులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన మూడు బ్యానర్లో రెండు హన్మకొండ జిల్లాకు సంబంధించినవి కాగా ఒకటి వరంగల్ జిల్లాకు సంబంధించిన బ్యానర్ ఉండడంతో ఈ గ్రామం వరంగల్ జిల్లాలో ఉందా..? హన్మకొండ జిల్లాలో ఉందా..? అని రైతులు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహించే ఇలాంటి కార్యక్రమంలో ఐకెపి అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటా అని రైతులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలకు లోబడి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు అధికారులను, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వర్ధన్నపేట ఏపీఎం రమణాచారి వివరణ: వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరంగల్ జిల్లాకు బదులుగా హన్మకొండ జిల్లా బ్యానర్ కట్టడంపై వివరణ అడగగా ఆ బ్యానర్లను నేను పరిశీలించలేదు జిల్లా అధికారులే ముద్రించి పంపించారు. వాటిని సిసి కానీ నిర్వాహకులే చూసుకోవాలి నాకు ఎలాంటి సంబంధం లేదు అని తెలిపారు.

## నవంబర్ 21న దీప గాడ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



హైదరాబాద్ నవంబర్ 6:( లోకల్ గైడు ప్రతినిధి) హైదరాబాద్ సికింద్రాబాద్ లో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కుర్ర రంగ నాయక్ నాని యువ సేన టీం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరానికి దీపా గాడ్స్ సంతోష్ టీం ఆధ్వర్యంలో నాంపల్లి హైదరాబాద్ జిల్లా రాష్ట్ర కాంగ్రెస్ నేత ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.అదే రోజు రంగ నాయక్ పుట్టిన రోజు కావడంతో ఈ మొక్క రక్త ధానం శిబిరం ఎంతో ఈ విజయవంతగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది రక్తదానం చేసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదానం అనంతరము అన్నదాన కార్యక్రమం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. రక్తదానం చేయవలసిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను : 6304439787 సంప్రదించాలని ఆయన కోరారు.

## ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్థవంతంగా చేపట్టాలి ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, నవంబర్-06:-( లోకల్ గైడ్)ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు తొలగించాలని, సెప్టిక్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, పారిశుధ్య నిర్వహణ కోసం స్థానిక పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు.ఎస్సీ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో ఖాళీలు ఉన్నాయని, విద్యార్థులను భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారిపై సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రత్యేకంగా ట్యూటర్లను ఏర్పాటు చేసి బోధన అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ వసతి గృహాలు తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని తప్పక అందించాలని ఆదేశించారు.ఫ్రీ పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు తమకు కేటాయించిన మండలాల్లోని పాఠశాలలను సందర్శించి సంబంధిత హెడ్ మాస్టర్ మండల అధికారుల సంప్రదిస్తూ విద్యార్థులంతా తప్పనిసరిగా ఫ్రీ పోస్టు మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. సంక్షేమ శాఖ అధికారులంతా సమయ పాలన పాఠశాల విధులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.రవీందర్, సహాయ సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ నిర్వాసితులకు న్యాయం చేయాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ మనోజ్,మున్సిపల్ కమిషనర్ రమేష్ లకు బెల్లంపల్లి సిపిఐ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతు పట్టణ అభివృద్ధి పనులకు సిపిఐ అడ్డు కాదని,స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి కన్నాల బస్తీలోని ఫ్లైఓవర్ వరకు నిర్మాణం చేపడుతున్న రోడ్డు విస్తరణలో ఎంతోమంది వ్యాపారులు,చిరు వ్యాపారులు తమ దుకాణాలు,షెడ్డులు కోల్పోయి కష్టాల్లోకి వెళ్లి,ఆర్థికంగా నష్టపోయారని అన్నారు.గతంలోను రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన వారి పరిస్థితి దయనీయంగా తయారైందని,ప్రస్తుతం ఉపాధి కోల్పోతున్న వారందరి సమాచారాన్ని సేకరించి పారదర్శకంగా ఎటువంటి అవినీతికి చోటు లేకుండా వారు ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వమే దుకాణాలు నిర్మించి ఇవ్వాలని కోరారు.ముఖ్యంగా బెల్లంపల్లి పట్టణంలో ప్రజలు షాపింగ్ చేయడానికి వస్తే వారి వాహనాలు నిలుపుకొడానికి పార్కింగ్ స్థలం లేదని,దీంతో వాహనాలను రోడ్డుపైనే నిలుపుతుండడంతో పోలీసులు జరిమానాలు విధిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు బజార్ ఏరియాలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం,ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బొల్లం సోనీ తదితరులు పాల్గొన్నారు.

## శిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)భెల్లంపల్లి మండలం భూద గెస్టుహౌస్ సమీపంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి వచ్చిన భక్తులకు17వ వార్డు కాంగ్రెస్ నాయకులు జంగపల్లి స్వరూప,శ్రీనివాస్,జంగపల్లి నర్సయ్య,లక్ష్మి దంపతులు గురువారం అన్నదానం చేశారు.ఆ షిరిడి సాయిబాబా ఆశీర్వాదం ప్రజలందరికీ ఉండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా కార్యక్రమం విజయవంతం చేసినందుకు భక్తులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.ఎం ఆర్ పి ఎస్ నాయకుని కుటుంబానికి పరామర్శ.కాసిపేట మండల పెద్దనపల్లి గ్రామానికి చెందిన ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు కల్వల శరత్ మాదిగ తండ్రి బుధవారం కల్వల లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించారు.ఈ మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్కూరి రాంచందర్,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,నాయకులు బండి లక్ష్మణ్ గురువారం ఆయన నివాసానికి వెళ్ళి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## రోడ్డును కమ్మేస్తున్న ముళ్ళ చెట్లు.

**- పొంచి ఉన్న ప్రమాదం.**

**- ముళ్ళ చెట్లను తొలగించాలని గ్రామస్తుల వినతి.**



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక భాగం నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మార్గంలో, సీసీ రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. నిత్యం ఇదే మార్గం గుండా వందల మంది పాదచారులు, పదుల సంఖ్యలో వాహనదారులు వెళుతుంటారు. రోడ్డును కమ్మేస్తున్న ముళ్ల చెట్లతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తక్షణమే ముళ్ళ చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి, రోడ్డును శుభ్రం చేయాలని అటుపక్క వెళ్లే ప్రయాణికులు, పాదచారులు,వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## పెద్దేముల్ హనుమాన్ ఆలయంలో చోరీ!

- వరుస దొంగతనాలు స్థానికుల్లో కలవరం.
- ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు.



లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో దొంగతనం జరిగిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... ఎప్పటిలాగే యధావిధిగా రాత్రి 10 గంటల వరకు ఆలయానికి తాళం వేసి వెళ్ళాము. మరుసటి రోజు ఉదయం 5 గంటలకు గ్రామానికి చెందిన వ్యక్తి ఆలయన్నీ శుభ్రం చేసి వెళ్ళిపోయారు. తీరా ఆరు గంటలకు పూజ నిమిత్తం ఆలయానికి వచ్చి చూసేసరికి ఆలయంలో ఉన్న హుండీలో సుమారు రూ.8 వేల వరకు నగదును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు తెలిపారు. వెంటనే ఇట్టి విషయాన్ని పోలీసులకు తెలుపగా, ఎస్సై వేణు కుమార్ ఘటన స్థలానికి చేరుకొని పలు కోణాల్లో దర్యాప్తు చేసినట్లు వారు తెలిపారు. ఎందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ గా మునాస ప్రసన్నకుమార్

ఏకగ్రీవంగా ఎన్నుకున్న వివిధ బీసీ కుల సంఘాలు

ఐక్య ఉద్యమాలతో బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేస్త.

బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ ప్రసన్నకుమార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).చీలికలు పేలికలుగా ఉన్న వివిధ కుల సంఘాల అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాలసిన రిజర్వేషన్ల సాధన కోసం కృషి చేస్తానని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ మునస ప్రసన్న కుమార్ అన్నారు.గురువారం స్థానిక నల్లగొండ పట్టణంలోని గంగపుత్ర భవనంలో జరిగిన బిసి జేఏసీ సన్నాహక సమావేశంలో వివిధ కుల సంఘాలకు సంబంధించిన నాయకులతో సుదీర్ఘంగా చర్చలు జరిపి సమిష్టిగా అందరు కలిసి ఏకగ్రీవ తీర్మానం చేసి మునాస ప్రసన్న కుమార్ ని బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ గా ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ మునాస ప్రసన్నకుమార్ మాట్లాడుతూ బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి బరువైన బాధ్యతలు పెట్టిన బీసీ బంధువులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీలలో ఉన్న 112 కులాలకు సంబంధించిన వారందరినీ కలుపుకొని సమిష్టిగా ఉద్యమాలు నిర్మిస్తానని ఐక్యంగా ముందుకు సాగుతామని వారన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అందరినీ కలుపుకొని బహుజన రాజ్యాధికారం దిశగా అవిశ్రాంతంగా పనిచేస్తానని వారన్నారు.ఈ కార్యక్రమంలో గండిచెర్వు వెంకన్న, పందుల సైదులు, ఐతగొని జనార్ధన్ గౌడ్, పాల్వాయి రవి, చిలుకరాజు చెన్నయ్య,పుట్ట వెంకన్న, నజీరుద్దీన్, కర్నాటి యాదగిరి, గడ్డం మారయ్య, తలారి యాదగిరి, నర్సింహ, మార్గం సతీష్ కుమార్, నరేందర్, రాజు, అంబటి శివ కుమార్, శ్రీనివాస్ యాదవ్,నాగరాజు గౌడ్,రాజు యాదవ్, సిద్ధార్థ, గడగొజు విజయ్, జీవన్ బాబు, భూతం సతీష్,శంకరయ్య, భరద్వాజ

లోకల్ గైడ్ తెలంగాణ

శుక్రవారం -07- నవంబర్,- 2025

## వరంగల్‌లో ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్ ప్రారంభం

ప్రముఖ సినీతార శ్రీలీల ముఖ్య అతిథి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):రీటైల్ వ్యాపారంలో బ్రాండ్ ఇమేజ్ సృష్టించిన ఆర్.ఎస్.బ్రదర్స్ దక్షిణ భారతదేశంలో విస్తరణలో భాగంగా గురువారం తెలంగాణలో చారిత్రక వరంగల్ నగరంలో తమ సరికొత్త షోరూమ్ అంగరంగ వైభోగంగా శుభారంభం చేసింది. వ్యాపారరంగంలో ప్రముఖ దార్శనికులైన పి.వెంకటేశ్వర్లు,ఎస్.రాజమౌళి,టి.ప్రసాదరావు, దివంగత పి.సత్యనారాయణ సుదూర దృష్టితో ప్రణాళికాబద్ధంగా నెలకొల్పిన ఆర్.ఎస్.బ్రదర్స్ సంస్థ - సంప్రదాయాన్ని, ఆధునిక ఫ్యాషన్లను మేళవించి



భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారులకు చేరువవుతోంది. అందులో భాగంగా వరంగల్‌లోని సరికొత్త షోరూమ్ వైవిధ్యభరితమైన అభిరుచులు కలిగిన నగరవాసుల హృదయాల్ని చూరగొనేలా ప్రారంభించింది. ప్రముఖ సినీతార శ్రీలీల ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిని వెలిగించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా నూతన షోరూమ్‌ను సందర్శించి వరంగల్‌లోని షాపింగ్‌ప్రియులకు ఇది అందమైన కొనుగోలు గమ్యంగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆర్.ఎస్.బ్రదర్స్ రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వినియోగదారుల అభిరుచుల వైవిధ్యానికి తగినట్లుగా తమ బ్రాండ్ మరింతగా విస్తరిస్తుందని అన్నారు. మారుతున్న పోకడలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నాణ్యతతో, సరసమైన ధరలతో కొత్తదనాన్ని అందించగలమని, ఇతర ప్రాంతాలలో కూడా కొత్త షోరూమ్స్ నెలకొల్పనున్నామని చెప్పారు.వరంగల్‌లో షోరూమ్‌లో విక్రయానికి అందుబాటులో ఉంచిన వస్త్ర వైవిధ్యంలో- కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులను ప్రతిబింబించే వుమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ రూ.149ల ప్రారంభ ధరతో కొనుగోలుదారులను ఆకట్టుకున్నాయి. కంచిపట్టు చీరలు, డిజైనర్ లెహెంగాలు మొదలుకుని పర్వదినాల్లో ధరించే కుర్తాలు, ఆకర్షణీయమైన వెస్ట్రన్‌వేర్ వంటివి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి.సంస్థ ఛైర్‌పర్సన్, హోల్ టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు , తమ వరంగల్ షోరూమ్‌లో వెడ్డింగ్ కలెక్షన్స్, పెళ్లి కుమార్తె సంప్రదాయ వస్త్రాలంకరణకు సంబంధించిన సాధికారికమైన పనితనంలోని ప్రత్యేకత గురించి వివరించారు.సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీర్ణ రాజమౌళి %-% భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారుల అభిరుచుల్ని, తాజా ఫ్యాషన్లను ప్రతిబింబించే వస్త్రశ్రేణి తమ వద్ద లభిస్తోందని చెప్పారు.హోల్ టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు వరంగల్‌వాసులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ వరంగల్‌లోని కొనుగోలుదారులు మెచ్చుకునే వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఆకర్షణీయమైన ఫ్యాషన్లతో, అందుబాటు ధరలలో ఒకే చోట లభిస్తోందని, పండగలు, వివాహాది శుభకార్యాలకు అవసరమైన షాపింగ్ కోసం తమ షోరూమ్‌కి విచ్చేయాల్సిందిగా కోరారు.

## నేడు వందేమాతర గేయం సామూహిక గీతాలాపన....



జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వందేమాతర గేయం రచించి 150సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7న ఉదయం 10గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150సంవత్సరాలు పూర్తయిందని,ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,అన్ని ప్రభుత్వ,స్థానిక సంస్థల ఎయిడెడ్,ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.కార్యక్రమ సంబంధిత ఫోటోలు,వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి అధికారులు,ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన మేయర్ విజయలక్ష్మి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సంయుక్తంగా ఇంటింటి పర్యటన.



పాలకుర్తి (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ డివిజన్‌లోని వెంకటగిరి కాలనీ పరిసర ప్రాంతాల్లో హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కలిసి డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి, పౌర సదుపాయాల బలోపేతం, మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోంది. నగర ప్రజలు ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పట్ల విశ్వాసం చూపించి నవీన్ యాదవ్ ని గెలిపించాలి. ఆయన గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశిస్తుంది, అని పిలుపునిచ్చారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకం. ప్రతి ఇంటికి చేరి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అభివృద్ధి కొత్త ఊపందుకుంది. అదే శక్తిని జూబ్లీహిల్స్ ప్రజల సహకారంతో కొనసాగించాలి, అని అన్నారు.ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు ప్రజలతో మమేకమై, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. మేయర్ విజయలక్ష్మి కాలనీలోని మహిళలతో మాట్లాడి మున్సిపల్ సదుపాయాలపై అవగాహన కల్పించగా, ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సహాయక పథకాల వివరాలు తెలియజేశారు.

## చేవెళ్ల మిర్జాగూడ ఆర్టీసీ బస్సు దుర్ఘటనకు శ్రద్ధాంజలి రోడ్డుల పునర్నిర్మాణం కోసం వికారాబాద్‌లో నిరసన ర్యాలీలు

- వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తా నుండి సినిమాక్స్ థియేటర్ ర్యాలీలు
- సకలజనుల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థుల భారీ నిరసన ర్యాలీలు
- మిర్జాగూడ వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి
- రోడ్డుల పునర్నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్

వికారాబాద్ బిజెపి మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి






వికారాబాద్ జిల్లా,లోకల్ గైడ్ తెలంగాణ :వికారాబాద్ జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాలు,కుల సంఘాలు, వైద్యులు, ఉపాధ్యాయ సంఘాలు ,సినిమాక్స్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు ౹ ప్రమాద రహిత రహదారులు కావాలి", "ప్రాణాలకు విలువ ఇవ్వాలి" వంటి నినాదాలతో జిల్లా అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలు ప్రతిరోజూ రోడ్లమీద పోతున్నా, ప్రభుత్వాలు మాత్రం మౌనం వీడడం లేదని పాల్గొన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్ల పునర్నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించకపోతే, మరింత పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా కు డిమాండ్ప్రభుత్వంలో జవాబుదారీతనాన్ని తీసుకురావాలి అంటే ప్రతిరోజు లక్షలమంది రోడ్డు ప్రయాణంలో సురక్షితంగా ఉండాలంటే రోడ్ల నిర్మాణము నిరంతర పర్యవేక్షణ ఆర్టిఓ అధికారుల నిర్లక్ష్యము మరియు ఆర్టీసీ డిపార్ట్మెంట్లో నిర్లక్ష్యము తగ్గాలంటే గత పది సంవత్సరాల లో చేవెళ్ల వికారాబాద్ ప్రాంతానికి ప్రజాప్రతినిధులు చేసిన ద్రోహానికి ప్రభుత్వంలో మున్ముందు జవాబుదారీతనాన్ని పెంచడానికి మిర్జాగూడ దుర్ఘటన కు న్యాయం చేయాలంటే రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైనా కూడా కనీస వస్తలెటువంటి రోడ్ల విషయంలో ప్రభుత్వాన్ని సమ్మెల ద్వారా నిరసనల ద్వారా మేల్కొల్పవలసి వస్తుందంటే ప్రస్తుత పాలకులు ఎంత నిర్లక్ష్యంగా మరియు ప్రజా సంక్షేమము పట్ల చిత్తశుద్ధి లేని వారనీ అర్థమవుతుంది. సామాన్య ప్రజలు ప్రయాణించే బస్సులో సంఖ్య బస్సుల భద్రత నిరంతరము నేత్రుడుతున్న రోడ్ల యాక్సిడెంట్ల విషయంలో కఠినమైన నిబంధనలు విధించి ప్రతి పౌరుడు బాధ్యతగా మెలిగేటట్లు విలువైన ప్రాణాలని కాపాడే విధంగా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేయాలని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.వీటిలో దాదాపు 21 మంది ప్రాణాలు కోల్పోయారు. మరి నేను ఒక డాక్టర్‌గా చెప్తున్నాను, ఒక ప్రాణాన్ని కాపాడడానికి మనం ఎంత కష్టపడతాము. ఒక చిన్న జ్వరం వచ్చినా, పంటికి నొప్పి వచ్చినా, కంటికి నొప్పి వచ్చినా, మరి విలువైన ప్రాణాలు ఎలాంటి రోగం లేని వాళ్ళు, మరి రోడ్ల పైన ఏదో చిన్న పని కోసం బయటికి వెళ్తూ స్కూటర్ పైన, ఆటోలో, బస్సులో మరి విద్యార్థులు స్కూల్‌కి వెళ్తూ, కాలేజీకి వెళ్తూ మరి రోజే రోడ్ల పైన యాక్సిడెంట్లలో చనిపోతున్నారు.మరి దాదాపు ఒక్క సంవత్సరంలో తెలంగాణలోనే 6,000 మంది చనిపోతా ఉన్నారు. దాదాపు 20,000 యాక్సిడెంట్లు జరుగుతా ఉన్నాయి. బ్యాక్ పెయిన్ అని, వర్సెస్ నెక్ పెయిన్ అని, స్పైనల్ ప్రాబ్లమ్స్ అని మరి వాళ్ళ విలువైన సమయాన్ని, విలువైన డబ్బుని మరి హాస్పిటల్లో తగిలిస్తూ, అనారోగ్యంతో పడి ఉండి కుటుంబానికి భారమై ఈ యాక్సిడెంట్ లో ఎవరైతే దెబ్బతిని బతుకుతున్నారో, మరి ఇలాంటి వ్యవస్థకు కారణం ఎవరు?ఏ దేశంలో అయినా మరి ఏదో పెద్ద పెద్ద విషయాల కోసం, అంటే విద్య కోసము, ఫ్యాక్టరీల కోసము, ఎంప్లాయ్‌మెంట్ కోసం ఉద్యమం చేస్తారు. కానీ సిగ్గుచేటు ఏందంటే ఈ రోజు మనం రోడ్ల కోసం స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 79 సంవత్సరాలు అయినా కూడా ఈ రోజు రోడ్ల కోసం మరి ఈ రోజు విద్యార్థులు, కళాశాల విద్యార్థులు మరి ఉద్యమించాల్సి వస్తుంది అంటే, ఒక్కసారి మరి ఈ రోజు చదువుకున్న సమాజంలో ఎవరైతే ఓటు వేస్తున్నారో, టీచర్లు కావచ్చు, డాక్టర్లు కావచ్చు, లాయర్లు కావచ్చు, మరి విద్యావంతులు కావచ్చు అందరూ ఆలోచించండి. మీరందరూ కూడా రోడ్ల మీదకి వస్తారు రోజు. మీ ప్రాణాలు రిస్క్‌లో ఉన్నాయి.పాండుర్ నుంచి అప్పాయింట్‌మెంట్ వచ్చే వారికి ఏడు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. మీకందరికీ తెలుసా? మీకేమైనా యాక్సిడెంట్ అయితే, మీకు హెూబీ రంధం పరిస్థితి ఉంటే, మీకు వెంటిలేటర్ ఫెసిలిటీ లేదు. పాండుర్లో లేదు, వికారాబాద్లో లేదు,చేర్యాల లేదు, మైనార్లలో లేదు. మరి మీ ప్రాణాలకు భద్రత ఏది? కాబట్టి సురక్షితమైన రోడ్లే మనకు కావాలి. మరి దీని కోసము సద్భుత సమాజంలో ప్రతి ఒక్కరూ కదలాలి, ఆలోచించాలి. మీ భవిష్యత్తు కోసం. మీరు కార్లో ఉన్నా, బెంజి కార్లో ఉన్నా, మీ ప్రాణానికి సేఫ్ అని లేదు, అందరూ గుర్తుపెట్టుకోవాలి.మరి చిన్న తప్పు చేసిన ఒకరిని ఒకరికి కత్తిలో పొడిచినా మరి ప్రాణం తీసిన వాడిని జైల్లో వేస్తాము, శిక్ష చేస్తాము. మరి దాదాపు 25 మంది ప్రాణాలకి కారణమైనటువంటి ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ ఎవరైతే ఉన్నారో, ఇంతవరకు ఆయన రాజీనామా చేయలేదు. సో నేను ఏం కోరుతున్నానంటే, అకౌంటబిలిటీ రావాలి. ఈ రోజు పోయిన ప్రాణాల్ని నేను తేలేను, మీరు తేలేరు, ప్రభుత్వం తేలేదు. కానీ ముందు ముందు ఎవరైతే రోజు రోడ్ల మీదకి వస్తున్నారో, మరి ఈ ప్రజలకి భద్రత ఉండాలి.మరి వీళ ౣ సేఫ్‌గా ఉండాలంటే ప్రభుత్వంలో అకౌంటబిలిటీ ఉండాలి, డ్రైవర్లలో అకౌంటబిలిటీ ఉండాలి, ఆఫీసర్లలో అకౌంటబిలిటీ ఉండాలి. ప్రభుత్వంలో అకౌంటబిలిటీ ఉండాలంటే మనం ఎవరినో ఒకరిని బాధ్యుల్ని చేయాలి. కచ్చితంగా ఈ రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా చేయాలి. అప్పుడే కనీసము ప్రభుత్వంలో ఒక భయమనేది ఏర్పడుతుంది.ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేయాలి. ఇప్పుడున్న రవాణా మంత్రిని సాక్ చేయాలి (పని నుండి తొలగించాలి). ఆయన్ని డిస్మిస్ చేయాలి. అప్పుడే ఈ సంఘటనకి కనీసం కొంచమైనా న్యాయం జరుగుతుంది. అండ్ ముందు ముందు ఎవరైతే రోజు వేలలో, కోట్ల లక్షల్లో రోడ్ల మీదకి వస్తున్నారో వాళ్ళందరి ప్రాణాలకి మనకి కొంచెమైనా భరోసా కలుగుతుందని చెప్పేసి డిమాండ్ చేస్తా ఉన్నాము.ఈ ఉద్యమాన్ని విద్యార్థులు మరి కళాశాల సకల జనులు మరి సమ్మెలాగా ముందు తీసుకెళ్లి వికారాబాద్ జిల్లాలోని ప్రతి రోడ్డు కూడా మరి మరమ్మత్తులై రిపేర్ అయ్యేంత వరకు కూడా ఈ ఉద్యమం కొనసాగుతుందని చెప్పేసి నేను తెలియజేస్తున్నాను. మరి రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా మీరు మీరందరూ కూడా ముందుకు రావాలి, రాజకీయాలు పక్కన పెట్టి, మరి అవసరమైతే ఇక్కడ ఎవరైతే ఎమ్మెల్యేలు ఉన్నారో, ఎంపీలు ఉన్నారో, మంత్రులు ఉన్నారో మీరు రాజీనామా చేయాలి.ప్రభుత్వం గనుక ఫండ్స్ అలకేట్ చేయకపోతే, మీరు ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలి. ఒత్తిడి తీసుకురావడానికి అవసరమైతే మీరు రాజీనామా చేయాలి. ప్రజల పక్షాన ఉండి మీరు పోరాడాలని చెప్పేసి నేను డిమాండ్ చేస్తా ఉన్నానని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి తెలిపారు.సకలజనుల ఆధ్వర్యంలో రేపటి నుంచి రోడ్ల నిర్మాణం పట్ల తీసుకోవలసిన కార్యక్రమాలను ప్రణాళిక చేసి ప్రకటిస్తామని నిర్వాహకులు చెప్పారు. మన్నెగూడ అప్పా జంక్షన్ రోడ్డు నిర్మాణము పూర్తి అయ్యేంతవరకు జిల్లాలోని అన్ని రోడ్లు బాగుపడే అంతవరకు ప్రజా ఉద్యమము నిరంతరంగా కొనసాగుతుందని దీనిని అడ్డుకుంటే తగిన ప్రతిఘటన ఎదురవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, వైద్యులు, ఉపాధ్యాయ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బూత్ స్థాయి బలోపేతం ప్రచార తీరును సమీక్షించి దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో కసరత్తు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరాబండ డివిజన్ లో పార్టీ ప్రచారం, డోర్ టు డోర్ కార్యక్రమాల పురోగతిని పరిశీలిస్తూ పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డివిజన్ స్థాయి, బూత్ స్థాయి నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ వింగ్ సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రస్తుత ప్రచార పరిస్థితులపై సవివరంగా చర్చిస్తూ, ప్రతి బూత్‌లో ఉన్న ఓటరును వ్యక్తిగతంగా కలవడం ఎంత ముఖ్యమో వివరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి. ఓటరును ఒక్కసారి మాత్రమే కాకుండా రెండు సార్లు కలవాలి. ఇంటింటికి వెళ్లి నవీన్ యాదవ్ గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సేవలను వివరిస్తూ నమ్మకం కల్పించాలి. ప్రతి బూత్‌లో సమన్వయం బలంగా ఉండాలి. ఇది కేవలం ఉపఎన్నిక మాత్రమే కాదు, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠకు సంబంధించిన పోరు, అని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి మానిఫెస్టో వివరాలు, సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు గుర్తు చేయండి. గత ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలు గుర్తుంచుకుంటున్నారు. ఆ విశ్వాసాన్ని మరింత బలపరచడం మన బాధ్యత, అని అన్నారు.సమీక్ష అనంతరం యశస్విని రెడ్డి బోరబండ ప్రాంతంలోని కొన్ని బూత్‌లను ప్రత్యక్షంగా సందర్శించి, డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సమానత్వం కోరుకుంటున్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలి, అని పిలుపునిచ్చారు.

## సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ . సైబర్ జాగరుకత దివాస్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి రోజు దేశ వ్యాప్తంగా అనేక మంది సైబర్ నేరగాళ్లు బారిన పడి మోసాలకు గురవుతున్నారనీ,వారి బారిన పడకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్గిఉండమే ఉత్తమ మార్గం అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సైబర్ జాగారుకత దివాస్ సందర్భంగా నల్లగొండ పట్టణం కేంద్రంలోని దీప్తి నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు, సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువగా సులభంగా మోసపోయేది సైబర్ నేరగాళ్ల ద్వారానే అని అన్నారు.కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్దులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవచ్చునని ,సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల విద్యార్థినులకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన %ూబాఖ ఖీ×ూజుూ ఎష్ఙ్యఖయిజూజూ% లో ఫార్వర్డ్ చేస్తున్నారు,ఈ %ఖజూౡ టఅశ్రీవ% ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే బ్యాంక్ అధికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు గమనించి మీ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్వీట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దనీ తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ ఎస్బీ సీఐ రాము,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్.ఐ విష్ణు,మరియు కళాశాల విద్యార్థినులు తదితరులున్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో లంకల దీపక్ రెడ్డి ని గెలిపించండి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు .రాంచందర్ రావు కోరారు



హైదరాబాద్ నవంబరు 6:(లోకల్ గైడ్) గురువారం నాడు వెంగళరావు నగర్ లో బిజెపి కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూరాజకీయాల్లో చేరి డబ్బులు సంపాదిస్తారు అనేది ఏంటో నాకు తెలియదు.. ఎందుకంటే నేను రాజకీయాల్లోకి వచ్చి డబ్బులు పోగొట్టుకున్నాను..ఇక్కడ మాట్లాడిన వారందరూ జూబ్లిహిల్స్ నియోజకవర్గం వెనుకబడిందని అందరూ చెబుతున్నారు.. వీధుల్లో నడవలేని పరిస్థితి.. వీధి లైట్లు వెలగట్లేదు అంటున్నారు.. రోడ్లు దారుణంగా ఉన్నాయి. డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదు. మరి జూబ్లిహిల్స్ నియోజకవర్గం దుస్థితికి కారణం ఎవరంటే సిటీ పరిపాలన చేతుల్లో ఉండే మున్సిపల్ శాఖ ది..మరి ఈ శాఖ మంత్రిగా పదేండ్లు పని చేసిన కేటీఆర్ కే తెలుసు కదా ,ఇప్పుడు రెండేడ్లుగా స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే మున్సిపల్ శాఖ ఉంది కదా.. మరి వీళ్లిద్దరి బాధ్యత కాదా..? ఎందుకు బాధ్యత మరిచారు..?ఈ పనులు చేయకుండా .. నియోజకవర్గం అభివృద్ధి చేయకుండా తాయిలాలతో ఓట్లు అడుక్కుంటున్నారు..టోపీలు పెట్టుకుని ముస్లిం సంతుష్టీకరణతో గెలవాలనుకుంటున్నారు.. అసలు ముస్లింలు వెనుకబడిపోవడానికి కారణం కాంగ్రెస్.. ఇక్కడ ముస్లింలకు ఏమిచ్చారు..? స్కూల్స్ ఇచ్చారా..? ఇండ్లు ఇచ్చారా..? వారికి ఏం ఇవ్వలేదు..కేవలం బుజ్జగింపుతోనే 20శాతం ముస్లిం ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారు..కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలదీ ఇదే ధోరణి..అసలు విషయాలు వదిలేసి ముస్లింలు కబ్రస్థాన్ కోసం స్థలం అడిగితే హిందువుల లొకాలిటీలో ఇస్తారా..?ఇంకో దగ్గర డిఫెన్స్ లాండ్ కేటాయింపులు చేస్తారా..? నీ అయ్య జాగీర్ అనుకుంటున్నావా..? రేవంత్..ఇక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి.. మనం ఎవరికి ఓటువేస్తున్నాం..? ఎందుకు ఓటు వేస్తున్నాం..? ఆలోచించి ఓటు వేయాలి..అసలు హైదరాబాద్ అభివృద్ధికి మూల కారణం.. ఎన్డీఏ..గతంలో ప్రధాని వాజ్ పాయ్ గారు.. చంద్రబాబు కారణంగానే హైదరాబాద్ అభివృద్ధి పథంలో దూసుకెళ్లింది..అప్పటి కేంద్రప్రభుత్వంతో సమన్వయంతో కలిసికట్టుగా చంద్రబాబు.. సైబర్ టవర్స్.. గచ్చిబౌలి ఇలా అభివృద్ధి మొదలైందే వాజ్ పాయ్ గారి సహకారంతో..తర్వాత మిగిలినవారు కొనసాగించినా..మొదలు పెట్టింది మాత్రం ఎన్డీ ఏ హయాంలోనే..అసలు వాస్తవం మత రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్.. మెజారిటీ హిందువులు అవసరం లేదన్నట్లుగా బిహేవ్ చేస్తున్నది కాంగ్రెస్..సీఏఏ అల్లర్ల పేరిట అర్బన్ నక్సల్స్ మతపరమైన అల్లర్లకు కారణమయ్యారు..నరేంద్ర మోదీ సర్కారు వచ్చిన తర్వాతనే ముస్లింలకు ఫ్రీ రేషన్.. ఇండ్ల నిర్మాణం జరిగింది. ముస్లిం మహిళలకు రక్షణ లభించింది.. ఇదంతా బిజెపి వల్లనే తప్ప ఏ ఇతర పార్టీతో కాదు..ముస్లింలకు ఉద్యోగాల కల్పన చేసింది..దేశంలో ఇప్పుడు ఐక్యత అవసరం..ఇలాంటి సమయంలో నువ్వు పాకిస్థాన్ తన్నింది అంటవా..? ఎవరిని తన్నిందో తెలుసా..? మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మిమ్మల్ని తన్నింది..కానీ మోదీ ప్రధానిగా పాకిస్థాన్ ను చావు దెబ్బ తీసిందు..ఇక చివరగా.. మీకు బి జెపి పైసలు ఇవ్వదు కానీ.. వాళ్లు ఎన్నిచ్చినా అన్నీ తీసుకోండి.. పదివేలు కావచ్చు..ఇరవై వేలు కావచ్చు.. తీసుకోండి. ఓటు మాత్రం బిజెపికి వేయండి.. అని పిలుపునిచ్చారు దీపక్ రెడ్డి మాట్లాడుతూ కమలం గుర్తుకే మన ఓటు వేయాలని కోరారు

## విప్లవోద్యమం అంతా త్యాగాల అడుగుజాడలే

### అమరవీరుల స్వప్నాల సాఫల్యం కోసం సమర సంకేతాలవుదాం

### మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : కమ్యూనిస్టు ఉద్యమం అంతా త్యాగాల అడుగుజాడలేనని, వేల మంది రక్తతర్పణలతో ఎర్రజెండాను ఎరుపెక్కించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ములకలపల్లి మండలం ఏనుగు అప్పయ్య నగర్ గ్రామంలో గురువారం జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో వారు పాల్గొని ప్రసంగించారు. కోర్సా రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో వారు మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాలలో ప్రజల కోసం,ఈ దేశంలో ప్రజాతంత్ర,సోషలిస్ట్ విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారన్నారు. భారతదేశంలో వర్గ పీడన, దోపిడీ, కుల వ్యవస్థ మతాలు, మూఢనమ్మకాలు సాంఘిక, రాజకీయ అసమానతలు, ఆర్థిక అంతరాలు పోవాలని, మనిషిని మనిషి పీడించే సమాజం అంతరించి నిండైన, మెండైన ప్రజాస్వామిక సమాజం రావాలని, సోషలిస్ట్ సమాజం స్థాపించాలనే ఆశయాన్ని వారెంచుకున్నారన్నారు. ఆ ఆశయం వెలుగులో వారు యావత్ జీవితాన్ని సమాజ మార్పు కోసం వెచ్చించారని, ప్రజలను కూడగట్టి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారని, పార్టీ అరుణ పతాకాన్ని సమర పతాకంగా నిలబెట్టారన్నారు. నిర్బంధాలను, కుట్ర కేసులను, ప్రభుత్వ, పోలీసు, భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాలను దాడులను ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారన్నారు. రైతు,కూలీ,కార్మిక,విద్యార్థి,మహిళా,యువజ,మేదో రంగాలలో కృషిచేసి ఎందరినో రాజకీయ సిద్ధాంత శీరులుగా తీర్చిదిద్దారు. వారందరికీ వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిద్దాము. వారి ఉన్నత ఆశయాలను ముందుకు తీసుకుపోదామని శపథం చేద్దాం.వారి రాజకీయ,సిద్ధాంత కృషిని,ఆచరణ శీలతను మరింత మెరుగ్గా,కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకొనీ విప్లవ కృషిని,వారి త్యాగరీతిని ఉన్నతంగా కొనసాగిస్తామని అన్నారు.ప్రాణం ఎంతో విలువైనది.జీవితం అత్యున్నతమైనది.తమ ప్రాణం జీవితం కంటే ఎందరో కమ్యూనిస్టు విప్లకారులు సోషలిస్టు ఆశయాన్ని మహోన్నతంగా భావించారని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనమిచ్చే నివాళి అని, వారి బాటలో మునుముందుకు సాగాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెలకం చలమన్న, కారం వెంకటేష్, శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు నుపా సరోజిని, నాయకులు ఊకే అజయ్, ఊకే నారాయణ, మడకం కోశయ్య, మడివి విజయ్, మడకం దేవా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆశా లకు ఫిక్స్డ్ వేతనం18 వేలు నిర్ణయించాలి.

### నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

### ఆశాలకు పనిభారం, టార్గెట్స్ తగ్గించాలి.

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిక్స్18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) నల్గొండ జిల్లా 5వ మహాసభ సుజాత, సునీత ,జయమ్మ ల అధ్యక్ష వర్గంగా జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం కనీస వేతనం26 వేల ఇవ్వాల్సి ఉండగా 9,500/- పారితోషకాలు మాత్రమే ఇస్తూ ఆశాల శ్రమను ప్రభుత్వాలే దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఆశాలకు ఒకే జాబ్ చార్ట్ ఉండాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఎన్ హెచ్ ఎం స్కీము ను బలోపేతం చేయాలని అనేక ఉద్యమాలు ఆశాలు చేశారని మోడీ ప్రభుత్వం మాత్రం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే 18 వేల ఫిక్స్ వేతనం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆశాలు పనిచేయడం లేదని వాళ్ళ పారితోషకాలు తగ్గించాలని చూస్తున్నారని అదే జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇచ్చిన హామీ అమలు కోసం భవిష్యత్తు లో పోరాడుతామని అన్నారు.జిల్లాలో ఆశా వర్కర్లపై తీవ్రమైన పని భారం పెరిగిందని దీంతోపాటు అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.టీవీ స్ఫుటం డబ్బాలు,ఏఎన్ సి టార్గెట్స్, సబ్ సెంటర్ డ్యూటీలు,పల్లె దావకాన లో ఊడ్చే పని,టాయిలెట్ లో నీళ్లు పెట్టడం,ఆన్లైన్ వంటి పనులతో వేధింపులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి మానుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.లెప్రసీ పెండింగ్ బిల్లులు, ఎన్నికల డ్యూటీల డబ్బులు వెంటనే ఇప్పించాలని కోరారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 35 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి మహేశ్వరి కార్యదర్శిగా టి వెంకటమ్మ కోశాధికారిగా ఎద్దుల సునీత తోపాటు 12 మంది ఆఫీస్ బేరర్స్ గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న,జిల్లా నాయకులు,పి సైదులు, అవుట రవీందర్,పోలే సత్యనారాయణ,అద్దంకి నరసింహా,ఆశా యూనియన్ నాయకులు రమావత్ కవిత,బి సౌజన్య, స్వర్ణ, వజ్రమ్మ ప్రేమలత,జ్యోతి, భాగ్యమ్మ మణెమ్మ,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 12న మెగా జాబ్ మేళా

### యువత సద్వినియోగం చేసుకోవాలి

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం : లోకల్ గైడ్ :సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లా నలు మూలల నుండి 10వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్మేళా నిరుద్యోగల పాలిట వరంగా మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరు కావచ్చుని చెప్పారు. కనీసం రూ 13 వేల నుండి మొదలుకుని రూ 10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ముందుగా రిజిస్ట్రేన్ చేయించుకోవాల్సి ఉంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని ఎం ఎల్ ఏ చెప్పారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వీలుకాని వారు కూడా నేరుగా హాజరై స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్మేళాలో పాల్గొనవచ్చని, ఒక్కొక్క అభ్యర్థి కనీసం 5 కం పెనీలు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు అయ్యే విధంగా టోకెన్ పాస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఉద్యోగానికి అభ్యర్థులు ఎంపికైన వెంటనే అక్కడికక్కడే ఆయా కంపెనీలు ఉద్యోగం కల్పిస్తున్నట్లు ఒప్పంద పత్రాలను కూడా ప్రముఖుల చేతుల మీదుగా అందిస్తారని చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాబ్మేళాలో జిల్లాలోని 40 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని, అధికారులు ఇందుకు సంబంధించి ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. అనంతరం జాబ్ మేళా ప్రచార పోస్టర్ను విడుదల చేశారు. తహశీల్దార్ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మురళీధర్, సింగరేణి ఎస్ ఓ -2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, జాబ్ మేళా కో-ఆర్డినేటర్ చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డిఓ మధు, కార్పోరేషన్ కమీషనర్ సుజాత, డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గుర్తింపు సంఘం నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, జి వీరస్వామి, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వానాకాలం సీజన్లో పండించిన ధాన్యం కొనుగోలులో రైసు మిల్లర్లు సహకరించాలి.

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).ఈ వానకాలం సీజన్లో పండించిన ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా ,చిట్యాల మండలం, వట్టిమర్తి గ్రామంలో ఉన్న సిద్ధార్థ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.



కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్ కు వచ్చే ధాన్యం వివరాలను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని లారీలు వచ్చాయని? తేమశాతం, ఇతర నాణ్యత ప్రమాణాల వివరాలను యాజమాన్యం ద్వారా అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా గడిచిన వారం, పది రోజుల్లో ధాన్యం రైస్ మిల్లులకు రాలేదని, ప్రస్తుతం వర్షాలు లేనందున, తెరిపి ఇచ్చినందున మిల్లులకు ధాన్యం వస్తున్నదని ,అందువల్ల వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు అన్ లోడ్ చేసుకునే విధంగా రైస్ మిల్లర్లు సహకరించాలని కోరారు.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, ముఖ్యంగా స్థలం, హమాలీలను సంసిద్ధంగా ఉంచుకొన్నట్లైతే తెచ్చిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులలో దించుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యాన్ని దించుకోవడంలో ఆలస్యం చేయవద్దని, ఒకవేళ వర్షం వస్తే మళ్ళీ తడిచిపోయేందుకు అవకాశం ఉందని ఆమె తెలిపారు.ఒవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్ ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమా

### ఇకనుండి రాజకీయ పతనం మొదలైంది

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్ నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనకు దిగారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 10,500 కోట్ల రూపాయలకు చేరుకున్నా, ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై పరోక్ష దాడి అని తీవ్రంగా విమర్శించారు.ఆయన



పేర్కొన్నదేమనగా, గత మూడు రోజులుగా అనేక డిగ్రీ కళాశాలలు మూతపడినా ప్రభుత్వం కనీసం స్పందించలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆకాష్ నాయక్ మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్న ప్రభుత్వం, విద్యార్థుల సమస్యల పట్ల మాత్రం అసమర్థత ప్రదర్శిస్తోందని విమర్శించారు.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించడం, రాష్ట్ర యువతను నిరాశలోకి నెట్టే దిశగా ఉంది. వెంటనే విద్యా వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు ప్రారంభించాలి. లేకపోతే రానున్న రోజుల్లో విద్యార్థి సమాజం తగిన గుణపాఠం చెబుతుంది అని ఆకాష్ నాయక్ హెచ్చరించారు.ఈ ఆందోళనలో పాల్గొన్న నాయకుల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్ రాథోడ్, అనిల్ నాయక్, పవన్ నాయక్, మనోజ్, గణేష్, మాణిక్యం, మహేష్ తదితరులు ఉన్నారు.

## బూరుగడ్డ తండకు మంచినీటి సరఫరా ప్రారంభం



( పయనించే సూర్యుడు నవంబర్ 6 షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ నరేందర్ నాయక్ ).(లోకల్ గైడ్)ఫరూక్నగర్ మండలం కడియాలకుంట తండ పరిధిలోని బూరుగడ్డ తండాలోని అంజనేయ స్వామి గుడి, శివాలయం వద్ద గ్రామ మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ తన సొంత ఖర్చులతో నిర్మించిన బోరు బావి నుండి మంచినీటి సరఫరాను పైప్లైన్ ద్వారా తండకు మంచినీటి అవసరాల కోసం పైప్లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో తండకు అవసరమయ్యే నీటిని సరఫరా చేయడం జరుగుతుందని దీంతో తండా ప్రజల యొక్క మంచి నీటి అవసరాలు తీరుతాయని గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ జంగయ్య మరియు మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ మరియు రాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం పక్కా

### బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్న ప్రజలు

### జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికల హెూరు బీఆర్ఎస్ జోరు

**రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదు**

**హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం**

**జూబ్లీహిల్స్ రహమత్ నగర్ ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం పక్కా అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ రహమత్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



ప్రజలందరూబీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. జూబ్లీహిల్స్ లో ఎన్నికల హెూరు బీఆర్ఎస్ జోరు కొనసాగుతుందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల సమయంలో హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇంటింటి ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా మా ఓటు కారు గుర్తుకే అని ప్రజలు స్వచ్ఛందంగా చెబుతున్నారని, ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో పాటు షాద్ నగర్ నియోజకవర్గ మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ దుగ్గొండిలో గురువారం సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుగ్గొండి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్. రణధీర్ హాజరై, విద్యార్థులకు సైబర్ భద్రతపై విలువైన సూచనలు చేశారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు ఇంటర్నెట్, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్త తీసుకోవాలని, అపరిచిత లింకులు క్లిక్ చేయకూడదని, సైబర్ నేరాల నుంచి మనకు మనమే రక్షించుకోవాలని ఆయన సూచించారు.సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే పోలీసులకు సమాచారం అందించడానికి 1930 నెంబర్ కు కాల్ చేయాలని విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులు సైబర్ క్రైమ్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవడంలో ఆసక్తి చూపించారని పాఠశాల చైర్మన్ రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రవి,డైరెక్టర్ బత్తిని కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ స్రవంతి బోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో షాద్ నగర్ చౌరస్తాలో నిరసన



( లోకల్ గైడ్ షాద్ నగర్ )పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ 8500 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ... విద్యార్థులకు గత ఆరు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయలేకపోవడం సిగ్గుచేటు... గత నాలుగు రోజులుగా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మరియు ఇంజనీరింగ్ కాలేజీలు స్వచ్ఛందంగా బంధు చేసుకొని ఉన్న కనీసం ప్రభుత్వం వారితో చర్చలు జరుపకపోవడం బాధాకరం... ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కాలేజీ యజమాన్యాలతో చర్చలు జరిపాలని వారు అన్నారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిల్,సాయి,బన్నీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### - వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య



వరంగల్ ( లోకల్ గైడ్ ) : సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వర్ధన్నపేట ఏసీబీ అంబటి నరసయ్య అన్నారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని లోని పుస్కోస్ హై స్కూల్, ఇల్లంద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వర్ధన్నపేట ఎస్సై సాయిబాబా ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉంటేనే దేశ భవిష్యత్తు మారుతుందని డ్రగ్స్,మద్యం లాంటి ఇతర వ్యసనాలను అలవాటు చేసుకొని భవిష్యత్తు ను నాశనం చేసుకోవొద్దని అన్నారు.స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఇంట్లో సైబర్ నేరల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఇంట్లో ఫోన్ వినియోగిస్తున్న కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా పై అవగాహన అవసరం అని అన్నారు.ఉన్నత చదువుపై దృష్టి పెట్టి జీవితాన్ని మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ఫసియుద్దీన్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆరోగ్య సేవలపై సీఆర్ఎం బృందం సమీక్ష

### జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర బృందం



కొత్తగూడెం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం సిఆర్ఎం (కామన్ రివ్యూ మిషన్) బృందం జిల్లా ఆరోగ్య కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య వ్యవస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, వైద్య సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఆర్ఎం బృంద సభ్యులు డా గురిందర్ బీర్ సింగ్ %-% అడ్వైజర్ సీ పీ సీ పీ హెచ్ సీ ఎన్ హెచ్ ఎస్ ఆర్ సీ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, ముఖ్యంగా మాతా%-%శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, వైద్య సదుపాయాల మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆరోగ్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని బృందం అభిప్రాయపడింది. సీఆర్ఎం బృందం జిల్లాలో ఐదు రోజులపాటు పర్యటించి, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్) కొత్తగూడెం, ఎంసీహెచ్ ఈ రామవరం, ఏరియా ఆసుపత్రి భద్రాచలం, సి హెచ్ సి చర్ల, ఇల్లందు, గుండాల, ఎస్ఎన్పురం, సుజాతనగర్, యుపిహెచ్ సి శేఖర్ బంజరా, రామవరం, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లు లచ్చగూడెం, ముత్తాపురం, నమిడిగూడెం, ధన్బాద్, చాతకొండ, తెగడ, దానవాయిపేట తదితర ఆరోగ్య కేంద్రాలు, అలాగే టీ హబ్ కొత్తగూడెం, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, క్రిటికల్ కేర్ బ్లాక్ కొత్తగూడెం కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సేవలను పరిశీలించింది. బృంద సభ్యులు తమ పరిశీలన వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు. వైద్య సిబ్బందికి తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ సిఆర్ఎం బృందం చేసిన సూచనలను సత్వరమే అమలు చేయాలని, జిల్లా ఆరోగ్య సేవల నాణ్యతను మరింత బలోపేతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు, వైద్య సేవల సులభ ప్రాప్యత, మరియు అన్ని స్థాయిల్లో సమన్వయం కలిగి కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన సూచించారు.జిల్లా ఆరోగ్య సిబ్బంది కృషితో జిల్లా ఆరోగ్య వ్యవస్థ మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కొత్త ప్రమాణాలు సాధించాలన్నదే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. సిఆర్ఎం బృందంలో, డా. బి. వెంకట శివారెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏఐఐఎంఎస్ మంగళగిరి, డా. అజయ్ పాండే అసిస్టెంట్ ప్రొఫెసర్ పీఆర్సీ లక్నో, డా. అంకిత కాంకర్య అసిస్టెంట్ ప్రొఫెసర్ పీ జీ ఐ ఎం ఈ ఆర్ చండీగఢ్, డా. అనర్ సింగ్ డాకర్ సీనియర్ కన్సల్టెంట్ ఎన్ హెచ్ ఎం పాలసీ ఎం వో హెచ్ ఎఫ్ డబ్ల్యూ, డా. కల్పనా భవానియ సీనియర్ కన్సల్టెంట్ పీహెచ్ ఏ ఎన్ హెచ్ ఎస్ ఆర్ సీ సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయలక్ష్మి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సైదులు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మధువరన్, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
శుక్రవారం -07- నవంబర్-2025

# కరాటే విద్యార్థులకు మెడల్స్ అందజేసిన ప్రిన్సిపాల్ తులసి

అభినందించిన మాస్టర్ సాయినాథ్ యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఇటీవల జరిగిన పలు జాతీయ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచిన షాద్నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులకు ఈరోజు స్కూల్ ప్రిన్సిపల్ తులసి మేడం చేతుల మీదుగా సర్టిఫికెట్ మరియు మెడల్స్ ను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తులసి మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు కరాటే కూడా నేర్చుకోవాలని ముఖ్యంగా బాలికలు కరాటే నేర్చుకోవడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని దాని ద్వారా విద్యార్థులు చదువులపై కూడా దృష్టి పెట్టగలరని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు కరాటే లో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు నా తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ అంగన్వాడీ రూపకల్పనలో భాగస్వామ్యం అవ్వండి

జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ పిలుపు




కొత్తగూడెం : లోకల్ గైడ్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలను ఆధునికంగా, సురక్షితంగా, పిల్లల స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో "మోడల్ అంగన్వాడీ డిజైన్ ఛాలెంజ్" కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రస్తుత అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించినప్పుడు, సౌకర్యాలు, భద్రత, సౌందర్యం, ప్రాప్యత మరియు పర్యావరణ స్థిరత్వం వంటి అంశాలలో మెరుగుదలకు విస్తృత అవకాశాలు ఉన్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య కోసం అంగన్వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే ఈ డిజైన్ ఛాలెంజ్ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు. డిజైన్ రూపకల్పనకు మొత్తం వ్యయం రూ.12 లక్షల నుండి రూ.20 లక్షల మధ్య (కన్సల్టెన్సీ ఫీజులతో సహా) ఉండాలని సూచించారు. బిల్ట్అప్ ఏరియా సుమారు 600 చదరపు అడుగులు ఉండి, ఆట స్థలం, అధ్యయన ప్రాంతం, వంటగది, నిల్వ గది మరియు టాయిలెట్ వంటి అన్ని అవసరమైన సదుపాయాలు కలిగి ఉండాలని చెప్పారు. అలాగే ఈ డిజైన్ 30%–%40 మంది పిల్లలు మరియు 10 మంది పెద్దలు సౌకర్యవంతంగా ఉపయోగించ గల విధంగా ఉండాలని సూచించారు. డిజైన్ సమర్పించే ఆర్కిటెక్టులు మరియు కన్సల్టెంట్లు ప్రాజెక్ట్ రూపకల్పనతో పాటు అమలు దశలో సాంకేతిక సహకారం అందించగల సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపికైన ఉత్తమ డిజైన్ జిల్లాలోని ఇతర అంగన్వాడీ కేంద్రాలకు నమూనా ప్రాజెక్టుగా ఉపయోగించ బడుతుందని తెలిపారు. డిజైన్ ప్రతిపాదనలను 2025 నవంబర్ 12 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించవలసి ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల ఆర్కిటెక్టులు తమ ప్రతిపాదనలు %ఇశీశ్రీశ్రీవఙశీతీ–ఎం‌ఎవ్‌వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీఙ.ఱఅ% అనే ఇమెయిల్కి పంపవచ్చని తెలిపారు. సమర్పించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల సాంకేతిక నిపుణులతో కూడిన కమిటీ పరిశీలించనుంది. మూల్యాంకన సమయంలో కార్యాచరణ, ఆవిష్కరణ, స్థానిక పదార్థాల వినియోగం, ఖర్చు సమర్థత, స్థిరత్వం మరియు ప్రతిరూపణ సాధ్యత వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు. కమిటీ తీసుకునే నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది. జిల్లాలోని చిన్నారుల అభివృద్ధి, భద్రత, సృజనాత్మక వాతావరణం మరియు విద్యా నాణ్యత పెంపు కోసం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యమైందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్య భావనతో ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు, డిజైన్ నిపుణులు ఈ డిజైన్ ఛాలెంజ్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జిల్లాలో ఆవిష్కరణాత్మక దృక్పథానికి దోహదం చేసి, చిన్నారుల కోసం సురక్షితమైన స్ఫూర్తిద మరియుుయకమైన నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించడంలో మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ గాన్ రాజస్థాన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నీరుడు దయాకర్ రెడ్డి నియామకం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో గాంధీజీ విజ్ఞానాన్ని విశ్వవ్యాప్తంగా విస్తృతపరచడానికి రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా గాంధీజీ భావజాలం పట్ల అపారమైన నిబద్ధత, సామాజిక సేవా ప్రవృత్తి , ప్రజాసేవా నిత్యకృషి వలుడైన నల్గొండ జిల్లాకు చెందిన "నీరుడు దయాకర్ రెడ్డి"కి తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి హైదరాబాద్, గాంధీ భవన్ లోని సంస్థ కేంద్ర కార్యాలయంలో అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నీరుడు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ యొక్క సిద్ధాంతాలు నేటి తరానికి ఎంతో అవసరమని ముఖ్యంగా సహజ వనరులను సంరక్షించుకుంటూ, సత్యం, అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు జీవించినట్లైతే దేశం శాంతియుతంగా, సుస్థిర అభివృద్ధి చెందుతుందని భావించి ఈ బాధ్యతను తీసుకుంటున్నాన ని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ,యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కాలసాని సంజయ్ రెడ్డి ,ప్రచార కార్యదర్శి కే సుభాష్ చంద్ర, విగ్రహాల కమిటీ వైస్ ప్రెసిడెంట్ పి శ్రీనివాస్ గౌడ్ ,యువజన విభాగం ఉపాధ్యక్షులు వి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కొండరెడ్ల విభాగంలో కొండరెడ్ల అధికారిగా (పీవీటీజీ) భూక్య గన్య నియామకం



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో కొండరెడ్ల విభాగంలో కొండరెడ్ల అధికారిగా (పీవీటీజీ) భూక్య గన్య నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ములకలపల్లి మండలం తహసీల్దారుగా పని చేస్తున్న ఆయనను భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో కొండరెడ్ల విభాగం ఖాళీగా ఉన్న పోస్టులో కొండరెడ్ల గిరిజనుల సంక్షేమ అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినందున ఐటీడీఏ కొండ రెడ్ల విభాగం అధికారిగా బాధ్యతలు తీసుకున్నానని, మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజనుల కుటుంబాలకు నా వంతు సహకారం అందించి వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం వాకింగ్కు వచ్చే ప్రజలను కలిసి సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీస్ అధికారులు సూచించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు గురువారం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో స్థానిక అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించారు. సైబర్ మోసగాళ్లు ఫోన్ కాల్స్,సోషల్ మీడియా,ఆన్లైన్ ట్రేడింగ్,ఫేక్ లింక్స్ ద్వారా మోసాలు చేస్తున్నారని,అనుమానాస్పద లింక్స్ పై క్లిక్ చేయవద్దని,వ్యక్తిగత బ్యాంకు వివరాలు,ఓటిపి,ఆధార్ వంటి సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. ఎటువంటి సైబర్ మోసం జరిగినా వెంటనే1930 నంబర్కు కాల్ చేయాలని లేదా వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**మహిళల రక్షణకు షీటీం..**

విద్యార్థినులు,మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న వెంటనే షీ టీం అధికారులకు తెలియజేయాలని ఎస్సై బిక్కులాల్ తెలిపారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతు వేధింపులు,చీటింగ్,సైబర్ మోసాలు,ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరిగితే వెంటనే డయల్100లేదా షీటీం హెల్ప్లైన్ నంబర్ 8712670565కు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రత కోసం షీటీం అందుబాటులో ఉందని,ప్రతి మహిళ భద్రతను పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటుందని తెలిపారు. షీటీం మహిళా సంరక్షణ కోసం పాఠశాలలు,కళాశాలలు,బస్ స్టాండ్ లు,మార్కెట్ ప్రాంతాల్లో పర్యవేక్షణ చేస్తుందని,ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని కోరారు. ప్రతి విద్యార్థిని తమ హక్కులు,భద్రత గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సయ్య,ఎ.ఎస్ఐ సునీత,మహిళా కానిస్టేబుల్ రమ, కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల రోడ్డుపై బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి వికారాబాద్ పట్టణంలో శ్రద్ధాంజలి ర్యాలీలు

– మిర్జాగూడ వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు

– విద్యార్థి సంఘాలు కుల సంఘాలు వైద్యులు ఉపాధ్యాయ సంఘాలు

– వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



లోకల్ గైడ్ తెలంగాణ, వికారాబాద్ జిల్లా :చేవెళ్ల మిర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కోల్పోయిన వారికి నివాళులు అర్పించి రోడ్లను పునర్నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని బిజెపి మాజీ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖరరెడ్డి డిమాండ్ చేశారు. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజల ప్రాణాల్లో ప్రతిరోజు రోడ్లమీద పోతున్న ప్రభుత్వాలు మాత్రం మౌనం ఉండడం సరి కాదని ఆయన హెచ్చరించారు రోడ్ల పున్న నిర్మాణ తక్షణమే రోడ్డు పనులను చేపట్టాలని మన్నెగూడ నుండి అప్ప జంక్షన్ వరకు రోడ్డు పనుల మరమ్మతులను చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమం కొనసాగుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు విద్యార్థినిలు మరియు మెడికల్ మరియు డెంటల్ కాలేజ్ విద్యార్థులు, ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీకాంత్, భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, మరియు సదానంద రెడ్డి, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల అధ్యక్షులు ఎర్ర అమర్నాథ్, ప్రశాంత్ ఎమ్మార్పీఎస్ నాయకులు,బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ ప్రవీణ్ రెడ్డి మోహన్ రెడ్డి శివరాజ్ శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సా ముండా గిరిజన వీరుడు ఆయన జయంతి ఘనంగా నిర్వహించాలి

కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ మహేష్ ఠాకూర్




భద్రాచలం : లోకల్ గైడ్ :గిరిజనుల హక్కుల కోసం పోరాటం జరిపిన భగవాన్ బిర్సా ముండా భారత స్వతంత్ర పోరాటంలో అత్యంత ప్రాముఖ్యమైన గిరిజన నాయకుడని,నవంబర్ 15న "జనజాతి గౌరవ దివస్" ( ట్రైబల్ ప్రైడ్ డే) చాలా ఘనంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ మహేష్ ఠాకూర్ అన్నారు. గురువారం నాడు బిర్సా ముండ జయంతి ఉత్సవాల నిర్వహణపై న్యూఢిల్లీ శాస్త్రి భవన్ నుండి దేశంలోని అన్ని రాష్ట్రాల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఐటీడీఏ భద్రాచలం నుండి ఐటీడీఏ పిఓ రాహుల్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రెటరీ మహేష్ ఠాగూర్ మాట్లాడుతూ బిర్సా ఇన్స్టిట్యూట్, బిర్సా జూ, బిర్సా ముండా ఎయిర్పోర్ట్ వంటి అనేక సంస్థలు ఉన్నాయని,భగవాన్ బిర్సా ముండా, గిరిజనుల గర్వకారణం, భారతదేశ మట్టిలో నాటిన స్వాతంత్ర్య జ్యోతి అని,అన్ని విద్యాసంస్థల్లో బిర్సా ముండా వేడుకలు నవంబర్ 1 నుండి నవంబర్ 15 వరకు నిర్వహించ వలసి ఉంటుందని, ఈ కాలంలో యోగ, క్రీడలు, ప్రార్థన, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీ, వ్యాసరచన పోటీ వంటి కార్యక్రమాలను ప్రతిరోజూ ఒక్కటి చొప్పున నిర్వహించాలని, ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల ఫోటోలు తీసి గ్రూప్లో పెట్టాలని, ఆ ఫోటోలను కమిషనర్ బిర్సా ముండా ఆదిప్రసారన్ పోర్టల్లో అప్లోడ్ చేయబడతాయని అన్నారు. ప్రతి సంస్థ ఒక ఫ్లెక్సీ బ్యానర్ తయారు చేసి, దాని ఫోటోను కూడా గ్రూప్లో పోస్ట్ చేయాలన్నారు, జయంతి వేడుకల సందర్భంగా క్రింది కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. గిరిజన మహోత్సవంనృత్య పోటీ, వ్యాసరచన పోటీస్వాతంత్ర్య సమర యోధులకు పుష్పాంజలి, ఆరోగ్య శిబిరం క్విజ్ పోటీ, వృక్షారోపణ కార్యక్రమం, గాన పోటీ ప్రతి సంస్థ ప్రతిరోజు ఒక కార్యక్రమానికి సంబంధించిన ఫోటోను పంపవలెనని, ఇవి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్ సీటీడబ్ల్యూ కార్యాలయం నుండి వచ్చిన సూచనలు. వీటిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

# మక్తా మహబూబ్ పేట్ రోడ్ అక్రమంగా కబ్జా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు





గైడ్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్లో మక్తా మహబూబ్ పేట్ గ్రామం నుండి దీప్తిశ్రీ నగర్, మదీనాగూడ మెయిన్ రోడ్కు వెళ్ళే రోడ్డును ఆక్రమించిన భూకబ్జాదారు లు ఆక్రమించారు. స్థానిక కాలనీ వాసులు, గ్రామస్తులు మక్త ప్రభుత్వ పాఠశాల సమీపంలో నిర్మించిన ఫెన్సింగ్, గోడ, కంటైనర్తో రోడ్ బ్లాక్ చేయబడిందని, అధికారులు స్పందించి రోడ్డు పునరుద్ధరించాలంటూ పిర్యాదు చేశారు. ఈ రోడ్ 100 సంవత్సరాలుగా వాడుకలో ఉంది, గతంలో జీహెచ్ఎంసి 2 కోట్లతో సీసీ రోడ్ అభివృద్ధి చేసింది. అక్రమ కబ్జాదారుల చర్యల వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, తగిన చర్య తీసుకోవాలని బస్తివాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆర్య కేఫ్ నూతన హెూటల్ ను పార్లమెంట్ సభ్యురాలు డి కే అరుణ ప్రారంభోత్సవం చేశారు



. హైదరాబాద్ నవంబర్ 6 : (లోకల్ గైడ్ ప్రతినిధి)ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మల్కాజ్గిరి లోకసభ సభ్యుడు ఈటెల రాజేందర్ కంటోన్మెంట్ శాసన సభ్యులు గణేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ రుచికరమైన వంటల కోసం



ఆర్య కేఫ్ ను సంప్రదించాలని సౌత్ ఇండియా బ్రేక్ ఫాస్ట్ ఫుడ్ ఇక్కడ లభిస్తాయని అలాగే వెజిటేరియన్ నాన్ వెజిటేరియన్ లభిస్తాయని ఆమె తెలిపారు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శైలేంద్ర , విశాల్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నేరాలపై అవగాహన సదస్సు




శంషాబాద్ బీనవంబర్ 6 (లోకల్ గైడ్): నేరాల పై గురువారము విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సైబరాబాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా శంషాబాద్



అడిషనల్ డిసిపి పూర్ణచంద్ర గారి ఆధ్వర్యంలో కాచారం గ్రామ పరిధిలో గల వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు సైబర్ క్రైమ్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నందు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్, ఇన్స్పెక్టర్లు నరేందర్ రెడ్డి , బాలరాజ, దుర్గ ప్రసాద్ , సాదత్ అలీ, ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో సైబర్ జాగృతి దివస్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆధునిక ప్రపంచంలో రోజురోజుకుపెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా ఉచితం,ఉత్తమ ఆఫర్ల వెనుక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాలని బెల్లంపల్లి వన్ టౌన సిఐ కె శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సైబర్ నేరగాళ్లు ప్రతిరోజు కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని,పోలీసులు ప్రజల భద్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యక్తిగత అప్రమత్తత చాలా అవసరమని తెలిపారు. లాటరీ లేదా పెద్ద మొత్తంలో డబ్బు గెలుచుకున్నారని చెప్పే నకిలీ ఆఫర్లను నమ్మవద్దని,ఇలాంటి వాటి వెనుక వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు కాజేసే ఉద్దేశ్యమే ఉంటుందన్నారు. మేము సిబిఐ,పోలీసులం మాట్లాడుతున్నాం అని చెప్పే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పోలీసుల డిపి పెట్టుకుని వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విధ్యార్థులు విద్యార్థి దశలో ఎలాంటి దురలవాట్లకు,నేరాలకు పాల్పడకుండా చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని సూచించారు. అనంతరం ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలను,జరుగుతున్న విధానం,వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న నీటి పారుదల వివరాల గణాంక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : చిన్న నీటిపారుదల గణాంక వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, 7వ చిన్న నీటి పారుదల గణాంక నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న నీటిపారుదల కింద వచ్చే సహజ, మానవ నిర్మిత బోర్లు, బావులు, చెరువులు, కుంటలు, కాలువలు, తదితర వివరాలన్నింటినీ పకడ్బందీగా సేకరించాలని అన్నారు. ఈ సర్వే నిర్వహణ కొరకు గ్రామీణ స్థాయిలో జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులను ఎన్యుమరేటర్లుగా నియమించాలని అన్నారు. వివరాల నమోదుకు సంబంధించి నిర్దేశించిన అప్లికేషన్ గురించి సర్వే అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని వివరించారు. చిన్న నీటిపారుదల వివరాలన్నింటిని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అన్నారు. ఈ వివరాలు ప్రభుత్వాలకు పాలసీలు రూపొందించడంలో తోడ్పడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోష్, ఫోస్కో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

పోష్ చట్టం, ఫోస్కో చట్టాలపై

అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్




ఖమ్మం: లోకల్ గైడ్ :పోష్ చట్టం-2013, ఫోస్కో చట్టం-2012 చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్ లకు పోష్ చట్టం 2013, ఫోస్కో చట్టం 2012 చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఉద్యోగ స్థలాల్లో మహిళలు రక్షణ కలిగి ఉండేందుకు 'పోష్ చట్టం' రూపొందించబడిందని, లైంగిక వేధింపులకు



గురైన మహిళలు ఫిర్యాదు చేసేందుకు అంతర్గత కమిటీలు, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు.లైంగిక వేధింపుల సంఘటన జరిగిన 90 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని, చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తే సంస్థలకు జరిమానా విధించబడుతుందని వివరించారు.పిల్లలు లైంగిక వేధింపులకు గురి కాకుండా రక్షించేందుకు 'పోస్కో చట్టం' రూపొందించా రని, దీని క్రింద పిల్లలపై లైంగిక వేధింపులు, దాడి, పోర్నోగ్రఫీ వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉండడం, బాధిత పిల్లలకు వైద్య, మానసిక, విద్యా సహాయం అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, జిసిడిఓ తులసి, ఏపీవో శ్రీనివాస్, బాలల సంరక్షణ జిల్లా కోఆర్డినేటర్ సమ్రీన్, జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ పోలీసులు, ఎస్ఓటి బృందం

## ఇంటర్‌స్టేట్ ఏండిఏంఏ గాంజా నిందితులని పట్టుకున్న పోలీసులు



సైబరాబాద్, ,(లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలో నార్ల తరహా మాదకద్రవ్యాల సరఫరా మంత్రాలపై పెద్ద దాడిలో, రాజేంద్రనగర్ పోలీసులు, ఎస్ఓటి రాజేంద్రనగర్, మాదాపూర్ జోన్ బృందంతో కలిసి ఏండిఏంఏ18 గ్రాములు, గాంజా 130 గ్రాములు, సరఫరా చేసే ఇంటర్‌స్టేట్ నెట్‌వర్క్‌ను సదరు ఆపరేషన్ ద్వారా పట్టుకున్నారు. సరఫరా చేసే నిందితులు, సంగాది సంతోష్ (26), గాంధీ సందీప్ (23), కందేపల్లి శివ కుమార్ (23) వాడుకదారులు, పలాక సాయి బాబు (25), కోతా విషాల్ రెడ్డి (28), ప్లిశెట్టీ సమీర్ (24) ప్రస్తుతం పరారీలో పరారీలో ఉన్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా గుర్తించబడిన వ్యక్తి సరఫరాదారులను హైదరాబాదుకు ఏండి ఏంఏ గాంజాతో పంపించేవారిని సమన్వయం చేశారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు ఏండిఎంఏ 18 గ్రాములు, గాంజా130 గ్రాములు, మొబైల్ ఫోన్లు5. అరెస్ట్ వారిని రిమాండ్ తరలించారు. పరారీలో ఉన్న వ్యక్తిని పట్టుకోవడానికి పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఎస్ఓటి రాజేంద్రనగర్ పోలీసులు, బృందాల సమన్వయం, తక్షణ చర్యలతో మాదకద్రవ్య నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారు.

# క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అట్టహాసంగా 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభం.



నిర్మల్ : లోకల్ గైడ్ :క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సోన్ మండలంలోని లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని, తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలో 11వ రాష్ట్ర జోనల్ లెవెల్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ 2025- 26 క్రీడా పోటీల కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జోన్ పరిధిలో నాలుగు జిల్లాలకు చెందిన 1190 మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడా స్ఫూర్తిని నిలబెడుతూ, ఆటల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జీవితంలో గెలుపోటములు సహజమని, ఓడినవారు నిరాశ చెందకుండా గెలుపు కోసం మళ్లీ ప్రయత్నిస్తూ, గెలుపొందిన వారు మరింత మంచి ఫలితాలు సాధించేలా పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని వివరించారు. బాలికలు, బాలురితో సమానంగా విద్యార్థి దశ నుంచే క్రీడలను జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాలలో పైచేయి సాధిస్తున్నారని తెలిపారు. ఇటీవలి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ విజేతగా భారత దేశ మహిళా జట్టు నిలవడం ఉదహరిస్తూ, బాలికలు క్రీడలను కెరీర్ గా ఎంచుకోవాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకుంటూ క్రీడల్లో పాలుపంచుకోవాలని తెలిపారు. క్రీడల్లో భాగస్వామ్యం అవ్వడం ద్వారా పొందిన ధ్రువీకరణ పత్రాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులువు అవుతుందని చెప్పారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో చదువును ఆపవద్దని, ఉన్నత చదువులు చదివిన వారికి ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ విషయాలు విద్యార్థులకు తెలియజేసేలా పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలలో పాల్గొనబోయే విద్యార్థులకు, కార్యక్రమ నిర్వాహకులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, క్రీడల్లో పాల్గొనబోయే విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆటలు ఆడాలని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. గతంతో పోలిస్తే క్రీడల్లో బాలికల భాగస్వామ్యం పెరిగిందని తెలిపారు. సీఎం కప్ పోటీలలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని, గతంలో ఎన్నడూ లేని విధంగా పతకాలు సాధించాలని గుర్తుచేశారు. అంతకుముందు క్రీడ పోటీల్లో



పాల్గొనబోయే వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు, ఎన్ సి సి పరిచయ కవాతును నిర్వహించారు.జాతీయ జెండా, కార్యక్రమ జెండాలను కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. నిర్వాహకులు కలెక్టర్ అధికారులకు జ్ఞాపికలను అందజేశారు ఆ తర్వాత తొలి రోజు నిర్వహిస్తున్న క్రీడలలో పాల్గొంటున్న విద్యార్థులను పరిచయం, చేసుకొని వాలీబాల్ ఆడటం ద్వారా క్రీడా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డిఐఈఓ పరశురాం, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ మల్లేష్, ఇతర అధికారులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు.

# శ్రీ మిత్రకళా నాట్య మండలి పౌరాణిక నాటక ప్రదర్శన

**-అధ్యక్షులు మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, నంది అవార్డు గ్రహీత వి.నారాయణ చారి ఆధ్వర్యంలో**

**-మహబూబ్ నగర్ వారిచే త్యాగరాయ గాన సభలో**

**-శ్రీకృష్ణ రాయబారం నవంబర్ 10న నాటక ప్రదర్శనకు అందరు ఆహ్వానితులే**



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శ్రీ మిత్రకళ నాట్యమండలి మహబూబ్ నగర్ వారిచే 2025 నవంబర్ 10 న రాష్ట్ర స్థాయి శ్రీ మిత్ర కళానాట్య మండలి, త్యాగరాయ గానసభతో కలిసి, ప్రతిష్టాత్మక పౌరాణిక నాటకం ప్రదర్శనను నిర్వహించనుంది. ఈ ప్రత్యేక కార్యక్రమం 2025 నవంబర్ 10, సోమవారం సాయంత్రం 5.00 గంటలకు శ్రీకృష్ణరాయబారం నాటకం ప్రదర్శన జరుగనుంది. కళాభిమానులు, సాంస్కృతిక అభిరుచిని కలిగిన యువత, స్థానిక ప్రముఖులు, పౌరులు ఈ ప్రత్యేక సందర్భానికి ఆహ్వానితులు. నాటక ప్రదర్శనలో తెలుగు పురాణాలలోని కథానాయిక లు, వీరులు, దేవతల గాథలు ప్రత్యక్షంగా చూపించబడతాయి. శ్రీ మిత్ర కళానాట్య మండలి తెలిపినట్లుగా, ఈ కార్యక్రమం కేవలం నాటకం మాత్రమే కాక, యువతకు సాంస్కృతిక వారసత్వం, సాహిత్యంపై ప్రేమ, సంగీత, నృత్య కళలకు ప్రోత్సాహం అందించడానికి కూడా ఒక వేదికగా ఉంటుంది. కళానాట్య మండలి, ప్రేక్షకులను సమయానికి హాజరై, నాటక ప్రదర్శనను సుసంపన్నంగా చేయడానికి ఆహ్వానిస్తోంది. ఈ కార్యక్రమం స్థానిక మీడియా, కళారసికులు, ప్రముఖుల గమనానికి దారితీస్తుంది. ప్రత్యేక ఆహ్వానంకు ప్రతి ఒక్కరు ఈ సాంస్కృతిక వేడుకలో పాల్గొని, తెలుగు నాటక కళ, పౌరాణిక గాథలను ప్రత్యక్షంగా ఆస్వాదించవచ్చు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు




నిర్మల్ : లోకల్ గైడ్ :కుబీర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్టిఐ సామాజిక కార్యకర్తల ఫోరం తెలంగాణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరి సయ్యద్ కలీం సమాచార హక్కు చట్టం పై పూర్తిస్థాయి అవగాహనతో సమాజాన్ని మార్చగలిగే సత్తా విద్యార్థులకు ఉందని పేర్కొన్నారురాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రాథమిక హక్కులు మానవ హక్కుల పై పూర్తిస్థాయి అవగాహనతో ఉండి ప్రభుత్వ కార్యాలయాల ద్వారా సమాచారం ఎలా సేకరించాలి అనే దాని పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు కళాశాల ప్రిన్సిపల్ పాలడుగు సునీల్ కుమార్ నిర్మల్ జిల్లా ప్రచార కార్యదర్శి ఎం నవీన్ సారంగాపూర్ మండల బాధ్యులు సయ్యద్ ఆబిద్ అలీ అధ్యాపకులు సూర్య విజయభాస్కర్ రమేష్ ఉమాదేవి రమ్య హనుమంత్ రావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలి.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లాలోని అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ (డిఎల్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని చెప్పారు. మెరుగైన వసతుల కల్పన ద్వారా అటవీ ప్రాంత ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్లా కేంద్రానికి, మండలానికి కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి తమ పరిధిలో ఉన్న అటవీ అధికారులు శాఖాపరమైన అనుమతులు వీలైనంత త్వరగా ఇవ్వాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ, పివిటిజి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అడ్డంకులను తొలగించాలని అన్నారు. అవసరమైతే రెవెన్యూ, అటవీ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎఫ్ఓ నాగినిభాను, ఆర్డిఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, ఏడి సర్వే %డ% ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం

-కఠిన ఆదేశాలు జారీచేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి): జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ గురువారం విక్టోరియా మెమోరియల్ హోంలో వసతి గృహాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, గురుకులాల ఆర్సీఓలు, డిసిఓలు, విద్యా శాఖల అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, విద్యా విధానాలపై అన్ని వసతి గృహాలను తనిఖీ చేయించి నివేదికలు సమర్పించమని ఆదేశించారు. అలాగే, ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య పరిస్థితి, వైద్య పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించమని, వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, కూరగాయలు మాత్రమే వినియోగించ వలసిందని, పరిసరాలు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, కిచెన్ షెడ్ వంటి ప్రాంతాలలో సానిటేషన్ ప్రతి రోజు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, గురుకులాల ప్రిన్సిపల్స్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీసులు, వ్యాపార పెట్టుబడులు -ఐపిఓ, స్టాక్ ట్రేడింగ్ మోసాలపై అవగాహన సదస్సు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పోలీసులు "సైబర్ జాగరూకత దివస్" సందర్భంగా వ్యాపార పెట్టుబడి, ఐపిఓ, స్టాక్ ట్రేడింగ్ మోసాలపై భారీ సైబర్ నేర అవగాహన డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 4.8 లక్షల మందికి పైగా పౌరులను చైతన్యపరిచారు. ఈ డ్రైవ్‌లో 240మంది పోలీసు సిబ్బంది, ఎస్సీ ఎస్సీ నుంచి 20మంది కార్పొరేట్ వాలంటీర్లు పాల్గొన్నారు. డిసిపి సైబర్ క్రైమ్స్ సాయిశ్రీ 93.5 రెడ్ఎఫ్ఎం ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆమె నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, అధిక లాభాల వాగ్దానాలు, రిజిస్ట్రేషన్ లేని పెట్టుబడి ప్లాట్‌ఫార్మ్‌లు, వాట్సాప్, టెలిగ్రామ్ గుంపుల ద్వారా మోసపూరిత ప్రచారం వంటి అంశాలను గుర్తించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంకు 41 విద్యాసంస్థలు,18 పార్కులు, 5 రెసిడెన్షియల్ కమ్యూనిటీ లు, 4 కార్పొరేట్ సంస్థలలో నిర్వహించారు. హై-రిస్క్ గ్రూపులకు ప్రత్యేక అవగాహన సెషన్లు ఏర్పాటు చేశారు. మెట్రో రైలు సహకారంతో లక్ష మందికి పైగా ప్రయాణికులను కూడా ఈ సందేశాన్ని చేరవేశారు. ఏసిపి రవీందర్ రెడ్డి, సీనియర్ మేనేజర్ భాను మూర్తి, సైబర్ క్రైమ్ విభాగంలోని ఇన్స్ పెక్టర్లు, సబ్ ఇన్స్ పెక్టర్లు, డిసి ఎస్పి రాజేంద్రనగర్, మాధాపూర్ కూడా కార్యక్రమాలలో పాల్గొన్నారు. సైబరాబాద్ పోలీసులు భద్ర సైబర్ పరిసరాలను నిర్మించేందుకు, నిరంతర అవగాహన చర్యల ద్వారా పౌరులను సైబర్ మోసాల నుండి రక్షించడంలో కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.

# కొండాపూర్ ఏరియా హాస్పిటల్ కి 50 కుర్చీలు

-డొనేట్ చేసిన బలరామ్ యాదవ్ బృందం




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలోని ఏరియా హాస్పిటల్ లో 50 కుర్చీలు బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపరిండెంట్ చంద్రకృష్ణకు సన్నీయాదవ్, నాగరాజు యాదవ్ కలసి డొనేట్ చేసారు. ప్రతీ రోజు వందలాది మంది పేదలకి ఆరోగ్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, నర్సు లు సిబ్బందికి ఇవి ఉపయోగకరంగా ఉంటాయని ఈ కుర్చీలను అందించడం జరిగింది అని సమాజ హితం కోసం తాము ఇలాంటి హితోధికంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాం అని సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ బృందం ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రమేష్ యాదవ్, రాజమోహన్ రావు, కృష్ణ యాదవ్, అశోక్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం



కొత్తగూడెం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు మీటింగ్ హాలులో జిల్లా అధికారులతో న్యాయమూర్తులు సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ పెండింగ్ కేసులలో త్వరితగతీన సాక్షులను కోర్టుల వారీగా తీసుకొని రావాలని, స్పీడు డిస్పోజల్ కు సహకరించాలని, వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులలో వారంట్ లు త్వరితగతిన అమలు పరచాలని, చెక్కు బౌన్స్ కేసులలో ఫిర్యాదు దారుల సహకారంతో అట్టి వారెంట్ లను అమలు పరచాలని, వర్షాలు అధికంగా కురుస్తున్నందున ఇల్లందు, మణుగూరు కోర్టు కాంపౌండ్ లను పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత మాట్లాడుతూ ముఖ్యంగా పోక్సో కేసులలో సాక్ష్యం వెంట వెంటనే తీసుకుని రావాలని అందులకు పోలీసు అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం. రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కే.కిరణ్ కుమార్, మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, ఎస్.పి.బిరుదు రాజు రోహిత్ రాజు, జాయింట్ కలెక్టర్ డి వేణుగోపాల్, భద్రాచలం ఏ ఎస్పీ విక్రాంత్, డిసిఆర్బి డీఎస్పీ ఏంమల్లయ్య స్వామి, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు డిఎస్పీలు, ఎక్సైజ్ డిఎస్పి ,ఫారెస్ట్ అధికారులు ,మున్సిపల్ కమిషనర్ సుజాత, అన్ని డివిజన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సెప్టెంబర్ 13న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కరించిన ధర్మిలా కోర్టు కానిస్టేబుల్ లకు, కోర్టు లైజాన్ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

# కార్తీక్ రెడ్డి నీ స్థాయిని మరిచి, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరైంది కాదు - బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోక శ్రీనివాస్ రెడ్డి హితవు

గతంలో మీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే

ఈ రోడ్డు లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు కదాలి



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): స్తవాలు తెలుసుకోకుండా బి ఆర్ ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి తన స్థాయిని మరిచి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతం నుంచి రాజకీయంగా ఎదిగి, పదవులు అనుభవించిన మీ కుటుంబం హైదరాబాద్ నుంచి బీజాపూర్ వెళ్లే రోడ్డు ను ఎందుకు విస్తరించలేదు, ఎందుకు అభివృద్ధి చేయలేదు, ఈ రోడ్డు దుస్థితి వల్లనే కదా ఎన్నో ప్రమాదాలు జరిగి...ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు అనే గుర్తు చేశారు. గురువారం కాటేదాన్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై కార్తీక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రెస్ మీట్ లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై వాడిన పదాజాలం ఏమిటి అని ప్రశ్నించారు. మీరు నిత్యం ప్రయాణించే రోడ్డు కదా... నియోజకవర్గంలో ఏ కార్యక్రమానికి వెళ్లాలన్న ఈ ప్రాంతం నుంచే వెళుతుంటారు కదా మరీ ఎందుకు ఈ రోడ్డును భాగు చేయలేకపోయారని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ గవర్నమెంట్ లో ఎంపీ గా రంజిత్ రెడ్డి అంతకుముందున్న ఎంపీ జైపాల్ రెడ్డి కావచ్చు అంతకుముందు నా ఏ ఎంపీ అయినా కావచ్చు.... మంత్రులుగా ప్రాతినిత్యం వహించిన నాయకులు హైదరాబాద్ నుంచి బీజాపూర్ వెళ్లే ప్రధాన రోడ్డు ను ఎందుకు బాగు చేయలేరు...? ఎందుకు నిధులు తేలేకపోయారో కార్తీక్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎప్పుడూ లేవనెత్తని అంశం కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ లోకి వచ్చాక నితిన్ గట్కరి దృష్టికి తీసుకురావడంతో నేషనల్ హైవే స్టేటస్ ఇచ్చిన విషయాన్ని మీరు మర్చిపోవద్దన్నారు. కేవలం రియల్ ఎస్టేట్ దందా చేయడానికి, డబ్బులు మూటగట్టుకోవడానికి చేశారే తప్పా...వేరేది కాదని ప్రజలు అన్ని గ్రహిస్తున్నారన్నారు. మొన్న చేవెళ్ల మీర్జా గూడవద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో 19 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బిఆర్ఎస్ పార్టీ వల్లే అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలియదా అని గుర్తు చేశారు. ఒకటే విషయాన్ని కార్తీక్ రెడ్డికి సూటిగా అడగదలచుకున్న ఈరోజు మీరు ఏ హక్కుతో ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని విమర్శిస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్):హనుమకొండ: పరకాల లోని ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత పత్తిని కొనుగోలు చేశారని, రైతులు తమ పంట ఉత్పత్తిని విక్రయించేందుకు కపాస్ యాప్ లో నమోదు చేస్తున్నారా అని, తేమశాతం ఎలా పరిశీలిస్తున్నారని, జిన్నింగ్ మిల్ పరిధిలో ఎంత కాటన్ రానుందనే వివరాలను మార్కెటింగ్ అధికారులు, సీసీఐ అధికారులు కలెక్టర్ కు వివరించారు. మూడు రోజుల క్రితం జిన్నింగ్ మిల్లు లో పత్తి కొనుగోలు ప్రారంభమైందని, ఇప్పటివరకు పత్తి కొనుగోలు కేంద్రానికి 13 మంది రైతులు 140 క్వింటాల పత్తిని తీసుకురాగా కొనుగోలు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. పత్తి కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని త్వరగా కొనుగోలు చేయాలని, పత్తిని విక్రయించిన రైతులకు త్వరగా డబ్బులు



వారి ఖాతాకు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాట్లను అధికారులు కల్పించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సీసీఐ అధికారి ప్రకాష్, పరకాల మార్కెట్ సూపర్వైజర్ వేణుగోపాల్, ఇతర అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం, రైతులు పాల్గొన్నారు.

# మహిళా క్రికెటర్ కథతో సినిమా... నవంబరు 7న మళ్లీ విడుదల...




కళ అంటే కాసుల్ని మాత్రమే కాదు కలల్ని ఒడిసిపట్టేది కూడా. సినిమా అంటే వ్యాపారం కావచ్చు కానీ వ్యాపారం మాత్రమే కారాదు. దీన్ని గుర్తించిన సినీ రూపకర్తలకు డబ్బులకు మించిన ఆత్మసంతృప్తిని ఆనందాన్ని కొన్ని సినిమాలు అరుదుగానైనా అందిస్తాయి. బాలీవుడ్ హీరో అభిషేక్ బచ్చన్ అండ్ టీమ్ ఇప్పుడు అచ్చంగా అలాంటి ఆనందాన్నే అనుభవిస్తున్నారు. అవును . ప్రస్తుతం మహిళా క్రికెట్ విజయ విహారంలో ఊగిపోతున్న భారతావని సంబరంలో సగర్వంగా పాలు పంచుకోవడానికి వారికి సరైన కారణం ఉంది మరి. అభిషేక్ బచ్చన్, సయామి ఖేర్ నటించిన స్పోర్ట్స్ డ్రామా 'ఘూమర్' ఈ నవంబర్ 7న తిరిగి థియేటర్లలోకి రానుంది. మామూలుగా అయితే ఇది కేవలం ఓ సినిమా రీ రిలీజ్ మాత్రమే. కానీ భారత మహిళా క్రికెట్ జట్టు తొలి ఐసిసి ప్రపంచ కప్ దక్కించుకున్న సందర్భంలో ఈ విజయానికి ఈ సినిమా ఓ కళాత్మక అభినందన కూడా. ఈ విషయాన్ని సినిమా టీమ్ సగర్వంగా ప్రకటించింది. గత బుధవారం ప్రొడక్షన్ బ్యానర్ హోప్ ప్రొడక్షన్ ౹ తమ ఇన్‌స్టాగామ్‌లో టీమ్ ఇండియా విజయం సాధించిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని అభినందన సందేశాన్ని అందిస్తూ ఒక నోట్ రాసింది. " అభిరుచి, పట్టుదల నమ్మకపు శక్తి.ఘూమర్ రిటర్న్స్ తో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ విజేతలకు అభినందనలు అందిస్తున్నాం" అని అభిషేక్ సయామి నటించిన చిత్రం పోస్టర్‌తో పాటు పంచుకుంది. గత 2023లో విడుదలైన సినిమా ఘూమర్. తన అంతర్జాతీయ అరంగేట్రానికి ముందు ప్రమాదంలో కుడి చేయి కోల్పోయిన ఔత్సాహిక క్రికెటర్ అనినా (సయామి)అనే మహిళా క్రికెటర్ పోరాటం చుట్టూ తిరుగుతుంది. వృత్తి పరంగా అవమానానికి గురైన మాజీ క్రికెటర్ పాడీ (అభిషేక్) ఆమెకు ఎడమచేతి వాటం బౌలర్‌గా మారడానికి శిక్షణ ఇస్తాడు, ఆమె భారత మహిళా క్రికెట్ జట్టులోకి తిరిగి రావడానికి సహాయపడటానికి 'ఘూమర్' అనే కొత్త బౌలింగ్ టెక్నిక్‌ను కనిపెట్టడం ద్వారా ఆమెకు కొత్త ఆశను కలలను ఆయన అందిస్తాడు. ఈ చిత్రం హంగేరియన్ షూటర్ కరోలీ టకాక్స్ జీవిత కథ నుంచి ప్రేరణ పొందింది, ఆయన తన కుడి చేతికి తీవ్రంగా గాయమైన తర్వాత కూడా పట్టుదల సడలకుండా తన ఎడమ చేతితో రెండు ఒలింపిక్ బంగారు పతకాలను గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా దర్శకుడు ఆర్. బాల్కి తమ చిత్రం తిరిగి విడుదల కావడం పట్ల తన ఉత్సాహాన్ని పంచుకున్నారు. 'ఘూమర్ మహిళల క్రికెట్ కు మహిళా క్రికెటర్ల స్థితిస్థాపకతకు ఒక పురస్కారం. ఘూమర్‌ను చిత్రీకరించిన అదే స్టేడియంలోనే వారు ఘన విజయాన్ని సాధించారు" అని బాల్కీ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విజయాలను కీర్తించేవారు ఎందరో. కానీ స్ఫూర్తిని అందించే వారు కొందరే. అలాంటివారికి ఆ విజయాలు ఎప్పుడూ రుణపడి ఉంటాయి. వ్యాపార లెక్కలకు అతీతంగా ఇలాంటి స్ఫూర్తిదాయక సినిమాలు మరిన్ని రావాలని ఆశిద్దాం.




# సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!







టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. జీక్యూ పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది. ఈ ఫొటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫొటోలు చూసిన అభిమానులు "ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే... తాజాగా ఆమె 'బంగారం' అనే సినిమాలో నటిస్తోంది. ఇది ఆమె కామ్‌బ్యాక్ మూవీగా ట్రీట్ అవుతోంది. అంతేకాదు, ఓ ఇంటర్నేషనల్ వెబ్ సిరీస్ అయిన 'రక్త బ్రహ్మాండ'లో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడిన సామ్ కొంతకాలం విరామం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టింది. తన ఫిట్‌నెస్ ప్రయాణంలో భాగంగా వ్యాయామం, ధ్యానం, వైద్య చికిత్సలను పక్కాగా అనుసరిస్తూ, ఇప్పుడు మళ్లీ షూటింగ్‌కి సిద్ధమవుతోంది. "ఆరోగ్యం కోల్పోయినప్పుడే మన అసలు బలాన్ని గుర్తించగలం" అంటూ గతంలో చెప్పిన సామ్ ఇప్పుడు మళ్లీ తన పని పట్ల కమిట్‌మెంట్ చూపిస్తూ, అన్ని ఫ్రంట్‌లలో ముందుకు వెళ్తోంది. ఈ తాజా లుక్‌ద్వారా ఆమె ఇప్పటికీ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచినట్టు మరోసారి ప్రూవ్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలు ఇప్పటికే లక్షల్లో లైక్స్ సంపాదించాయి. కామెంట్లలో అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్, గ్రేస్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# సన్నని నడుములో శ్రియా లెహంగా హొయలు







సినిమా రంగంలో తన నటనతో ఎంతగానో మెప్పించిన శ్రియా శరణ్... ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ అదరగొడుతోంది. ఇటీవల ప్రముఖ డిజైనర్ లేబుల్ కోసం ఆమె చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మాలిబులో గార్డెన్ ఆఫ్ ఈడెన్ కలెక్షన్‌కి చెందిన ప్యాస్టెల్ బ్లూ కలర్ లెహంగా లుక్‌లో ఆమె ఎటువంటి సందేహాలకూ తావు లేకుండా గ్లామర్‌కు కొత్త నిర్వచనం ఇచ్చింది. మృదువైన రంగులు, ఆకర్షించే డిజైన్, శ్రియా నడుమున మెరిసే ఆ హావభావాలు... అన్నీ కలగలిపి ఈ లుక్‌ను అద్భుతంగా మార్చేశాయి. ఈ లుక్‌లో కనిపించిన శ్రియా లెహంగా లైట్ బ్లూ షేడ్స్‌తో నాజూకుగా ఉంది. మెరుస్తున్న బ్లౌజు డిజైన్, మ్యాచ్ అయిన స్కర్ట్‌పై ఉన్న నాజూకు పువ్వుల ఎంబ్రాయిడరీ... ఆమెను ఒక ఫెయిరీటేల్ ప్రిన్సెస్‌లా చూపించింది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న జుమ్కాలు, మృదువైన హెయిర్‌స్టైల్ మరింత అందాన్ని జోడించాయి. సోషల్ మీడియాలో ఈ లుక్‌కి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. శ్రియా శరణ్ కెరీర్ విషయానికి వస్తే, ఆమె దక్షిణాది సినీ ఇండస్ట్రీలోనే కాదు, బాలీవుడ్‌లోను తన ప్రత్యేకతను చాటుకుంది. 'శివాజీ'లో రజనీకాంత్‌కు జోడిగా, 'గౌతమిపుత్ర శాతకర్ణి'లో బాలకృష్ణ సరసన, అలాగే హిందీలో 'దృశ్యం' సిరీస్‌లో అజయ్ దేవగన్‌కి భార్యగా ఆకట్టుకున్నారు. ఇటీవలి కాలంలోనూ ఆమె 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టుల్లోనూ కనిపిస్తూ, స్టార్డమ్‌ను కొనసాగిస్తూ వస్తోంది. తన కెరీర్‌కి తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నా కూడా, శ్రియా సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండి... ప్రతి లుక్‌తోనూ ట్రెండ్ సెట్ చేస్తోంది. ఆమె గ్లామర్‌ను చూస్తే వయస్సు కేవలం ఒక నెంబర్ అనిపిస్తుంది. ఈ ఫోటోషూట్‌లోనూ ఆమె కామ్‌బినేషన్ ఫియర్‌లెస్ ఫ్యాషన్‌ను స్పష్టంగా చూపించింది. ప్రస్తుతం శ్రియా కొన్ని తమిళ, హిందీ సినిమాల్లో నటిస్తోంది. మరోవైపు యాడ్స్, ఫ్యాషన్ ఫోటోషూట్‌లతోనూ బిజీగా ఉంది.

# భాగ్యం ఇదేం మాస్ రాంపేజ్ బాబోయ్..!



టాలీవుడ్ లో కాస్త టాలెంట్ ఉన్న హీరోయిన్ వస్తే చాలు ఆమెకు వరుస అవకాశాలు ఇస్తూ ఎంకరేజ్ చేస్తారు. అయితే ఇది అందరికీ జరుగుతుందా అంటే అలా కాదు. కొందరికి అది కూడా లక్ ఉన్న వారికి మాత్రమే అలా జరుగుతుంది. ప్రస్తుతం అలాంటి లక్కీ గాళ్ గా క్రేజీ ఛాన్స్ అందుకుంటుంది భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహారాజ్ రవితేజతో మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ. హరీష్ శంకర్ ఇంట్రడ్యూస్ చేసే హీరోయిన్స్ కి అదేంటో బాగా కలిసి వస్తుంది. ఈ క్రమంలో మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా కూడా భాగ్యానికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం అమ్మడు కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా, కాంతా సినిమాలు చేస్తుంది. ఈ సినిమాల్లో ఏ ఒక్కటి బ్లాక్ బస్టర్ పడ్డా అమ్మడిని ఆపడం ఎవరి వల్లా కాదు. ఇది చాలదు అన్నట్టుగా మరికొన్ని సినిమాలు వచ్చి యాడ్ అవుతున్నాయి. భాగ్య శ్రీ ఖాతాలో లేటెస్ట్ గా అక్కినేని అఖిల్ లెనిన్ కూడా వచ్చి చేరిందని టాక్. శ్రీలీల చేయాల్సిన ఆ సినిమా కాస్త ఆమెకు డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ కాగా ఆ ఛాన్స్ భాగ్య శ్రీ కొట్టేసింది. ఆల్రెడీ సితార బ్యానర్ లో కింగ్ డం చేస్తున్న భాగ్య శ్రీ పనిలో పనిగా మరో ఆఫర్ అందుకుంది. తెలుగులో ఒకే ఒక్క సినిమా అది కూడా ఫ్లాప్ అయిన కూడా భాగ్య శ్రీకి బంపర్ ఆఫర్లు.. చెప్పాలంటే ఒక దానికి మించి మరొక ఆఫర్ అన్నట్టుగా వస్తున్నాయి. అఖిల్ లెనిన్ ఛాన్స్ అయితే ఆమెకు నిజంగానే లక్కీ అనిపించేలా చేసింది. భాగ్య శ్రీ పర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. మిస్టర్ బచ్చన్ లో తన గ్లామర్ ట్రీట్ తో ఆడియన్స్ ని అలరించింది. అంతేకాదు ఆఫ్ స్క్రీన్ కూడా చాలా యాక్టివ్ గా కనిపించింది. అదే అమ్మడికి అవకాశాలు తెచ్చేలా చేస్తుంది. కింగ్ డం సినిమా నుంచి వచ్చిన సాంగ్ తో యూత్ ఆడియన్స్ కి దగ్గరైంది భాగ్య శ్రీ. చూస్తుంటే అమ్మడు టాలీవుడ్ లో కొన్నాళ్లు తన హవా కొనసాగించేలా ఉందనిపిస్తుంది. ఇక రిలీజ్ ల విషయానికి వస్తే భాగ్య శ్రీ నటించిన కింగ్ డమ్ నెక్స్ట్ మంత్ రిలీజ్ అవుతుంది. ఆంధ్రా కింగ్ తాలూకా కూడా త్వరలో రిలీజ్ అవబోతుంది. ఈ రెండు సినిమాలు హిట్లు పడితే మాత్రం భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

# సితార ఘట్టమనేని అలెర్ట్.. జాగ్రత్త అంటూ..



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కుమార్తె సితార ఘట్టమనేని సోషల్ మీడియాలో బాగా యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. చిన్న వయస్సులోనే మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న సితారకు ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. ఆమె చేసే పోస్ట్‌లు, రీల్స్, డ్యాన్స్ వీడియోలు వెంటనే వైరల్ అవుతాయి. ఇలాంటి సమయంలోనే సితార పేరు మీద నకిలీ అకౌంట్లు క్రియేట్ అవుతూ, అభిమానులను మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె స్వయంగా వెల్లడించింది. సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్ల సమస్య కొత్తది కాదు. స్టార్ హీరోలు, హీరోయిన్లు మాత్రమే కాదు, వారి కుటుంబ సభ్యుల పేర్లతో కూడా ఎవరైనా అకౌంట్లు క్రియేట్ చేసి తప్పుదోవ పట్టించే పరిస్థితులు తరచుగా కనిపిస్తుంటాయి. తాజాగా సితార ఘట్టమనేని తన ఇన్‌స్టా అకౌంట్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. తన పేరుతో అనేక ఫేక్, స్పామ్ అకౌంట్లు వస్తున్నాయని, వాటిపై జాగ్రత్తగా ఉండాలని అభిమానులకు సూచించింది. సితార చేసిన పోస్ట్‌లో తాను కేవలం ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే యాక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్న తన అధికారిక అకౌంట్ ద్వారానే అభిమానులు, స్నేహితులు, వెల్ విషర్స్ కనెక్ట్ అవుతానని చెప్పింది. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్‌లో ఎక్కడా తాను లేనని తెలిపారు. అలాగే తన పేరుతో వస్తున్న ఇతర అకౌంట్లను ఫాలో అవ్వకూడదని, వాటితో ఎలాంటి ఇంటరాక్షన్ చేయకూడదని అభిమానులకు హెచ్చరిక ఇచ్చారు. ఈ పోస్ట్‌కు అభిమానులు భారీ స్థాయిలో స్పందిస్తున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో లైక్స్, కామెంట్లు వస్తున్నాయి. భిమానులు తప్పక జాగ్రత్తగా ఉంటాం, నువ్వు చెప్పినట్టే ఆఫీషియల్ అకౌంట్‌ను మాత్రమే ఫాలో అవుతాం అంటూ రిప్లై ఇస్తున్నారు. మొత్తానికి సితార ఘట్టమనేని ఇచ్చిన అలర్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. స్టార్ కిడ్స్‌కు ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా ఇలాంటి సమస్యలు ఎప్పటికప్పుడు రావడం సహజమే. కానీ సితార లాంటి వారు ముందుగానే క్లారిటీ ఇవ్వడం వలన అభిమానులు తప్పుదోవ పట్టే అవకాశం తగ్గిపోతుంది. ఫ్యాన్స్ కూడా ఇప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని నిర్ణయించుకున్నారు.

# రష్మిక తో హాను శిష్యుడు పెద్ద సాహసమే!




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా నేడు పాన్ ఇండియానే షేక్ చేస్తోన్న నటి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో అమ్మడి క్రేజ్ ఆకాశాన్నంటుతుంది. ఇప్పుడిప్పుడే ఆ క్రేజ్ ను సోలోగా ఎన్ క్యాష్ చేసుకునే ప్రయత్నాలు మొదలు పెట్టింది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతో సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని చూస్తోంది. ఇప్పటికే 'మైసా' అనే చిత్రం చేస్తోన్న సంగతి తెలిసిందే. రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. పోస్టర్ లో రష్మిక ఆహార్యం ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా రష్మిక కళ్లలో హావభాలు కనికట్టు చేస్తున్నాయి. రష్మిక కళ్లతో నటించగల రేర్ నటి. ఈ రకమైన పెర్ఫార్మెన్స్ గతంలో జ్యోతిక ఇచ్చేది. మేల్ నటుల్లో సూర్య కు మళ్లీ ఆ ఇమేజ్ ఉంది. ఆ తర్వాత మళ్లీ రష్మికకే ఆఛాన్స్ దక్కింది. మైసా చిత్రాన్ని తెరకెక్కి స్తోంది దర్శకుడు హను రాఘవపూడి శిష్యుడు అని తెలిసింది. పలు సినిమాలకు హను వద్ద పనిచేసిన రవీంద్ర పుల్లె ఈ సినిమాతోనే దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. రష్మిక ట్యాలెంట్ ని...పాన్ ఇండియా క్రేజ్ ని తెలివిగా ఆరంభంలోనే వినియోగించుకుంటున్నాడు. ఇప్పటి వరకూ 'మైసా'పై పాజిటివ్ ఇంప్రెషన్ ఉంది. సినిమాకు మంచి బజ్ క్రియేట్ అవుతుంది. అయితే రష్మికకు ఇదే తొలి లేడీ ఓరియేంటెడ్ చిత్రం. దీంతో తెరపై ఆమెని ఎలా ఆవిష్కరించబోతున్నాడు? అన్న టెన్షన్ రష్మిక అభిమానుల్లో ఉంది. రష్మికకు మేల్ అండ్ పీమేల్స్ లో భారీ ఫాలోయింగ్ ఉంది. తనకంటూ ప్రత్యేక మైన ఫ్యాన్ బేస్ ఉంది. రష్మిక కోసమే థియేటర్ కు వచ్చే ఆడియన్స్ ఉన్నారు. అంతటి క్రేజీ బ్యూటీతో లేడీ ఓరియేంటెడ్ అంటే? ప్రేక్షకుల్ని అంతే ఎంగేజ్ చేయాలి. ఇందులో ఎక్కడ తేడా జరిగినా విమర్శలు తప్పవు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కొత్త దర్శకుడు పని చేయాల్సి ఉంటుంది.

# మధుమేహం ఉన్నా పండ్లు తినొచ్చు

**మధుమేహం**



మధుమేహం ఉన్నంత మాత్రాన పండ్లు పూర్తిగా మానేయాల్సిన అవసరమేమీ లేదు. అన్ని పండ్లూ చెడ్డవేమీ కాదు. అరటిపండులోనే కాస్త ఎక్కువగా పిండి పదార్థం ఉంటుంది. మిగతావాటిల్లో అంత ఎక్కువేమీ ఉండదు. పండ్లు తిన్న వెంటనే రక్తంలో గ్లూకోజు మోతాదు పెరుగుతుండొచ్చు గానీ అది రోజంతా అలాగే ఏమీ ఉండదు. నిజానికి ఒక మాదిరిగా మొత్తం పండ్లను తింటే గ్లూకోజు నియంత్రణలో ఉండటానికీ తోడ్పడుతుంది. పండ్లు తింటే (పండ్ల రసాలు కాదు) కడుపు నిండిన భావన కలుగుతుంది. పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, వాపు నివారకాలు దండిగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ రాకుండానూ కాపాడతాయి. వీటిల్లోని పీచు మూలంగా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. మల విసర్జన సాఫీగా అవుతుంది. అందువల్ల రోజుకు ఒకట్రెండు పండ్లు తినటం సురక్షితమే. ఆరోగ్యమూ మెరుగవుతుంది.



# నెలపాటు నానబెట్టిన బాదం తింటే... మీలో కనిపించే మార్పులివే!

రోజూ 5-8 బాదం పప్పులు తింటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది

ఆకలిని నియంత్రించి బరువు అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది

చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది

విటమిన్-ఇ, యాంటీ ఆక్సిడెంట్ల వల్ల చర్మానికి కొత్త మెరుపు వస్తుంది

ఉదయాన్నే నానబెట్టిన బాదం పప్పులు తినమని పెద్దలు చెప్పడం మనం వింటూనే ఉంటాం. ఈ చిన్న అలవాటులో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పచ్చి బాదం తినడం కన్నా, రాత్రంతా నానబెట్టి పొట్టు తీసి తినడమే ఉత్తమమని బరువు నియంత్రణ నిపుణురాలు గార్గీ శర్మ స్పష్టం చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల పోషకాలు శరీరానికి సులభంగా అందడమే కాకుండా, జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని ఆమె వివరించారు. మరి రోజూ నానబెట్టిన బాదం పప్పులను నెల రోజుల పాటు తింటే మన శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో వివరంగా చూద్దాం.

ఎలా తినాలి?

ప్రతిరోజూ 5-8 బాదం పప్పులను ఒక కప్పు నీటిలో రాత్రంతా (సుమారు 8 గంటలు) నానబెట్టాలి. ఉదయం లేవగానే నీటిని వంపేసి, వాటిపై ఉండే గోధుమ రంగు పొట్టును తీసేయాలి. ఈ పొట్టులో ఉండే 'టానిన్లు' అనే పదార్థాలు పోషకాలను శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ బాదం పప్పులను పరగడుపున లేదా ఉదయం అల్పాహారంతో పాటు తీసుకోవడం మంచిది.

రోజుల్లో కనిపించే మార్పులు

మొదటి వారం: ఈ అలవాటు మొదలుపెట్టిన తొలి వారంలోనే కొన్ని సానుకూల మార్పులు కనిపిస్తాయి. బాదంలో ఫైబర్, ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండటం వల్ల త్వరగా ఆకలి వేయదు. దీంతో మధ్యమధ్యలో అనవసరమైన చిరుతిళ్లు తినాలనే కోరిక తగ్గుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి కూడా నానబెట్టిన బాదం ఎంతో మేలు చేస్తుంది.

రెండు, మూడు వారాలు: రెండో వారం నుంచి మరిన్ని స్పష్టమైన ఫలితాలు కనిపిస్తాయి. నానబెట్టడం వల్ల బాదంలోని ఎంజైమ్‌లు విడుదలై జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి. కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఆకలిని నియంత్రించడం ద్వారా బరువును అదుపులో ఉంచుకోవడానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది. క్రమం తప్పకుండా బాదం తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు మెరుగుపడతాయి. ఇది గుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యం.

నాలుగో వారం: నెల రోజుల తర్వాత మీలో శక్తి స్థాయిలు స్థిరంగా ఉండటాన్ని గమనించవచ్చు. బాదంలో ఉండే విటమిన్-ఇ, యాంటీఆక్సిడెంట్లు చర్మానికి కొత్త మెరుపును అందించి, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఉదయాన్నే ఒక మంచి అలవాటును పాటిస్తున్నామనే భావన మానసికంగా కూడా ఉత్తేజాన్నిస్తుంది.

అయితే, నానబెట్టిన బాదం మంచిదే అయినా కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, రోజుకు 5-10 పప్పులకు మించి తినకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. లేదంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. సంపూర్ణ ఆరోగ్యం కోసం మంచి ఆహారం, వ్యాయామం కూడా అవసరం. నట్స్ అలర్జీలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, వైద్యులను సంప్రదించిన తర్వాతే దీనిని మీ ఆహారంలో భాగం చేసుకోవడం శ్రేయస్కరం.






# బీపీ లెక్క పక్కాగా..



డబ్బులు లెక్క చూసుకుంటాం. జమ, ఖర్చులను పరిశీలిస్తుంటాం. ఎక్కడైనా లెక్క తప్పుతుంటే సరిచేసుకోవటానికి ప్రయత్నిస్తాం. ఇవి సరే.. అధిక రక్తపోటు (హైబీపీ) లెక్కలను ఎప్పుడైనా చూసుకుంటున్నారా? రక్తపోటు మితిమీరితే దుష్ప్రభావాలకు దారితీస్తుంది మరి. అందుకే బీపీ లెక్కలను అదుపు తప్పకుండా చూసుకోవాలని, సరిచేసుకోవటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్త మార్గదర్శకాలు దిశా నిర్దేశం చేస్తున్నాయి.

అధిక రక్తపోటు చడీచప్పుడు లేకుండా శరీరాన్ని దెబ్బతీస్తుంది. నియంత్రణలో లేకపోతే గుండెపోటు, పక్షవాతం, గుండె వైఫల్యం, కిడ్నీ జబ్బులు, విషయ గ్రహణ సామర్థ్యం క్షీణించటం, మతిమరుపు వంటి సమస్యలెన్నో చుట్టుముడతాయి. అందువల్ల దీన్ని తేలికగా తీసుకోవటానికి లేదు. ఉప్పు తగ్గించటం, వ్యాయామం చేయటం, బరువు అదుపులో ఉంచుకోవటం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవటం వంటి జాగ్రత్తలు తప్పనిసరి. అవసరమైతే వీలైనంత త్వరగా మందులు ఆరంభించటం మంచిదని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కొత్త మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. తాజా శాస్త్రీయ రుజువుల ఆధారంగా రూపొందించిన వీటిల్లోని కీలకాశాలేంటో ఓసారి చూద్దాం.

కొలతలు అవే

అధిక రక్తపోటు కొలతలు ఏమీ మారలేదు. 2017 నాటి మార్గదర్శకాలే ఇప్పుడూ కొనసాగించారు.

నార్మల్- 120/80 కన్నా తక్కువ

అధికం- 120/80 నుంచి 129/80

ఒకటో దశ అధిక రక్తపోటు- 130/80 నుంచి 139/89

రెండో దశ అధిక రక్తపోటు- 140/90, అంతకన్నా ఎక్కువ

మందులు మాత్రం కచ్చితంగా..

ప్రస్తుతం రక్తనాళాల్లో పూడికలు, పక్షవాత లక్షణాలు, మధుమేహం, కిడ్నీజబ్బులు, ఊబకాయం వంటి ముప్పు కారకాలుండి.. వచ్చే పదేళ్లలో గుండెజబ్బు వచ్చే అవకాశం 10% కన్నా ఎక్కువగా ఉన్నవారికి రక్తపోటు 130/80 కన్నా మించితే డాక్టర్లు మందులు మొదలెడుతున్నారు. మిగతావారికి రక్తపోటు అదేపనిగా 140/90 కన్నా ఎక్కువుంటే మందులిస్తున్నారు. 130/80 నుంచి 140/90 మధ్యలో ఉన్నవారికి జీవనశైలి మార్పులే సూచిస్తున్నారు. అయితే వీరి విషయంలో మరింత శ్రద్ధ అవసరమని.. జీవనశైలి మార్పులతో 3-6 నెలల్లో ఎలాంటి ఫలితమూ కనిపించకపోతే మందులు మొదలెట్టాలని కొత్త మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. వచ్చే పదేళ్లలో గుండెజబ్బు ముప్పు అంచనా 7.5%, అంతకన్నా ఎక్కువున్నా.. మధుమేహం వంటి గుండెజబ్బు ముప్పు కారకాలున్నా దీన్ని కచ్చితంగా పాటించాలని చెబుతున్నాయి.

ఇప్పటివరకూ 140/90 దాటినవారికి ఒక మందుతో మొదలెట్టి, రక్తపోటు తగ్గకపోతే మోతాదు పెంచుతున్నారు. అప్పటికీ ఫలితం లేకపోతే రెండో మందు జత చేస్తున్నారు. వీరికి మొదట్నుంచే రెండు మందులను ఆరంభించాలని కొత్త మార్గదర్శకాలు చెబుతున్నాయి. వీటిని విడివిడిగానైనా, కాంబినేషన్ మాత్రగానైనా ఇవ్వచ్చు. దీంతో త్వరగా రక్తపోటు అదుపులోకి వస్తున్నట్టు ప్రయోగ పరీక్షలు సూచిస్తుండటం గమనార్హం. గర్భిణుల విషయంలోనూ రక్తపోటు 140/80, అంతకన్నా ఎక్కువుగా ఉంటే చికిత్స ఆరంభించటమే మంచిది. వీరిలో రక్తపోటును కచ్చితంగా అదుపులో ఉండేలా చూసుకుంటే గుర్రపువాతం, గర్భవాతం, పక్షవాతం, కిడ్నీజబ్బులు, నెలలు నిండకముందే కాన్పు కావటం వంటి తీవ్ర దుష్ప్రభావాలు తగ్గుముఖం పడుతున్నట్టు అధ్యయనాలు సూచిస్తున్నాయి. కాన్పు తర్వాతా అధిక రక్తపోటు కొనసాగే అవకాశం ఉండటం వల్ల పర్యవేక్షించటం, సరైన సమయంలో చికిత్స చేయటమూ ముఖ్యమే. వీరు కనీసం ఏడాదికి ఒకసారైనా రక్తపోటు పరీక్ష చేయించుకోవాలి.

రక్తపోటు 180/120 ఉన్నట్టయితే (గర్భిణులు మినహా) చాలా తీవ్రమైన సమస్యగా పరిగణించాలి. మరింత కచ్చితంగా చికిత్స చేయాలి.

ఇంటి పరీక్షలకూ ప్రాధాన్యం

ఆసుపత్రిలో రక్తపోటు పరీక్ష చేస్తే కొన్నిసార్లు ఎక్కువగా తేలొచ్చు. అక్కడి వాతావరణం, వేచి ఉండటం, డాక్టర్‌ను చూడగానే ఆందోళనకు గురికావటం వంటివి దీనికి కారణమవుతుంటాయి. ఇంట్లో బాగా విశ్రాంతిగా ఉన్నప్పుడు పరీక్షించుకుంటే రక్తపోటు కచ్చితంగా తెలుస్తుంది. అందుకే ఇంటి పరీక్షకు ప్రాధాన్యం ఇవ్వాలని కొత్త మార్గదర్శకాలు చెబుతున్నాయి. కాకపోతే నాణ్యమైన బీపీ కొలత పరికరాలు వాడటం, సరైన పద్ధతిలో పరీక్షించుకోవటం ముఖ్యం. డాక్టర్లు, నర్సుల వద్ద నేర్చుకొని దీన్ని పాటిస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

రక్తపోటును కొలవటానికి ఇప్పుడు స్మార్ట్‌వాచ్‌ల వంటి పరికరాలున్నాయి. అయితే ఇవి అంత కచ్చితమైనవి, విశ్వసనీయమైనవి కావు. కాబట్టి పట్టీతో కూడిన నాణ్యమైన పరికరాలతోనే రక్తపోటు కొలుచుకోవాలి.

ఉప్పు తగ్గించటం ముఖ్యం

అధిక రక్తపోటు గలవారు రోజుకు 2.3 గ్రాముల వరకూ ఉప్పు (సోడియం) తీసుకోవచ్చని ఇప్పటివరకూ అనుకునేవారు. దీన్ని 1.5 గ్రాములకే పరిమితం చేయటం మంచిదని కొత్త మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నాయి. ఉప్పు మరీ తక్కువైతే ఎలా? అనుకునేవారు కిడ్నీజబ్బులేవీ లేకపోతే పొటాషియం ఆధారిత సైంధవ లవణం వంటి ప్రత్యామ్నాయ ఉప్పులు వాడుకోవచ్చు. అలాగని వీటిని ఎక్కువగా తింటామంటే కుదరదు. పరిమితి తప్పనిసరి.

కొన్ని పరీక్షలూ తప్పనిసరి

అధిక రక్తపోటు గలవారంతా మూత్రంలో అల్బుమిన్, క్రియాటినైన్ నిష్పత్తి పరీక్ష చేయించుకోవాలి. కిడ్నీ ఆరోగ్యాన్ని తెలుసుకోవటానికిది తోడ్పడుతుంది.

గురక (స్లీప్ అప్నియా) గలవారితో పాటు చాలామందికి రక్తంలో ఆల్డోస్టిరాన్, రెనిన్ నిష్పత్తి ముందస్తు పరీక్ష కూడా అవసరం. అడ్రినల్ గ్రంథులు మరింత అధికంగా ఆల్డోస్టిరాన్‌ను ఉత్పత్తి చేయటం (ఆల్డోస్టెరోనిజమ్) రక్తపోటు పెరగటానికి, పొటాషియం మోతాదులు తగ్గటానికి దారితీస్తుంది.

మద్యం జోలికి వెళ్లొద్దు

మద్యం విషయంలో కఠినంగా ఉండాలనేది మరో నియమం. దీని జోలికి వెళ్లపోవటమే ఉత్తమం. ఒకవేళ అలవాటుంటే మానెయ్యటం మంచిది. మానలేమని అనుకునేవారు పరిమితం చేసుకోవాలి.

బరువు అదుపు ప్రత్యేకంగా

రక్తపోటు అదుపులో బరువు నియంత్రణకూ కొత్త మార్గదర్శకాలు అధిక ప్రాధాన్యమిచ్చాయి. కేవలం 5% బరువు తగ్గినా రక్తపోటు 5 ఎంఎం హెచ్‌జీ తగ్గుతుండటం గమనార్హం. దీంతో గుండె, రక్తనాళాల మీద భారం తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. ప్రత్యేకించి మధుమేహం ఉన్నవారు బరువు తగ్గటం చాలా ముఖ్యమనీ మార్గదర్శకాలు చెబుతున్నాయి. బరువు తగ్గితే ఇన్సులిన్‌ను శరీరం బాగా వినియోగించుకుంటుంది. దీంతో గ్లూకోజు మోతాదులూ తగ్గుముఖం పడతాయి. మధుమేహంతో ముడిపడిన గుండె జబ్బుల వంటి దుష్ప్రభావాలూ తగ్గే అవకాశముంది. అందువల్ల వీళ్లు జీవనశైలి మార్పులతో పాటు జీఎల్‌పీ-1 రిసెప్టర్ అగోనిస్ట్ రకానికి చెందిన సెమాగ్లుటైడ్ వంటి మందులూ వాడుకోవాలని తొలిసారి రక్తపోటు నియంత్రణ మార్గదర్శకాల్లో చేర్చారు.

జీవనశైలి పాత్ర కీలకం

అధిక రక్తపోటు నివారణ, నియంత్రణలో ఆరోగ్యకరమైన జీవనశైలి పాత్ర చాలా కీలకమని కొత్త మార్గదర్శకాలు మరోసారి నొక్కి చెబుతున్నాయి. ఇదే తొలి చికిత్సనీ సూచిస్తున్నాయి.

నిండు గింజ ధాన్యాలు.. పెద్దమొత్తంలో పండ్లు, కూరగాయలు.. పప్పులు, గింజపప్పులు, విత్తనాలు, శాకాహార ప్రొటీన్ (మాంసాహారులైతే చికెన్, చేపలు), వెన్న తీసిన పాలతో కూడిన సమగ్ర పోషకాహారం తీసుకోవాలి. రోజంతా తగినంత నీరు తాగాలి.

వారానికి కనీసం 75 నిమిషాలు కాస్త కఠినమైన వ్యాయామాలు చేయాలి.

సిగరెట్లు, చుట్టలు, బీడీలు, ఇ-సిగరెట్లు తాగొద్దు.

రాత్రిపూట 7-9 గంటల సేపు నిద్రించాలి.

శరీర ఎత్తు బరువు నిష్పత్తి (బీఎంఐ) 25 కన్నా మించనీయొద్దు.

రక్తంలో కొలెస్ట్రాల్ అదుపులో ఉంచుకోవాలి. మంచి కొలెస్ట్రాల్ పెంచుకోవాలి. చెడ్డ కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలి.

గ్లూకోజు మోతాదులు నియంత్రణలో ఉంచుకోవాలి.

వ్యాయామం, ధ్యానం, ప్రాణాయామం, యోగా వంటి వాటితో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి.

# ఈ పండు మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.. ఎందుకంటే?



శరీరానికి అదనపు శక్తి ఇచ్చేందుకు రోజు తినే ఆహారం కాకుండా ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. వీటిలో పండ్లు అయితే శరీరానికి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. సాధారణంగా పండ్లు తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ పండ్లలో కార్బోహైడ్రేట్లూ.. విటమిన్లు.. ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి తినడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. అయితే అన్ని రకాల పనులలో కాకుండా కొన్ని రకాల్లో అధికమైన పోషకాలు ఉంటాయి. వాటిలో డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. డ్రాగన్ ఫ్రూట్ చూడడానికి బాగో లేకపోయినా.. ఇందులో పోషకాలు మెండు అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంతకీ డ్రాగన్ ఫ్రూట్లో ఎలాంటి పోషకాలు ఉన్నాయో చూద్దాం.. ఇటీవల మార్కెట్లో డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏదైనా అనారోగ్యానికి గురైతే డ్రాగన్ ఫ్రూట్ తినాలని వైద్యుల సైతం సూచిస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల అనారోగ్యానికి గురైనప్పుడు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల తక్షణ ఎనర్జీ వస్తుంది.





అంతేకాకుండా ఇందులో కెరోటిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల నుంచి శుభవార్తలు ఉపశమనం చేసేలా సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్స్ తినడం వల్ల షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో వస్తాయి. దీనిని రెగ్యులర్గా తీసుకోవడం వ్ల గుండె కూడా మెరుగ్గా పనిచేస్తుంది. ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు మాత్రమే కాకుండా సాధారణ సమయంలో డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల నిత్యం ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇందులో ప్రోబయోటిక్స్ ఉండడం వల్ల జీర్ణ క్రియను పెంపొందిస్తుంది. అలాగే మలబద్ధకం సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా ఫ్రీ రాడికల్స్ ను పెరగనియ్యకుండా చేసి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో శరీరానికి ఎలాంటి అదనపు కొవ్వు చేరకుండా ఆరోగ్యంగా ఉండగలు గుతారు. డ్రాగన్ ఫ్రూట్స్ లో మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి పిల్లలతో పాటు మహిళలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనతతో బాధపడేవారు డ్రాగన్ ఫ్రూట్ ను రెగ్యులర్ గా తీసుకోవాలి. ఎముకలు బలంగా ఉండాలంటే డ్రాగన్ ఫ్రూట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ప్రస్తుత కాలంలో కాలంతో సమయం లేకుండా అన్ని సమయాల్లో డ్రాగన్ ఫ్రూట్ అందుబాటులో ఉంటుంది. అయితే వీటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. నాణ్యమైన డ్రాగన్ ఫ్రూట్ మాత్రమే తీసుకోవాలి. కల్తీగా మారిన డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా వీటిని కొనుగోలు చేసే సమయంలో పాడైపోయినవి ఉన్నాయా లేవా అనేది చూడాలి. కడుపు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న డ్రాగన్ ఫ్రూట్ తో పరిష్కారం చేసుకోవచ్చు. అందువల్ల ఇది మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.



# రెండు పెగ్గులూ మంచిది కాదు.. క్యాన్సర్ వచ్చే అవకాశం..



: మద్యపానం హానికరం అని ఎన్నో రకాలుగా బోర్డులు కనిపించిన చాలామంది మద్యం తాగడం మారడం లేదు. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు.. రిలాక్స్ కావడానికి మద్యం తాగుతున్నామని చాలామంది చెబుతున్నప్పటికీ ఇది తాత్కాలికంగానే ఉపశమనం ఇస్తుందని.. దీర్ఘకాలికంగా అనేక వ్యాధులకు దారితీస్తుందని ఇప్పటికే ఎంతోమంది వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే కొంతమంది గుండె సమస్యలు లేకుండా ఉండడానికి రోజుకు రెండు పెగ్గులు వేయడం నష్టం కాదని చెప్పినా.. మరి కొందరు మాత్రం రెండు పెగ్గులు కూడా ఇబ్బందికరమే అని.. మద్యం మొత్తం మానివేయడమే చాలా బెటర్ అని చెబుతున్నారు. అయితే తాజాగా నిర్వహించిన ఓ సర్వే ప్రకారం మద్యం తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు లోకి వెళ్తే.. 2025 జనవరి లో అమెరికన్ సర్జన్ జనరల్ ప్రకారం.. లక్ష వరకు గుర్తించిన క్యాన్సర్ కేసుల్లో 20000 కేసులు మద్యం ద్వారా వచ్చిన వే అని గుర్తించారు. అలాగే అంతకుముందు 2023 సంవత్సరంలో ప్రచురించిన కొన్ని అధ్యయనాల ప్రకారం 70 శాతం మంది ఆల్కహాల్ బారినపడి ఆ తరువాత క్యాన్సర్ ముప్పునకు గురైనట్లు తేలింది. తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో ప్రతి ఏడాది 7.5 లక్షల మంది మద్యం తాగిన వారు క్యాన్సర్కు గురైనట్లు తేలింది. ఇందులో భారత్లో 62,000, చైనాలో 2.8 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తేలింది. మద్యం తాగడం వల్ల ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, పేగు క్యాన్సర్, అన్నవాహిక సమస్యలు, కాలేయ సమస్యలు, నోటి క్యాన్సర్ వంటివి గుర్తించినట్లు కొందరు పరిశోధకులు తేల్చారు. అందువల్ల మద్యలో ఎంతో కొంత అని అనకుండా మొత్తంగా మానివేయడమే మంచిది అని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత కాలంలో మద్యలో అనేక రకాల పదార్థాలు కలుస్తున్నాయని.. ఇవి ఒక్కోసారి విషయంగా మారే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా కల్తీ మద్యం సేవించడం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. మొన్నటి వరకు బ్రాండెడ్ మద్యం మంచిదనే భావన ఉండేది. కానీ ఇప్పుడు మద్యం ఏదైనా శరీరానికి హానికారమే అని తెలుపుతున్నారు. చాలామంది మానసికంగా ప్రశాంతతకు అలాగే ఒత్తిడి నుంచి దూరం కావడానికి మద్యం సేవిస్తూ ఉంటారు. అయితే మద్యానికి బదులు ప్రత్యామ్నాయంగా ఇతర అలవాట్లు చేసుకోవాలని.. అవి ఆరోగ్యకరమైనవి ఉండాలని చెబుతున్నారు. మద్యం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అందువల్ల దీనికి దూరంగా ఉండటమే మంచిది అని చెబుతున్నారు. అయితే కొన్ని దేశాల్లో మహిళలు కూడా ఎక్కువగా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. ఇలా ఎక్కువగా మహిళలు మద్యం తాగిన వారిలో అధికంగా క్యాన్సర్ బారిన పడిన విషయాలు బయటకు వస్తున్నాయి. అంతేకాకుండా కొందరు సరదాగా వీకెండ్ లో తీసుకోవాలని అనుకున్న అది ముప్పుగానే పరిగణించాలని చెబుతున్నారు. అయితే ఇప్పటికే మద్యం అలవాటు ఉన్నవారు మానుకోవాలంటే మెల్లిగా దూరం కావాలని.. ఒకేసారి మద్యం మానివేయడం కూడా మంచిది కాదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY

EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\